
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
: fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
9-6-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 130 పేజీలు: 12 వెల: 8.00



09-6pg2exHMNWJQE.qxd:09-6pg2exHMNWJQE.qxd 01/01/01 10:21 AM Page 1










శనివారం రామోజీరావు భౌతిక కాయంవద్ద నివాళులర్పిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు దంపతులు, లోకేష్, రామ్మోహన్ నాయుడు, కంభంపాటి రామ్మోహనరావు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ సిజెఐ ఎన్‌వి రమణ, నిర్మలా సీతారామన్.

# రామోజీ రావు ఇక లేరు

>> తరలించారు. 1936 నవంబర్ 16న కృష్ణా జిల్లా పెదపారుపూడిలో చెరుకూరి వెంకటసుబ్బారావు, సుబ్బమ్మ దంపతులకు రామోజీరావు జన్మించారు. అక్కలు రాజ్యలక్ష్మి,రంగనాయకమ్మ తర్వాత ఆయన జన్మించారు. కుటుంబ సభ్యులు రామోజీకి... తాతయ్య రామయ్య పేరు పెట్టారు. బడిలో మాస్టారుకు తన పేరు రామోజీరావు అని చెప్పి... తన పేరును తనే పెట్టుకున్నారు. చిన్నప్పటి నుంచే విలక్షణ,సృజనాత్మక ఉన్న వ్యక్తి ఆయన. ఈనాడు దినపత్రికను ప్రారంభించి తెలుగునాట సంచలనం సృష్టించారు. 1974 ఆగస్టు 10న విశాఖసాగర తీరంలో 'ఈనాడు'ను ప్రారంభించారు. ప్రారంభించిన నాలుగేళ్లలోనే పాఠకుల మనసపత్రికగా ఈనాడు మారింది. ఈనాడుతో పాటు కీలక మైలురాయిగా 'సితార' సినీ పత్రిక నిలిచింది. బహుముఖ ప్రజ్ఞ,కఠోర సాధన, ఇవే రామోజీ అస్త్రాలు.నలుగురు నడిచిన బాట కాదు. కొత్త దారులు సృష్టించడం ఆయన నైజం.లక్ష సాధనకు దశాబ్దాలపాటు నిర్విరామంగా పరిశ్రమించిన యోధుడు,రైతుబిడ్డగా మొదలై వ్యాపారవేత్తగా రాణించారు. మీడియా మహా సామ్రాజ్యాన్ని నిర్మించిన రామోజీరావు... చైతన్యదీప్తి లాంటి చిత్రరాజాలను సృష్టించారు. అద్భుత ఫిల్మ్‌సిటీని సృష్టించారు. తెలుగువారి హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. అఖిల క్షణం వరకూ ప్రజా శ్రేయస్సు కోసమే పరితపించారు. పనిలోనే విశ్రాంతి అనేది ఆయన ప్రాథమిక సూత్రం. చివరి క్షణం వరకు పనిలోనే విశ్రాంతి సిద్ధాంతాన్ని పాటించిన మహనీయుడు. అడుగు పెట్టిన ప్రతి రంగంలోనూ ఆయన చెరగని ముద్ర వేశారు. 1962లో మార్గదర్శి చిట్‌ఫండ్స్‌ను స్థాపించారు. దేశంలోనే అగ్రశ్రేణి చిట్‌ఫండ్స్ సంస్థగా మార్గదర్శి నిలిచింది. 60 ఏళ్లలో లక్షలాది మంది ఖాతాదారులకు నిబద్ధతతో సేవలు అందించారు. ఈ సంస్థ ద్వారా వేల మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కల్పించారు. సామాన్యుడే అయినా అసమాన్య రీతిలో శిఖరంగా ఎదిగారు. 'అన్నదాత' మాస పత్రికను తీసుకొచ్చి రైతులకు ప్రియ నేస్తంగా మారారు. ఇక మాతృభాష 'తెలుగు' అభ్యున్నతికి ఆయన చిరస్థాయిగా నిలిచిపోయే సేవలు అందించారు.

కాగా, ఈనాడు అధినేత రామోజీరావు అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సిఎం ఖ్యూస్ సమావేశాల కోసం ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అక్కడ నుంచే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీచేశారు. ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిందిగా రంగారెడ్డి కలెక్టర్, రాచకొండ కమిషనర్‌కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా సిఎం రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు ఆదివారం రామోజీగ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు అంత్యక్రియలు జరగనున్నాయి. రామోజీ ఫిల్మ్ సిటీలోనే ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రామోజీరావు అంత్యక్రియలకు ఏపి ప్రభుత్వం తరఫున ముగ్గురు సీనియర్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధులుగా ఆర్పీ సిసోడియా, సాయిప్రసాద్,రజత్ భార్గవ హాజరు కానున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున పార్థివ దేహానికి నివాళి అర్పించనున్నారు. మాజీ మృతికి నివాళిగా ఆంధ్రప్రదేశ్‌లో రెండు రోజుల పాటు (ఆది,సోమవారాలు) సంతాప దినాలను చంద్రబాబు ప్రభుత్వం ప్రకటించింది.

**రామోజీరావు కుటుంబ సభ్యులకు ప్రధాని సందేశం అందించిన నిర్మల సీతారామన్**

రామోజీరావు కుటుంబ సభ్యులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్... ప్రధాని మోడీ సందేశాన్ని అందించారు. మరణవార్త తెలిసి ఆయన కుటుంబ సభ్యులకు ప్రధాని తెలిపిన సానుభూతి తనను పంపించారన్నారు. ఆయన మరణం తెలుగువారికి తీరని లోటు అన్నారు. ప్రజలకు ఆయన చేసిన సేవలు ప్రధానికి తెలుసున్నారు. మనందరికీ ఇదొక పెద్ద విషాదకర అన్నారు. తన సమాధి ఎక్కడ ఉండాలో రామోజీ రావు ముందే నిర్ణయం చారని టిడిపి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు తెలియజేశారు. కొన్ని నెలల క్రితం ఆయనతో రెండు నెలల పాటు మాట్లాడాను. ఆ జీవితంలో ఆ సమయం మరిచిపోలేనిది. తన సమాధి ఎక్కడ ఉండాలో కొన్నేళ్ల ముందే నిర్ణయించారు. రామోజీ ఫిల్మ్‌సిటీలోని ఓ స్మృతివనం ఎంపిక చేశారు. దాన్ని ఓ ఉద్యానవనంలా తీర్చిదిద్దారు అని వీడియోలో చెప్పుకొచ్చారు.

# రామోజీరావు మృతికి ప్రముఖుల సంతాపం

**అమరావతి, జూన్8, ప్రభాతవార్త ప్రతినిధి:** రామోజీరావు మృతికి రాష్ట్రానికి చెందిన పలువురు ప్రముఖులు శనివారం సంతాపం తెలియజేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ, రామోజీరావు స్వయం కృషితో అత్యంత ఉన్నత స్థానాన్ని కల్పించుకున్నారని అన్నారు. ప్రజాపక్షపాతిగా, జనహితమే తన అభిమతంగా జీవితాంతం నిబద్ధతో పనిచేశారని కొనియాడారు.అలుపెరుగని అక్షర యోధుడికి కన్నీటి నివాళులు అర్పిస్తూ..వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని అన్నారు.

**ప్రజాస్వామ్యం కోసం పరితపించిన తీరు ఆదర్శప్రాయం: యనమల రామకృష్ణుడు**

నిజాలను ప్రజలకు చేరవేయాలి, ప్రభుత్వాలు ప్రజల కోసం పనిచేసేలా ఉండాలని తపించే ఏకైక వ్యక్తి చెరుకూరి రామోజీరావు అని టిడిపి సీనియర్ నేత, పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. వాస్తవాలు మాత్రమే ప్రజలకు తెలియజేయాలని మీడియా వ్యవస్థను స్థాపించి, ప్రజలకు తోడుగా నిలిచారని, ఆయన మృతి మీడియా రంగానికి, తెలుగుజాతికి తీరనిలోటని యనమల నివాళులర్పించారు.

**రామోజీరావుకు అశ్రునివాళి: బాలకృష్ణ**

తెలుగు పత్రికారంగంలో మకుటం లేని మహారాజుగా రామోజీరావు వెలుగొందారని, ప్రముఖ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. దేశ పత్రికారంగంలోనే ఓ కొత్త ఒరవడి సృష్టించి భావితరాల పత్రికా ప్రతినిధులకు మార్గదర్శిగా నిలిచారని అన్నారు. చిత్రసీమలో అదే తీరున సాగి ఉషోదయ కిరణాలను ప్రసరింపజేశారని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడియోగా రామోజీ ఫిల్మ్‌సిటీని తెలుగు నేలపై నెలకొల్పారన్నారు. మా తండ్రి నందమూరి తారకరామారావుతో ఆయన అనుబంధం ప్రత్యేకమైనదని బాలకృష్ణ గుర్తుచేసుకున్నారు.

**అలుపెరుగని కృషీవలుడు: టిడిపి జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి**

అలుపెరుగని కృషి,పట్టుదల, అంకితభావం, ధృడదీక్ష, పోరాటపటిమ, ప్రజాస్వామ్య పరిరక్షణకు రామోజీరావుపర్యాయపదం అని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి పేర్కొన్నారు. వేలాది మందికి ఉపాధి కల్పించిన కల్పవృక్షం అన్నారు. రామోజీ జీవితాన్ని భావితరాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

**తెలుగుజాతికి తీరనిలోటు: ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన**

రామోజీరావు మృతి తెలుగుజాతికి తీరని లోటని ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు నివాళులర్పించారు. మీడియా అధిపతిగా, ఫిల్మ్‌స్టూడియో అధినేతగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా నిలిచారన్నారు. రామోజీరావు మృతి మీడియా, చిత్రపరిశ్రమతో పాటు దేశానికి తీరనిలోటని నివాళులర్పించారు.

**ఆయన జీవితం ఆదర్శనీయం: టిడిపి పొలిట్ బ్యూరో టిడి జనార్దన్**

పత్రిక, టివి, సినిమా రంగాల్లో తనదైన ముద్రవేసి తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేసిన చెరుకూరి రామోజీరావు మృతి బాధాకరమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు టిడి జనార్దన్ పేర్కొన్నారు. రామోజీరావు మృతి తెలుగు జాతికి తీరనిలోటని పేర్కొన్నారు.

**నందమూరి కుటుంబం తరపున ప్రగాఢ సానుభూతి: నందమూరి రామకృష్ణ**

రామోజీరావు మరణం మనందరికీ తీరనిలోటని నందమూరి రామకృష్ణ నివాళులర్పించారు. మీడియా, జర్నలిజం లీడరే కాకుండా నిర్మాతగా, స్టూడియో అధినేతగా వివిధరంగాల్లోనూ చాలా మందికి ఉద్యోగాలు కల్పించి అందరినీ ఆదుకున్నారని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ మా కుటుంబం తరపున రామోజీరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని నందమూరి రామకృష్ణ పేర్కొన్నారు.

# మూడోసారి మోడీ

>> బంగ్లాదేశ్‌ప్రధానమంత్రి షేక్ హసీనా, సీషెల్స్ ఉపాధ్యక్షుడు అహ్మద్ అఫీఫ్‌లు ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు. ఇతర నేతల వరంగా మారిషస్ రిపబ్లిక్ ప్రధాని ప్రవింద్ జుగనాథ్, మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్‌మొయిజ్జు, భూటాన్‌ప్రధాని త్సేరింగ్ తోభ్గే,శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే, నేపాల్‌ప్రధాని పుష్పాకమల్ దహల్‌లు ప్రచండలు కూడా హాజరుకానున్నారు. మాల్దీలు అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత భారత్‌కు తొలిసారి ఆయన పర్యటనకు వస్తున్నారు. భారత్ మాల్దీవులమధ్య సంబంధాలు కొంత క్షీణించిన సంగతి తెలిసిందే. ఆ దేశంలో ఏర్పాటుచేసిన మిలిటరీ స్థావరాలను ఎత్తివేయాలని, సైనికులు వెంటనే వెళ్లిపోవాలని హుకుం జారీచేసిన తర్వాత రెండుదేశాలమధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. మిలిటరీ సిబ్బంది స్థానంలో సివిలియన్ టెక్నికల్ సిబ్బంది అక్కడకువెళ్లారు. ఈనేపథ్యంలో మొయిజ్జు తొలిసారి భారత్‌పర్యటనకు వస్తున్నారు. ఈ ఏడాదిజనవరిలో రెండోసారి ప్రధానమంత్రిగా ఎన్నికయిన తర్వాత భూటాన్‌ప్రధాని తోభ్గే రెండోసారి భారత్‌కు వస్తున్నారు. ఇక బంగ్లాదేశ్‌నుంచి షేక్ హసీనా నాలుగోసారి ఎన్నికైన తర్వాత మొదటిసారి భారత్‌కు వచ్చారు. ప్రధాని ప్రమాణ స్వీకారానికి ప్రపంచనేతలను ఆహ్వానించడం భారత్ విదేశాంగవిధానంలో ఒకభాగంగా మారింది. అంతకుముందు 2014, 2019ల్లో కూడా సార్క్‌దేశాలు, బిమ్‌స్టెక్ దేశాధినేతలు హాజరయ్యారు. కాగా ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలనుంచి ప్రధానిమోడీకి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, రష్యా అధ్యక్షుడు పుతిన్, బ్రిటన్‌ప్రధానిరిషిసునక్, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌లు శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు.

# ఎపి ముందుకు

>> జరగాలని ఆదేశించారు. సిఎస్‌గా తనకు అవకాశం కల్పించిన నారా చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.చంద్రబాబు ఈ నెల 12న ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక స్థితిపై మన దగ్గర సమగ్ర సమాచారం ఉండాలనే విషయాన్ని గమనించాలన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారి సత్యనారాయణతో సహా ఇతర ఆర్థికశాఖాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# రాజీనామా

>> ఓటమితో నా పదవికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. గత పాలకుల వైఫల్యంలో ప్రతినెల ఫైబర్ గ్రిడ్ కు 15 కోట్ల నష్టం వచ్చేదన్నారు.ఆ పరిస్థితులన్నింటిలోను మార్పును తీసుకుని వచ్చామన్నారు.ప్రస్తుతం ఫైబర్ గ్రిడ్ మంచి ఫలితాలను సాధించిందన్నారు.గత అయిదేళ్లలో రాష్ట్రం సంక్షేమాభివృద్ధి పదంలో ముందుకు సాగిందన్నారు.

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:08/06/24

DAY - SINGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 220201
2nd Prize Rs.7000/- 30539
3rd Prize Rs.3500/-
12529 13343 14588 24060 34364
53064 75662 78331 83558 97622
4th Prize Rs.200/-
0784 2260 3385 3841 4290 5655 6025
6698 7937 8309
5th Prize Rs.100/-
1045 1084 2464 4031 4723 5650 5911
8252 8620 9604
6th Prize Rs.50/-
0001 1257 2808 4803 6385 7782 8704
0119 1608 2945 4823 6434 7898 8803
0129 1703 3025 4978 6562 8010 9071
0298 1811 3027 5236 6638 8027 9223
0317 1939 3126 5321 6766 8081 9354
0508 2246 3287 5338 6801 8169 9385
0516 2357 3404 5454 6846 8248 9507
0529 2452 3482 5458 6867 8319 9659
0601 2675 3539 5530 6913 8326 9712
0618 2695 3935 5622 6922 8485 9735
0639 2722 4069 5695 7115 8507
0928 2759 4312 5890 7123 8556
0987 2782 4464 6003 7169 8587
1099 2783 4624 6052 7560 8614
1254 2791 4705 6279 7719 8675

DAY - KUIL SERIES Dr No:242
1st Prize Rs.100000/- 724204
2nd Prize Rs.7000/- 49557
3rd Prize Rs.3500/-
07763 10429 10457 10920 22412
35024 43560 50274 51760 68089
4th Prize Rs.200/-
0938 0959 2202 2463 2817 4380 8807
9061 9584 9809
5th Prize Rs.100/-
2159 3045 5654 6972 6992 7050 8286
8416 9298 9453
6th Prize Rs.50/-
0044 1455 3807 4764 6221 7714 9340
0123 1770 3819 4793 6269 7998 9393
0182 1771 3869 4798 6502 8147 9670
0257 1856 4130 4865 6747 8192 9672
0389 1881 4187 4984 6796 8255 9765
0445 2263 4214 5040 6865 8386 9779
0579 2391 4256 5064 6876 8441 9880
0637 2401 4281 5068 6878 8493 9928
0913 2509 4318 5102 7104 8615 9943
0963 2649 4331 5423 7180 8746 9996
0972 2863 4481 5646 7353 8751
1014 2879 4531 5690 7474 8772
1323 3215 4685 5893 7590 8847
1354 3380 4717 6008 7601 8924
1377 3571 4720 6026 7686 9208

## ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:08/06/24

DAY - ROSA SERIES Dr No:242
1st Prize Rs.100000/- 569888
2nd Prize Rs.7000/- 71808
3rd Prize Rs.3500/-
01466 08117 16477 43394 49855
54515 62656 70193 83692 91833
4th Prize Rs.200/-
0823 2094 2276 4164 5265 6576 7546
9070 9310 9450
5th Prize Rs.100/-
0274 3045 3201 4105 4971 5163 5695
8507 9501 9833
6th Prize Rs.50/-
0186 1505 3502 4369 6039 7118 8608
0357 1527 3600 4379 6150 7161 9152
0417 1674 3615 4529 6196 7319 9404
0503 1892 3637 4581 6259 7583 9615
0552 2147 3651 4619 6500 7620 9677
0615 2173 3666 4632 6501 7858 9682
0635 2186 3694 4734 6547 7951 9728
0720 2320 3857 4844 6601 8021 9850
0811 2371 4015 5303 6782 8141 9885
0956 2376 4050 5315 6784 8281 9928
1070 2860 4070 5340 6974 8372
1144 2913 4122 5599 7014 8379
1297 3117 4159 5677 7068 8504
1392 3349 4185 5747 7085 8509
1401 3388 4238 5990 7096 8520

DAY - DEAR SERIES Dr No:242
1st Prize Rs.100000/- 356979
2nd Prize Rs.7000/- 24731
3rd Prize Rs.3500/-
20782 24296 36210 51308 55162
64826 72141 73989 75642 93946
4th Prize Rs.200/-
0693 3090 3445 3480 3578 3711 4551
4832 6229 6703
5th Prize Rs.100/-
1734 2372 3179 4510 4739 6549 7219
7347 7826 8072
6th Prize Rs.50/-
0060 1502 3228 4392 6029 7317 8901
0410 1721 3281 4531 6051 7420 9122
0465 1965 3312 4653 6137 7640 9262
0509 1967 3335 4909 6481 7823 9312
0766 2242 3402 4997 6504 8050 9494
0786 2343 3470 5151 6686 8081 9542
0799 2396 3520 5153 6741 8324 9617
0845 2558 3538 5164 6767 8373 9813
0878 2631 3714 5306 6782 8412 9906
0952 2666 3737 5664 6916 8661 9996
1006 2760 4219 5727 7109 8799
1117 2858 4227 5866 7149 8829
1118 2900 4284 5891 7201 8844
1236 3002 4288 5901 7304 8863
1357 3200 4299 5959 7314 8897

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:08/06/24

DAY - THANGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 576722
2nd Prize Rs.7000/- 89840
3rd Prize Rs.3500/-
17302 20719 21209 23548 23598
27168 40784 55774 80024 89986
4th Prize Rs.200/-
0926 1208 1828 2379 4394 7756 7819
8142 8283 9143
5th Prize Rs.100/-
0273 1095 1266 2118 3730 5919 7729
8655 8662 9733
6th Prize Rs.50/-
0005 1448 2789 4719 5710 7574 9178
0053 1549 2826 4730 5980 7610 9273
0140 1560 3023 4859 6002 7746 9330
0253 1652 3156 4910 6005 7802 9407
0301 1712 3222 4922 6125 7840 9437
0583 1737 3490 5013 6443 7864 9445
0686 2039 3625 5017 6465 8280 9449
0728 2046 3779 5050 6531 8331 9489
0770 2168 4031 5201 6943 8395 9982
0795 2226 4054 5265 7059 8478 9994
0858 2276 4285 5502 7160 8673
0976 2343 4371 5518 7450 8816
1034 2554 4379 5626 7454 8844
1215 2664 4575 5632 7499 8970
1256 2770 4710 5686 7529 9004

DAY - VAIRAM SERIES Dr No:101
1st Prize Rs.50000/- 982313
2nd Prize Rs.7000/- 94470
3rd Prize Rs.3500/-
13124 13446 18541 32417 41171
44788 67376 75906 77560 90044
4th Prize Rs.200/-
0543 0766 1341 3886 4797 5492 5545
6023 6662 7154
5th Prize Rs.100/-
1452 1705 2015 3236 4624 5120 7309
7699 7980 9719
6th Prize Rs.50/-
0031 1746 3530 4892 6042 7727 8907
0090 1801 3694 4985 6160 7763 9045
0405 1981 3844 4993 6201 7808 9110
0418 2056 3877 5002 6288 7824 9142
0558 2070 3956 5063 6304 7831 9166
0573 2514 4111 5078 6426 7883 9291
0822 2650 4168 5118 6483 8083 9398
0930 2673 4233 5138 6634 8090 9580
0940 3060 4274 5140 6641 8166 9771
1059 3069 4310 5225 6881 8176 9838
1289 3171 4391 5592 6910 8243
1315 3179 4647 5723 7051 8322
1428 3215 4767 5811 7137 8536
1461 3271 4793 5936 7530 8537
1708 3420 4848 5942 7600 8870

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:08/06/24

DAY - NALLANERAM SERIES Dr No:242
1st Prize Rs.50000/- 134230
2nd Prize Rs.7000/- 25815
3rd Prize Rs.3500/-
00037 05204 23252 23523 30450
40753 44693 47606 53036 54453
4th Prize Rs.200/-
1411 2982 3225 3427 4460 5066 5673
6642 8846 9316
5th Prize Rs.100/-
1304 1350 1711 2833 5763 7075 7318
8112 9230 9847
6th Prize Rs.50/-
0032 0816 2270 3728 5135 6894 8719
0096 0826 2275 3765 5376 6968 8749
0126 0904 2360 3829 5529 7025 8850
0161 0985 2692 3892 5665 7315 8899
0170 1129 2977 3913 5761 7355 9152
0219 1210 3052 3920 5966 7558 9194
0283 1264 3098 4004 6117 7809 9489
0296 1345 3102 4132 6251 7919 9528
0346 1369 3209 4240 6322 8015 9545
0433 1634 3283 4395 6371 8167 9872
0522 1682 3410 4410 6378 8403
0591 1942 3553 4613 6450 8406
0725 2014 3574 4747 6685 8449
0774 2104 3606 4811 6693 8462
0800 2206 3655 5025 6745 8624

DAY - MANI SERIES Dr No:101
1st Prize Rs.50000/- 514714
2nd Prize Rs.7000/- 62766
3rd Prize Rs.3500/-
01705 02768 08298 08864 24656
32028 32938 60608 74112 79409
4th Prize Rs.200/-
0648 1139 2292 2388 2713 2834 3122
3997 5953 6735
5th Prize Rs.100/-
1446 4120 4362 4799 5154 6560 7852
7909 9613 9658
6th Prize Rs.50/-
0004 1519 3150 4309 5998 7682 8703
0053 1567 3277 4322 6403 7710 8854
0195 1934 3306 4383 6495 7817 9041
0303 2020 3348 4464 6554 7883 9268
0684 2081 3383 4525 6557 7945 9315
0733 2201 3414 4570 6731 7957 9396
0743 2213 3763 4778 6807 8056 9484
0764 2458 3801 4812 7053 8093 9700
0793 2551 3819 4847 7235 8225 9728
1030 2556 4066 5027 7367 8240 9894
1031 2591 4093 5478 7421 8315
1087 2832 4115 5513 7425 8316
1150 3003 4183 5534 7474 8355
1441 3092 4290 5897 7486 8384
1499 3109 4293 5987 7621 8625

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:08/06/24

DAY - KUMARAN SERIES Dr No:242
1st Prize Rs.50000/- 442148
2nd Prize Rs.7000/- 67469
3rd Prize Rs.3500/-
12266 20701 22055 48094 51121
59246 63126 70081 70208 84977
4th Prize Rs.200/-
2152 2183 3026 3127 3895 4404 6293
6664 8553 8976
5th Prize Rs.100/-
0363 0969 2382 3201 4809 5014 6035
6357 9025 9164
6th Prize Rs.50/-
0031 1840 3124 4873 6140 7279 8961
0110 1872 3225 4939 6156 7360 9083
0344 1878 3420 4979 6171 7507 9191
0402 2091 3452 5178 6286 7550 9351
0408 2125 3623 5215 6541 7591 9560
0489 2201 3684 5219 6637 7601 9623
0533 2276 3732 5278 6677 7713 9759
0544 2498 3862 5287 6825 7773 9798
0573 2539 3927 5422 6993 7804 9893
1484 2771 3944 5523 7008 7862 9929
1580 2804 4124 5727 7025 7988
1603 2860 4211 5890 7033 8273
1673 2865 4235 5988 7158 8311
1691 2943 4375 6004 7171 8372
1747 3085 4457 6129 7178 8583

DAY - VISHNU SERIES Dr No:242
1st Prize Rs.50000/- 652513
2nd Prize Rs.7000/- 42725
3rd Prize Rs.3500/-
12674 13285 20912 31318 44874
54388 61123 70224 85720 99875
4th Prize Rs.200/-
0047 0568 2360 3464 4917 5779 5786
5868 8549 9597
5th Prize Rs.100/-
1387 1720 4704 4806 4860 6111 7706
8220 9221 9319
6th Prize Rs.50/-
0403 1787 3344 5454 6825 7903 9010
0404 1882 3979 5492 6941 8014 9124
0505 1927 4029 5719 7008 8028 9173
0599 1998 4047 5813 7095 8107 9250
0619 2108 4164 5987 7172 8113 9276
0646 2545 4254 6006 7178 8296 9334
1132 2622 4276 6036 7244 8386 9740
1206 2858 4669 6130 7316 8435 9761
1252 2957 4737 6159 7463 8446 9793
1279 3076 4965 6423 7512 8454 9841
1292 3093 5069 6429 7515 8482
1347 3149 5206 6443 7516 8784
1550 3291 5301 6545 7630 8898
1567 3308 5304 6575 7638 8906
1707 3327 5451 6760 7756 9004

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:08/06/24

SWARNALAXMI SERIES Dr No:242
1st Prize Rs.50000/- 672812
2nd Prize Rs.7000/- 94179
3rd Prize Rs.3500/-
15497 26505 26958 37809 48714
59340 61272 72315 83199 83878
4th Prize Rs.200/-
0426 0541 0557 1762 2344 2611 3049
5215 5383 8263
5th Prize Rs.100/-
0253 0966 1399 3391 4387 5008 5034
5554 7575 8974
6th Prize Rs.50/-
0084 1459 3070 5165 7001 8104 9259
0089 1857 3078 5267 7008 8141 9267
0411 1859 3342 5510 7009 8245 9553
0500 2022 3386 5605 7027 8335 9590
0532 2031 3418 5652 7288 8371 9715
0690 2038 3685 5768 7367 8596 9724
0718 2040 3798 5788 7611 8666 9766
0720 2309 3934 5899 7614 8671 9792
0807 2464 3978 5917 7711 8686 9801
0833 2562 4100 5921 7720 8697 9961
0986 2564 4578 6070 7725 8895
1100 2695 4634 6445 7831 8932
1115 2722 4964 6638 7900 8978
1160 2905 5001 6705 7937 9047
1170 2991 5025 6955 7977 9253

DAY - LION SERIES Dr No:101
1st Prize Rs.50000/- 836269
2nd Prize Rs.7000/- 36548
3rd Prize Rs.3500/-
14555 25434 36909 47992 58601
69941 71605 82983 93187 93625
4th Prize Rs.200/-
0652 1964 2215 2386 2586 2974 4682
6027 6121 9324
5th Prize Rs.100/-
0934 1702 2114 2873 5008 5348 6423
7527 8000 9818
6th Prize Rs.50/-
0201 2033 3273 4947 6355 7588 8959
0339 2067 3469 4950 6367 7628 9025
0388 2081 3476 5020 6575 7643 9176
0389 2284 3818 5074 6679 7688 9312
0558 2346 3867 5093 6687 7884 9418
0573 2396 3917 5317 6704 8104 9575
0613 2450 3985 5513 7092 8112 9641
0620 2565 4153 5522 7124 8203 9773
0641 2580 4295 5846 7127 8262 9779
0717 2871 4387 5938 7133 8570 9868
0823 2928 4444 5966 7372 8582
1187 2934 4458 5988 7414 8633
1278 2984 4820 6104 7458 8694
1333 3172 4876 6158 7480 8782
1581 3191 4913 6210 7584 8815

## పలుమార్లు రామోజీతో చర్చించి
# నిర్ణయాలు తీసుకున్నా
## ధర్మానికి కట్టుబడి సమాజహితం కోసం పనిచేశారు: చంద్రబాబు

**అమరావతి, జూన్8, ప్రభాతవార్త ప్రతినిధి:** యుగపురుషుడిలా వెలిగిన రామోజీరావు మరణం జీర్ణించుకోలేనిదని టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు. సమాజ హితం కోసం అనునిత్యం కష్టపడ్డ వ్యక్తి రామోజీరావు అని కొనియాడారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్‌సిటీలో రామోజీరావు పార్థీవ దేహానికి పూలమాల వేసి చంద్రబాబు, భువనేశ్వరి నివాళులర్పించారు. రామోజీరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ, రామోజీరావు మృతి బాధాకరమని అన్నారు. రామోజీరావు తనకు 40 ఏళ్లుగా సుపరిచితులని, అనునిత్యం తెలుగుజాతి కోసం, సమాజ హితం కోసం ఆయన కృషిచేశారని తెలిపారు. మార్గ్మాల గ్రామంలో జన్మించిన ఆయన అసాధారణ విజయాలు సాధించారని తెలిపారు. ఈనాడు, ఈటివి వంటి సంస్థలతో ప్రజలకు చేరువయ్యారని అన్నారు.దేశంలోనే అత్యున్నత ప్రమాణాలతో రామోజీ ఫిల్మ్‌సిటీని నిర్మించారని, ఫిల్మ్‌సిటీ వల్ల హైదరాబాద్‌లో టూరిజం పెరిగిఇ రాష్ట్రానికి ఆదాయం వచ్చిందన్నారు.అలాంటి ఆలోచనలు చేసిన మహావ్యక్తి దూరమవ్వటం బాధాకరమని అన్నారు. తెలుగుజాతి వెలుగు రామోజీరావు అని, తెలుగుజాతి గుండెల్లో ఆయన చిరస్థాయిగా ఉంటారన్నారు. రామోజీ రావు లేకపోయినాఆయన రగిల్చిన స్ఫూర్తి అందరిలో ఉంటుందన్నారు. అనేక సందర్భాల్లో రామోజీరావుతో చర్చించి నేను నిర్ణయాలు తీసుకున్నానని చంద్రబాబు అన్నారు.

# గుండెల్లో రైళ్లు

>> మండల పరిషత్‌లలో కొంతమంది అధికారుల తీరు ఏకపక్షంగా సాగింది. వీరు వైఎస్సార్సీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేల మాటలకు విలువ ఇస్తూ పెట్రేగిపోయారు. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లాలో అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలపై కొంతమంది పోలీసు అధికారులు వైఎస్సార్సీ నేతల ప్రోద్బలంతో కేసులు బనాయించారు. చివరకు గతేడాది ప్రతిపక్ష నేతగా ఉన్న కాబోయే సిఎం చంద్రబాబునాయుడుపై కూడా కేసులు నమోదయ్యాయి. గతేడాది ఆరంభంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుప్పం నుంచి ప్రారంభించిన యువగళం పాదయాత్రకు అవరోధాలు కల్పించడం, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటన సందర్భంగా గతేడాది అప్పటి పోలీసు ఉన్నతాధికారులు పర్యటనకు అడ్డుతగలడం వంటి చర్యలకు ఉపక్రమించారు. ప్రధానంగా అప్పట్లో చిత్తూరు జిల్లాలో పనిచేసిన ఇప్పుడు వేరే ప్రాంతాలకు బదిలీ అయిన ఓ ఎస్పీ స్థాయి అధికారి, మరో డిఎస్పీ, ఇద్దరు సిఐలు, ప్రస్తుతం జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు సిఐల తీరు తీవ్ర వివాదాస్పదమైంది. ఈ నేపథ్యంలో ఈ పోలీసు అధికారులపై టిడిపి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందోననే ఉత్కంఠ పోలీసు శాఖలో సైతం నెలకొంది. మరో పక్క జిల్లాలో మైనింగ్ అధికారులు కొంతమంది కూడా అప్పట్లో వైఎస్సార్సీ నేతలకు అనువుగా కోరిన చోట్ల గ్రానైట్ క్వారీలు, క ంకర ఫ్యాక్టరీలకు అనుమతులు ఇచ్చారని సమాచారం. ఇక రెవెన్యూ శాఖలో అయితే జిల్లాలోని కుప్పం నియోజకవర్గంలో పనిచేసిన ఓ ఇద్దరు తహశీల్దార్ల తీరు వివాదాస్పదమైంది.

ఈ ఇద్దరు తహశీల్దార్లు వారు పనిచేసిన మండలాల్లో వైఎస్సార్సీ నేతలకు అనుకూలంగా పనిచేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఇబ ్బడి ముబ్బడిగా డికెటి స్థలాలను సైతం కొంతమంది నేతలకు ధారాదత్తం చేశారని సమాచారం. జిల్లాలోని కొన్ని మండలాల్లో పలువురు మండల పరిషత్ అధికారులు వైఎస్సార్సీ ప్రజాప్రతినిధుల మాటలకు తలొగ్గి ఇష్టారాజ్యంగా నిధులు దుర్వినియోగం చేశారనే ఆరోపణలు సైతం వినవస్తున్నాయి. ఇలా ఈ ఐదేళ్ల కాలంలో ఒక్కో ప్రభుత్వ శాఖలో తవ్వేకొద్దీ అక్రమాలు వెలుగుచూసే అవకాశాలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లాలో ఈ ఐదేళ్లలో అధికార పార్టీకి అంటకాగిన ఆయా ప్రభుత్వ శాఖల్లోని కొంతమంది అధికారులపై కొత్త ప్రభుత్వం ఎలాంటి చర్యలకు ఉపక్రమిస్తుందోననే చర్చ ఇప్పుడు హాట్ టాఫిక్‌గా మారిపోయింది.

## వారం - వర్జ్యం

తేది : 09-06-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
తదియ మ.3.45,
పునర్వసు రా.8.19,
వర్జ్యం ఉ.8.01-9.39, 2) తె.4.46-6.27,
దు.సా.5.00-5.53
శుభ సమయం : ఉ.10.00-10.45,
సా.6.45-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు ప్రోత్సాహకరంగా వుంటాయి. పనులలో తొందరపాటు వద్దు.

**వృషభం :** కుటుంబ సభ్యులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**మిథునం:** సంఘంలో గౌరవం. ఆకస్మిక ధనలాభం. కుటుంబ సభ్యుల సలహాతో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**కర్కాటకం :** ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగుతారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**సింహం:** ముఖ్యమైన పనుల్లో జాప్యం జరిగినా పూర్తి చేస్తారు. ప్రయాణాలలో లాభాలు పొందుతారు.

**కన్య :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృశ్చికం:** ఇంటి విషయాలపై శ్రద్ధ చూపుతారు. కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం.

**ధనుస్సు:** పనులు నిదానంగా సాగుతాయి. వివాదాలకు దూరంగా వుండండి. ధనలాభం.

**మకరం:** ఆరోగ్యం సమస్యలు తీరి ఊరట చెందుతారు. ఋణాలు కొంత వరకు తీరుతాయి.

**కుంభం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మీనం :** పాత మిత్రులను కలిసి కష్ట సుఖాలను పంచుకుంటారు. ఉద్యోగ, వివాహయత్నాలు అనుకూలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

09-6Pg3exHMNWJQE.qxd:09-6Pg3exHMNWJQE.qxd 01/01/01 10:26 AM Page 1

సామూహిక
గత వారంలోని ముఖ్యాంశాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ
fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

9-6-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 130 పేజీలు: 12 వెల: 8.00

**వాయనాడ్ సీటుకు రాహుల్ గుడ్‌బై!** 9లో

**లోక్‌సభ ఫలితాలపై అంచనాలు తప్పాయి: పికె**

# మూడోసారి మోడీ

## ప్రధానిగా నేడు పదవీ ప్రమాణం

### ముహూర్తం సాయంత్రం 7.15 గం.

### రాష్ట్రపతి భవన్ వద్ద భారీ ఏర్పాట్లు


### పలుదేశాల అధ్యక్షులు, పిఎంలు సహా 8 వేల మంది అతిథుల రాక

### మోడీతో పాటు కొందరు కేబినెట్ మంత్రుల ప్రమాణం



**న్యూఢిల్లీ, జూన్ 8:** ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో మూడోసారి ప్రధాని పదవిని చేపట్టనున్న ఎన్డీయే పక్షనేత నరేంద్రమోడీ ప్రమాణస్వీకారోత్సవానికి విదేశీ అతిథులు ఒక్కొక్కరుగా వస్తున్నారు. ఆదివారం సాయంత్రం రాష్ట్రపతిభవన్‌లో మోడీ సాయంత్రం 7.15 గంటలకు భారత ప్రధానిగా ప్రమాణం చేయనున్నారు. ఈ కార్యక్రమం కోసమని ఢిల్లీ మొత్తం భద్రతను కట్టుదిట్టంచేసారు. జవహర్‌లాల్‌నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి దేశ ప్రధాని అయింది నరేంద్రమోడీయే. ప్రమాణ స్వీకారం సందర్భంగా రాష్ట్రపతిభవన్ పరిసరాల్లో మూడంచెలభద్రత ఏర్పాటుచేసారు. ఢిల్లీని నోఫ్లైజోన్‌గా కూడాప్రకటించారు. డ్రోన్‌లు, పారా గ్లైడర్లు, ఎయిర్‌బెలూన్స్ లాంటివి ఎగురవేయ కుండా నిషేధం విధించారు. ఎన్‌ఎస్జీ కమాండోలు, స్నిఫర్లను మొహరించారు. రాష్ట్రపతి భవన్‌కు విశిష్ట అతిథులు వచ్చే మార్గాల్లో డ్రోన్లను మొహ రించారు. నేతలు బసచేసే హోటళ్ల కట్టుదిట్టమైన రక్షణ వలయంలో ఉన్నాయి. స్కానింగ్ వంటి వాటికోసం కృత్రిమమేధ సాంకేతికతను వినియోగి స్తున్నారు. రాష్ట్రపతిభవన్ లోపల బయట కూడా మూడంచెల భద్రత కొనసాగుతుంది. రాకపోకల వేళ వేదికవద్దకువెళ్లే పలుమార్గాలను మూసివే యాలని చూస్తున్నారు. ఆదివారం ఉదయంనుంచే ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో తనిఖీ లను కూడా తీవ్రంచేసారు.

వివిధరంగాలకు చెందిన సుమారు ఎనిమిదివేల మంది అతిథులు వస్తున్నట్లు సమాచారం.ప్రధానిగా మోడీతోపాటే మరి కొందరు సీనియర్ నాయకులు కేంద్రమంత్రులుగాప్రమాణస్వీకారంచేయనున్నారు. అయితే మంత్రులుగా ప్రమాణంచేసే నేతల పేర్లను మాత్రం గోప్యంగా ఉంచారు. అలాగే ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించిన ఇరుగుపొరుగు దేశాధినేతలు ఒక్కొక్కరుగా వస్తున్నారు. >>2



ఈనాడు సంస్థల అధినేత, పద్మవిభూషణ్

# రామోజీ రావు ఇక లేరు

### అస్వస్థతతో ఆస్పత్రిలో కన్నుమూత

### అధికార లాంఛనాలతో నేడు హైదరాబాద్‌లో అంత్యక్రియలు

### నేడు, రేపు సంతాపదినాలుగా ప్రకటించిన ఎపి ప్రభుత్వం

### నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని, సిఎంలు, ప్రముఖులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్8:** ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు కన్నుమూశారు. ఈనెల 5న ఆయనకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవడంతో హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన శనివారం తెల్లవారుజామున 4.50 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఫిల్మ్‌సిటీలోని నివాసానికి ఆయన పార్థివ దేహాన్ని >>2



# అన్ని రంగాల్లో ఎపి ముందుకు

### - సిఎస్ నీరబ్ కుమార్

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందంజన నిలిపేందుకు శక్తివంచనలేని కృషి చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ స్పష్టం చేసారు.ప్రభుత్వ నిర్దేశిత ప్రాధాన్యాలకు అనుగుణంగా తమ పనితీరు ఉంటుందని తెలి పారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్ధవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తానన్నారు. సిఎస్ నీరబ్ కుమార్ నిన్ననే బాధ్యతలు స్వీకరించారు.శనివారం ఆయన సచివాలయంలో ఆర్థిక శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎపి ఆర్థిక పరిస్థితిపై ఆయన కీల కంగా చర్చించారు.ప్రభుత్వ ప్రస్తుత ఆర్థిక స్థితి, ఆయా పథకాలకు అయ్యే వ్యయం.ఏ రంగాల్లో ప్రభుత్వానికి ఆదాయం లభిస్తోంది.సంక్షేమానికి చేసే వ్యయంపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఆయా రంగాలకు చెందిన అంశాలన్నింటిని క్రోడిక రిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వెంటనే నివేదిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను నీరబ్ కుమార్ ఆదేశించారు.ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలకుఅనుగుణంగాఅభివృద్ధి సంక్షేమం >>2

### చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి

# భారీ ఏర్పాట్లు

### హాజరుకానున్న ప్రధాని మోడీ, పలువురు కేంద్రమంత్రులు, సిఎంలు

### ఏర్పాట్లను సమీక్షించిన ఆర్ అండ్ బి ప్రధాన కార్యదర్శి ప్రద్యుమ్న



చంద్రబాబు ప్రమాణ స్వీకార ఏర్పాట్లపై శనివారం సమీక్ష జరుపుతున్న అర్‌అండ్‌బి ప్రధానకార్యదర్శి ప్రద్యుమ్న

**గన్నవరం(కృష్ణా), జూన్ 8, ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీమెజార్టీ సీట్లు సాధించి అధికారం పీఠం కైవశం చేసుకున్న టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గన్నవరం విమానాశ్రయం సమీపంలోని కేసర పల్లిలో ఈనెల 12వతేదీ ఉదయం జరిగే ప్రమాణ స్వీకారోత్సవానికి అధికారులు ఏర్పాటు చేస్తు న్నారు. ఈకార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోడీతో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర మంత్రులు, పలువురు విఐపిలు హాజరు కానుం డటంతో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం కోసం ముందుగా వివిధ ప్రాంతాలు పరిశీలించినప్పటికీ ప్రధాన రాక సందర్భంగా భద్రతాపరమైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని టిడిపి నాయకులు అధికారులు ఈకార్యక్రమం నిర్వహణకు కేసరపల్లి అనువుగా ఉంటుందని నిర్ణయించారు.

కేసరపల్లిలోని ఐటిపార్కు పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈమేరకు శని వారం గన్నవరం విమానాశ్రయంలోని సమావేశ మందిరంలో రోడ్డుభవనాలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రద్యుమ్న అదనపు డిజి ఎస్.బాగ్చీ, ఐజిలు రాజశేఖర్‌బాబు, అశోక్‌కుమార్, విజయ వాడ పోలీస్ కమీషనర్ రామకృష్ణ, కృష్ణ, ఎన్టీఆర్‌జిల్లాల కలెక్టర్‌లు డికె.బాలాజీ, డిల్లీరావు, జిల్లా ఎస్పీ నయీం అస్మిలతో సమావేశం నిర్వ హించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించి పలు సూచనలు ఇచ్చారు. ఈసందర్భంగా >>11

### కొందరు అధికారుల

# గుండెల్లో రైళ్లు

### గత ప్రభుత్వంలో ఏకపక్షంగా వ్యవహరించిన ఆరోపణలు

### కొత్త ప్రభుత్వం ఏచర్య తీసుకుంటుందోనని ఆందోళన

**కుప్పం, జూన్ 8 ప్రభాతవార్త:** వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనలో ఏకపక్షంగా వ్యవహరించిన పలువురు ప్రభుత్వ అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతు న్నాయి. కొత్త ప్రభుత్వం ఏ క్షణాన ఏ నిర్ణయం తీసుకుంటుందోననే ఆందోళన వారిలో నెలకొంది. ప్రధానంగా చిత్తూరు జిల్లాలో కొంతమంది పోలీసు అధికారులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారుల వ్యవహార శైలి వారికి ఇప్పుడు తలనొప్పులు తెచ్చి పెడుతోంది. వైఎస్సార్సీ ప్రభుత్వం అధికా రంలో ఉన్నసమయంలో చిత్తూరు జిల్లాలోఉన్న కొంత మంది పోలీసుఅధికారులు, జిల్లా పరిషత్, మైనింగ్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్, ఇరిగేషన్, >>2



ఎస్‌ఎఫ్‌ఎల్ ఛైర్మన్

# గౌతంరెడ్డి రాజీనామా

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఫైబర్‌నెట్ లిమిటెడ్ (ఎపీఎస్‌ఎఫ్‌ఎల్) ఛైర్మన్ పదవికి వైకాంగ్రెస్ పార్టీ నేత పూనూరి గౌతంరెడ్డి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మీడియాతో మాట్లా డుతూ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీ >>2

### జవహర్ రెడ్డికి 27 దాకా సెలవు మంజూరు

**విజయవాడ జూన్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డికి ఈనెల 7వ తేదీ నుండి 27వ తేదీ వరకూ 21 రోజులపాటు సెలవు మంజూరు చేస్తూ సాధారణ పరిపాలనశాఖ జిఓఆర్టీ సంఖ్య 1058 ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. సెలవు అనంతరం డా.జవహర్ రెడ్డి తదుపరి పోస్టింగ్‌కోసం సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా సిఎస్ పేర్కొన్నారు.

# విపక్ష నేతగా రాహుల్

### కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం

### భారత్ జోడోయాత్ర, న్యాయ్‌యాత్రతో రాహుల్ కీలకపాత్ర పోషించారని సిడబ్ల్యుసి ప్రశంస

### ఖర్గే అధ్యక్షతన సమావేశానికి సోనియా, ప్రియాంక, మనీష్ తివారి, సిఎం రేవంత్ ప్రభృతులు హాజరు



**న్యూఢిల్లీ, జూన్ 8:** ఎన్నికలనంతరం తొలిసారి సమావేశం అయిన కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీలో ఎఐసిసి మాజీఅధ్యక్షుడు రాహుల్‌గాంధీని లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడుగా నియమిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. ఉత్తరప్రదేశ్ లోని రాయ్‌బరేలి, కేరళలోని వాయనాడు రెండింటా కూడా భారీ మెజార్టీతో గెలిచారు. వర్కింగ్‌కమిటీ సమావేశం తర్వాత కాంగ్రెస్ ఎంపి కుమారి సెల్జా మాట్లాడుతూ రాహుల్‌గాంధీని లోక్‌సభ పక్షనేతగా ఎన్నికచేయాలని వర్కింగ్‌కమిటీ నిర్ణయించిందని అన్నారు. అలుప్పూజనుంచి కొత్తగా లోక్‌సభకు ఎన్నికయిన కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ వర్కింగ్‌కమిటీ ఏకగ్రీవంగా రాహుల్ గాంధీని ప్రతిపక్ష నేత బాధ్యతలు తీసుకోవాలని కోరిందని చెప్పారు.ఎన్నికల ప్రచారంలో పార్టీ విజయానికి రాహుల్ గాంధీ విశేష కృషిచేసారని అన్నారు. భారత్‌జోడో యాత్ర, భారత్‌జోడో న్యాయ్‌యాత్ర రెండూ విజయవంతంగా నిర్వహించి పార్టీకి జవసత్వాలు మరింతగా పెంచారని సమావేశంలో నేతలు ప్రశం సించారు. జాతీయ రాజకీయాల్లో ఈ రెండు యాత్రలు ఎంతో కీలక పాత్రపోషించాయని, లక్ష లాది పార్టీ వర్కర్లు, కోట్లాది మంది ఓటర్లలో విశ్వాసాన్ని పెంపొందించాయని అన్నారు. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం ఏకైక లక్ష్యంతో నడిచిం దని, రాజ్యాంగపరిరక్షణ ఏకైక అజెండాతో ముందుక ువెళ్లిందని అన్నారు. పాంచ్‌న్యాయ్; పచ్చీస్ గ్యారంటీ పథకం కూడా ఎన్నికల ప్రచారంలో విశేషంగా పనిచేసిందని అత్యంత ప్రభావం చూపించిందని అన్నారు. రెండు యాత్రల్లోను ప్రజలతో మమేకం అయి రాహుల్ వారి సమస్య లను విన్నారని అన్నారు. రైతులు, యువత, మహిళలు, కార్మికులు, దళితులు, ఆదివాసీలు, ఒబిసిలు, మైనార్టీలు అన్ని వర్గాలు కూడా రాహుల్‌యాత్రకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయని పార్టీ సమావేశంలో >>11

# నామినేటెడ్ పోస్టుల తొలగింపునకు ఆదేశాలు

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నామినేటెడ్ పోస్టుల తొలగింపునకు ప్రభుత్వం తొలిగించింది.ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్రం లోని అన్ని కార్పోరేషన్లకు సంబంధించి నామినేటెడ్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, సభ్యుల రాజీనామాలకు ఆదేశం చింది. వచ్చిన రాజీనామాలను వెంటనే ఆమోదిం చాలని ఈ మేరకు అన్ని శాఖల సెక్రటరీలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. గురువారం రాష్ట్రంలోని సలహాదారులను అందర్నీ ప్రభుత్వం తొలగించిన సంగతి తెలిసిందే మొత్తంగా 40 మంది సలహాదారులను తొలగిస్తూ సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 4 నుంచి తొలగింపు ఉత్తర్వుల్లో జీఏడీ వెల్ల >>11

# ఛత్తీస్‌ఘఢ్‌లో భారీ ఎన్ కౌంటర్

### ఆరుగురు మావోయిస్టులు మృతి

### పెద్ద ఎత్తున ఆయుధ సామాగ్రి స్వాధీనం

### వివరాలు వెల్లడించిన బస్తర్ రేంజ్ ఐజి సుందర్ రాజన్



శనివారం మీడియాతో మాట్లాడుతున్న పోలీసులు

**చర్ల ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘఢ్‌లో వరస ఎన్ కౌంటర్లు చోటుచేసుకుంటున్నాయి. నారాయణపూర్ దంతెవాడ సరిహద్దులోని ముంగోడి గోబెల్ గుబుమ్ అదర్ వేద వహికల్ ఛోటెటొడెబెడ అటవి ప్రాంతాల గ్రామ సమీపంలో తూర్పు బస్తర్ డివిజన్‌లోని అమ్ దై ఏరియా కమిటీ సమావేశం అయ్యారని పోలీసులు సమాచారం అందటంతో ఆ ప్రాంతంలో కూబింగ్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువర్గాల మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి బస్తర్ రేంజి ఐజి సుందర్ రాజన్ వివరాలు వెల్లడించారు. మావోలకు భద్రతా బలగాలకు జరిగిన కాల్పుల నంతరం ఘటనా ప్రాంతాన్ని పరిశీలించిన భద్రతా బలగాలకు రెండు 303 రైఫిల్స్ ఒక మ్యాగజైన్ 315 బోర్ రైఫిల్ బిజిఎల్ లాంఛర్ 12 బోర్ రైఫిల్ సెల్ ఫోన్‌లు ఎస్ఎల్ఆర్ రైఫిల్ 100 మీటర్ల వైర్ 1 1/2 కేజి గల రైస్ కుక్కర్ మందుపాతర పిఐడి బ్యాగ్ మల్టీ మీటర్ ప్లాస్టిక్ పేలుడు పదార్థాలు ఇతర నిత్యవసర వస్తువులు లభించాయని పోలీస్ ఉన్నతాధి కారులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో నారా >>11

### బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ

# వాసుదేవరెడ్డిపై సిఐడి కేసు

**విజయవాడ జూన్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ మాజీ ఎండీ, ఐఆర్‌టీఎస్ అధికారి డి.వాసుదేవరెడ్డి పై సీఐడీ కేసు నమోదుచేసింది. ఏపీఎస్‌బీసీఎల్ ప్రధాన కార్యాలయం నుంచి దస్త్రాలు, కంప్యూటర్ పరికరాలు, ఇతర పత్రాలను వాసుదేవరెడ్డి ఈ నెల 6న కారులో తరలిస్తుండగా చూశానంటూ కంచికచర్ల వాసి గద్దె శివకృష్ణ ఇచ్చిన ఫిర్యాదుపై ఈ కేసు పెట్టింది. విలువైన ఆధారాలు, వస్తువుల ధ్వంసం, చోరీ, నేరపూరిత కుట్ర తదితర అభియోగాలపై ఐపీసీ 427,379 రెడ్‌విత్ 120బీ సెక్షన్ల కింద కేసు పెట్టింది. ఇప్పటికే విజయవాడ నుంచి సీఐడీ బృందాలు హైదరాబాద్‌లోని వాసుదేవరెడ్డి నివాసానికి వెళ్లి రోజంతా సోదాలు చేశాయి.గత ప్రభుత్వ హయంలోను.వైకాంగ్రెస్ పార్టీలోను కీలకంగా వ్యవహరించిన వారితో కలిసి మద్యం తయారీ, కొనుగోలు, సరఫరా, విక్రయాల న్నింటిలోను భారీ కుంభకోణం జరిగినట్లు విపక్షాలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి.రాష్ట్రంలో అధికార మార్పిడిజరుగుతున్న తరుణంలో >>11

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలు రాజకీయాలకు గుణపాఠంగా నిలిచాయి. ప్రాంతాలు, వర్గాలతో ప్రమేయం లేకుండా ఏకపక్షంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. పాలన నచ్చలేదన్న విషయాన్ని నిర్మొహమాటంగా వెల్లడిచేశారు. ఇచ్ఛాపురం నుంచి అనంతపురం వరకు ఒకే రకమైన ఫలితాలు వెల్లడయ్యాయి. హేమాహేమీలు ఓట్ల సునామీలో కొట్టుకుపోయారు. ఓటమి అంటే ఎరుగని వారు చతికిలపడ్డారు. కులాలు, మతాలు ఒక్కటై పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లాయి. ఎన్నికల వేళ ప్రశాంత వాతావరణం తుఫాను ముందు పరిస్థితులను తలపించింది. ఎక్కడా ఓటర్లు తమ మనోభావాలను వెల్లడిచేయలేదు. రాజకీయ విశ్లేషకులు, సర్వేసంస్థలు, వ్యూహకర్తలు సైతం ఓటర్ల మనోగతాన్ని అంచనా వేయలేకపోయారు. అయితే ఓటర్లు వ్యవహరిస్తున్నతీరు కసికొద్దీ ఓట్లు వేస్తు



న్నారని మాత్రం అర్థం అయ్యింది. మహిళలు సైతం తమ ఖాతాల్లో డబ్బులు పడినా దానిని పట్టించుకోకుండా అభివృద్ధికి ఓటువేశారు. అభివృద్ధి తరువాతే సంక్షేమం ఉండాలన్న సందేశాన్ని నిర్మొహమాటంగా వెల్లడి చేసినట్లు ఎన్నికల ఫలితాలు స్పష్టంచేశాయి. పరాజయం పొందిన వైసీపీకి కాని, విజయం సాధించిన తెలుగు దేశం పార్టీ కూటమికి గాని ఇలాంటి ఫలితాలు ఉంటాయని ఊహించలేకపోయారు. ప్రజల మనోగతానికి అనుగుణంగా సేవలందించకపోతే ఫలితం ఎలా ఉంటుందో ఓటర్లు వెల్లడిచేశారు. తెలంగాణ ఓటర్లు కూడా అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపుగా ఇదేతీర్పు ఇవ్వడం విశేషం.

# అంచనాలకు అందని ఎన్నికల ఫలితాలు

**మురళీధర్ శ్రీవాస్తవ**

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలు సునామీని సృష్టించాయి. తెలుగుదేశం పార్టీ కూటమి గెలుస్తుందని ముందు నుంచే సంకేతాలు ఉన్నప్పటికీ ఈ స్థాయిలో ఫలితాలు వస్తాయని ఎవ్వరూ ఊహించలేదు. చివరకు ఎగ్జిట్ పోల్ సర్వేలు కూడా సరైన నివేదికలను వెల్లడి చేయలేకపోయాయి. కొన్ని సర్వే సంస్థలు వాస్తవ విరుద్ధమైన నివేదికలు వెల్లడించడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల ప్రచారం సమయంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్వహించిన సభలకు జనాలు వెల్లువలా తరలివచ్చారు. వీరిలో కొందరిని డబ్బు చెల్లించి తీసుకువచ్చారన్న ఆరోపణలు ఉన్నప్పటికీ ఇసుక వేస్తే రాలనంతగా జనాలు హాజరయ్యారు. ముఖ్యంగా ప్రకాశం జిల్లా మేదరమెట్ల వద్ద జాతీయ రహదారి పక్కన నిర్వహించిన సభకు రికార్డుస్థాయిలో ప్రజలు హాజరయ్యారు. కేవలం సగం మంది మాత్రమే సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అంతకు మించిన జనాలు కొన్ని కిలోమీటర్ల దూరంలో నిలిచిపోవల్సి వచ్చింది. సభ సందర్భంగా ఏర్పడిన రద్దీ తొలగి సాధారణ పరిస్థితులు ఏర్పడటానికి సుమారు ఐదారు గంటలు పట్టింది. ఇలాంటి తరుణంలో వైసీపీకి ఎన్నికలలో ఓటర్లు ఇచ్చిన తీర్పు మింగుడుపడని విధంగా ఉంది. తెలుగుదేశం పార్టీ నేతలు సైతం తాము విజయం సాధిస్తామని నమ్మకంతో ఉన్నా ఇంతటిఅఖండ మెజారిటీ వస్తుందని, ప్రజలు ఈ స్థాయిలో తమకు మద్దతు పలుకుతారని కలలో కూడా ఊహించలేకపోయారు. ఈనెల 4వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రారంభమైన రెండు గంటల వ్యవధిలోనే వైసీపీ చతికిలపడిపోయిందని అర్థం అయిపోయింది. ఊహించని రీతిలో కేవలం 11 స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. గత ఎన్నికలతో పోలిస్తే పూర్తి విభిన్నమైన తీర్పును ఓటర్లు అందించారు. పోలింగ్ సమయంలో ఓటర్లు వ్యవహరించిన తీరు పరిశీలిస్తే వారు కసికొద్దీ ఓటింగ్‌లో పాల్గొన్నట్లు అర్థం అయ్యింది. 3 వేల 500 పోలింగ్ కేంద్రాల్లో అర్థరాత్రి 12గంటలు దాటే వరకు కూడా లైన్లలో నిలబడి ఓట్లు వేశారు. రాష్ట్రం విడిపోయిన తరువాత జరిగిన ఎన్నికలలోనే కాదు ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు కూడా ఇంతటి స్పందన కలగలేదు. ఈసారి ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచుతామని ఎన్నికల కమిషన్ అధికారులు పదేపదే ప్రకటనలుచేశారు. అయితే పోలింగ్ పరిస్థితులను పరిశీలించిన తరువాత ప్రజల్లో ఎక్కడో ఆందోళన ఉందని, కసిగా పోలింగ్‌లో పాల్గొంటున్నారని అధికారులు అర్థం చేసుకున్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కంటే సంక్షేమానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. ప్రతి కుటుంబానికి ఏదో ఒక విధంగా ప్రభుత్వం నుంచి ఉచితంగా డబ్బుఅందేలా చూశారు. వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రజలు బయటకు రాకుండా వారి ఇళ్లకే వెళ్లి డబ్బు ఇచ్చారు. దీనితో ప్రజలు జగన్‌కు అండగా ఉంటారని భావించారు. అభివృద్ధి ఎవరికి కావాలి, డబ్బు పడితే చాలు ప్రజలు ఓట్లు వేస్తారన్న నమ్మకం సరైనది కాదని విజ్ఞులైన ఓటర్లు స్పష్టం చేశారు, ఆ స్పష్టం చేయడం కూడా దిమ్మదిరిగే విధంగా చెప్పారు. జగన్ మాటల్లోనే చూస్తే సుమారు రెండున్నర లక్షల కోట్ల రూపాయలు బటన్ నొక్కడం ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా డబ్బు అందేలా చేశారు. దీనితో డబ్బును చూసి ప్రజలు తమకు అండగా నిలుస్తారని విశ్వాసంతో ఉన్నారు, అయితే ప్రజల ఆలోచనాధోరణి మరో విధంగా ఉంది. తమకు సంవత్సరాలనికి పది నుంచి 15 వేల రూపాయలు ఇచ్చి అభివృద్ధిని మరిచిపోవడం వల్ల తమ కుటుంబాలు





ఉపాధి కోల్పోయారని ఆలోచించారు. ఇసుక అందుబాటులో లేకపోవడంతో నిర్మాణ రంగం కుప్పకూలింది. ఈ రంగంలో పనిచేసే లక్షలాది మంది మేస్త్రీలు, కూలీలు. కంట్రాక్టర్లు, ఉద్యోగులు ఉపాధి కోల్పోయారు. నాసిరకం మద్యంతో ఆరోగ్యాలు దెబ్బతిన్నాయి. ప్రతి గ్రామంలోను లివర్ దెబ్బతిని మంచాన పట్టిన మందుబాబుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఊహ తెలిసినప్పటి నుంచి తాగుతున్న తన పెనిమిటి ఈరోజు మంచానికి ఎందుకు పరిమితం అయ్యాడని అట్టడుగు వర్గాలమహిళలు ఆలోచించడం ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు చికిత్సకు వెళితే కనీస వైద్య సౌకర్యాలు లభించలేదు. ఆరోగ్యశ్రీ ఉంది కదా అని ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే కొన్ని రోగాలకు మాత్రమే చికిత్స అందింది. తరువాత గత రెండేళ్లుగా ఆ స్థాయిచికిత్స కూడా అందలేదు. తమకు అందాల్సిన నిధులు ఆరోగ్యశ్రీ నుంచి రాలేదని, డబ్బు కట్టి వైద్యం చేసుకోవాలని ప్రైవేటు ఆసుపత్రులు డిమాండ్ చేయడం ప్రారంభించాయి. పాఠశాలల్లో ఇంగ్లీషు బోధన ప్రవేశపెట్టడం కూడా ఇబ్బందికరంగా మారింది. గ్రామాల్లో ప్రాథమిక తరగతుల్లో తమకు తెలిసిన తెలుగు భాషలో చదివితే క్రమంగా వారు పై చదువులకు వెళ్లే అవకాశం ఉండేది. అయితే అర్థం కాని ఇంగ్లీషును ఒంటపట్టించుకోలేక చిన్నారులు ఇబ్బందులు పడ్డారు. చదువంటేనే భయంతో వణికిపోవడం జరిగింది. తన కన్నబిడ్డలు చదువుకు దూరం అవ్వడం తల్లులు తట్టుకోలేకపోయారు. రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయి. పక్క గ్రామాలకు వెళ్లాల్సి వస్తే గతుకుల రోడ్డుపై ప్రయాణానికి కుదుపులతో ఒళ్లు హూనం అయ్యేది. ఐదేళ్ల క్రితం చక్కగా ఉన్న రోడ్లు ఇప్పుడు ఇలా ఎందుకు మారాయని వారు తమలోతాము ప్రశ్నించుకున్నారు. మరోపక్క చిన్నా చితకా కాంట్రాక్ట్ పనులు చేసి తమ కుటుంబంతో పాటు మరో పదిమందికి ఉపాధి కల్పించుకునే కాంట్రాక్టర్లు ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోవడంతో ఇళ్లకే పరిమితం అయ్యారు. అప్పోసోప్పో చేసి పనులు పూర్తి చేస్తే వాటి బిల్లులు మంజూరు అయ్యేవి కావు. తాత ముత్తాతల నుంచి ఉన్న ఇంట్లో చిన్నమరమ్మత్తు చేయాలన్నా ఇసుక అవసరం అయ్యేది. ఇసుక కోసం ప్రయత్నిస్తే రెట్టింపు డబ్బును గుంజుకునే వారు. గట్టిగా ప్రశ్నిస్తే ఈ సొమ్ము తమజేబుల్లోకి కాదని ఎమ్మెల్యేలకు పంచుతున్నామని, అనుమానం వస్తే అక్కడికి వెళ్లి అడగాలని ఇసుక మాఫియా ఘాటుగా సమాధానం ఇచ్చేది. ఇక ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. తమకు న్యాయంగా రావాల్సిన డిఏలు, ఇతర సౌకర్యాలు నిలిచిపోయాయి. దీనికోసం పోరాటాలు చేయాల్సి వచ్చింది. న్యాయం కోసం రోడ్డెక్కితే పోలీసులు కేసులుపెట్టి అరెస్ట్ చేసే వారు. గట్టిగా ప్రశ్నించిన నాయకులపై థర్డ్ డిగ్రీని ప్రయోగించిన సందర్భాలున్నాయి. విశాఖపట్నంలో డాక్టర్‌సుధాకర్ ఆసుపత్రులో సౌకర్యాలు లేవని, కనీసం దూది కూడా తమకు పూర్తి స్థాయిలో లభించడం లేదని మొరపెట్టుకున్నాడు. దీనితో కక్ష పెంచుకున్న ప్రభుత్వం అతనిని హింసించిపిచ్చోడని ముద్రవేసి చివరకుఅతను చనిపోయే పరిస్థితి తీసుకువచ్చింది. ఈ ఘటన వైద్యరంగంలో పనిచేస్తున్న వారిలో అంతర్మథనానికి దారితీసింది. రేపు తమ పరిస్థితి కూడా అంతేకదా అన్నఆందోళన వారినికంటిపై కునుకు లేకుండా చేసింది. ఈవిధంగా అనేక రంగాల్లో వైఫల్యాలు చాప కింద నీరులాపనిచేశాయి. ఎన్నికల పోలింగ్ సమయంలో ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇబ్బంది లకుపరిష్కారం లభించాలని ఓట్ల రూపంలో చూపించారు. విచిత్రం ఏమిటంటే ఇతర రాష్ట్రాల్లో, దేశాల్లో స్థిరపడిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు పోలింగ్ సమయానికి తిరిగి వచ్చి ఓట్లలో పాల్గొన్నారు. విదేశాలనుంచి విమానాల్లో తరలివచ్చారు. తిరుగుబాటు ఏస్థాయిలో ఉంటుందో చవిచూపించారు. భవిష్యత్తులో రాజకీయపార్టీలు వ్యవహారశైలికి ఇవి ఒక గుణపాఠంగా ఈఎన్నికలు నిలచాయనడంలో సందేహంలేదు. ●

ఉత్తరప్రదేశ్

జడివాన వెలిసింది. విరిగిన చెట్లెన్నో, ఒరిగిన ఇళ్లెన్నో లెక్కలు వేసుకొనే తంతుసాగుతోంది. సుడిగాలి వచ్చి వెళ్లిన తర్వాత కనిపించే దృశ్యంకొంత ఆందోళనకరంగానే ఉంటుంది. బలహీనపడిన కట్టడాలు ఒరిగిపోవడమూ సహజమే, సత్తువలోపించిన చెట్టుకొమ్మలు విరిగిపోవడమూ సహజమే. 18వ లోక్‌సభకు జరిగిన ఎన్నికలు అటువంటివే. మహావృక్షంలా ఎదిగిపోయామని మురిసిపోయిన వారి కొమ్మలు చాలా విరిగిపోయాయి. భూస్థాపితం అయిపోతున్నామని వగచిన కొన్ని పార్టీల పునాదులు మళ్లీ గట్టిపడడంతో వాటికి మళ్లీ కొమ్మలు రావడం మొదలయింది. మొదటిది బిజెపి అయితే, రెండవది కాంగ్రెస్. దేశంలో అత్యధిక ఎంపి సీట్లు అంటే 80 ఉన్న రాష్ట్రంగా, దేశాన్ని ఎంతో ప్రభావితం చేసే రాష్ట్రంగా ఉన్న ఉత్తరప్రదేశ్‌లో ఈ రెండుపార్టీల పరిస్థితిని చూస్తే ఎన్నికల సుడిగాలి ఈ రాష్ట్రంలో ఆరెండు పార్టీలపై చాలా ప్రభావాన్నే చూపిన విషయం అర్థమవుతుంది. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న ఈ రాష్ట్రం తరువాత బిజెపికి కంచుకోటగా మారింది. ఏజాతీయపార్టీ అయినా ఈ రాష్ట్రంలోనే తన జాతకాన్ని పరీక్షించుకుంటూ ఉంటుంది. కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్నప్పుడు పండిట్‌నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్‌గాంధీ, సోనియాగాంధీ చివరగా రాహుల్‌గాంధీ దాకా నెహ్రూ కుటుంబాన్ని ఈ రాష్ట్రం అక్కున చేర్చుకుంటూ వస్తోంది. అయితే బిజెపి ప్రభంజనం మొదలైన తర్వాత, సమాజ్‌వాది, బహుజనసమాజ్ వంటి పార్టీలు పెరగడం మొదలైన తర్వాత కాంగ్రెస్ వెనుకబడిపోయింది. అక్కడ మళ్లీ నిలదొక్కుకొనడానికి, గత ప్రాభవాన్ని నిలబెట్టుకొనడానికి కాంగ్రెస్‌ఎంతో ప్రయత్నించింది కానీఫలితం లేకపోయింది. ములాయం సింగ్ యాదవ్ ఉన్నప్పుడే సమాజ్‌వాది పార్టీకి ఊడలు దిగడం మొదలుపెట్టాయి. కాన్షీరాం ఉన్నప్పుడే బహుజన సమాజ్‌కు కొత్తకొమ్మలు అనేకం పెరిగాయి. ఈ రెండింటిని దాటి బిజెపి యుపిలో కూడా మహావృక్షంలా ఎదిగేసరికి కాంగ్రెస్ ముడుచుకొని కూర్చోవలసి వచ్చింది. అమేథి నుంచి వాయనాడ్‌కు రాహుల్ పరుగు తీసింది అందుకే. కాలచక్రం తిరుగుతూంటుంది. అంకెలు తారుమారవుతుంటాయన్నట్లుగా గత ఎన్నికల్లో బిజెపి అత్యధికసీట్లు సాధించి దేశంలో అగ్రశ్రేణి పార్టీగా అవతరించింది కానీ అదే పార్టీ ఈ ఎన్నికల్లో తోకముడిచింది. ఎన్డీయె సీట్లు గత ఎన్నికల్లో 62 కాగా, ఈ ఎన్నికల్లో 33కు పడిపోయాయంటే సమాజ్‌వాది, కాంగ్రెస్‌లు ఆ మేరకు ముందుకు వెళ్లాయనే విషయం స్పష్టమవుతుంది. ముఖ్యంగా అయోధ్యనే నమ్ముకొన్న బిజెపికి అదే అశనిపాతంలా తగిలిందేమో! అనికూడాఅనిపిస్తుంది. యుపిలోని అయోధ్య, వారణాసిపై ఎక్కువ దృష్టిని కేంద్రీకరించిన ప్రధాని మోడీ వారణాసిలో తాను స్వయంగా పోటీచేసి అయోధ్యలో రామమందిర పునర్నిర్మాణానికి తీవ్రమైన కృషి చేశారు. అయోధ్యలో బాల రాముని పునఃప్రతిష్ఠలో మోడీచొరవను, అకుంఠిత దీక్షను ఎవరూకాదనలేరు. హిందువుల తీరని కలగా మిగిలిన అయోధ్య ఆలయాన్ని నిర్మించి, ఆ ఆలయ ప్రారంభానికి అన్నీతానేఅయి నిలిచిన ప్రధానిగా మోడీ చారిత్రక ప్రాధాన్యాన్ని కూడా ఎవరూ తగ్గించలేరు. ఆయన చేపట్టిన ఈ కార్యక్రమం ఎన్నికలలో తమకు ఎక్కువ అనుకూలిస్తుందనే బిజెపి భావించింది. హిందువుల 'రామ' సెంటిమెంట్ రాజకీయంగా తమకు చాలాసీట్లు తెచ్చిపెడుతుందనే బిజెపిఅగ్రనాయకత్వం భావించింది. ఆ ధీమాతోనే ఈసారి 400 సీట్లు తప్పక సాధిస్తామనే ప్రకటనలు కూడా చేశారు. ప్రధాని మోడీకూడా పలుమార్లు అదేవిశ్వాసం వ్యక్తంచేశారు. కానీ ఎన్నికల్లో ఆ ఓట్లు, ఆ సీట్లు రాకపోవడం బిజెపినేకాదు, రాజకీయ పరిశీలకులందరిని ఎంతో ఆశ్చర్యానికి గురిచేసింది. అయోధ్య ఉన్న ఫైజాబాద్ నియోజకవర్గంలో కూడా బిజెపి ఓడిపోయింది. అక్కడ సమాజ్‌వాది అభ్యర్థి విజయం సాధించారు. అయోధ్య ప్రభావం దేశమంతా కనిపించకపోతే ఆశ్చర్యపోనక్కరలేదు. కానీ అయోధ్యలో కూడా ఎందుకు కనిపించలేదన్నదే బిజెపికి అంతుపట్టని విషయంగా మారింది. ఆ పార్టీ అయోధ్యపైన, రాముడిపైన చాలా ఆశలే పెట్టుకొంది. ఈసారి 400మార్కుచేరితేఅటువంటి మరికొన్ని ప్రయోగాలు కూడా చేయాలని భావించింది. మధురవైపు కన్నెత్తి చూసింది. ప్రణాళికలు రూపొందించుకుంటోంది. కానీ ఎన్నికల ఫలితాలు అశనిపాతంలా తగిలేసరికి కొంత డీలాపడిపోయింది. గత ఎన్నికలలో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగలిగిన బిజెపి ఈసారి దేశవ్యాప్తంగా సీట్లు తగ్గిపోయి కనీసంమెజారిటీ మార్కునికూడా చేరలేకపోయింది. కనీస మెజారిటీకి 272 స్థానాలు రావలసిఉండగా 240దగ్గరే బిజెపి ఆగిపోయింది. అయోధ్యలోగాని, ఆ ప్రాంతం ఉన్న ఫైజాబాద్ నియోజకవర్గంలో గాని, ఆ రాష్ట్రమైన యుపిలోగాని బిజెపి ఎటువంటి ప్రభావం చూపలేకపోవడంతో రాముడు తమనుకరుణించలేదా? అనే ఆలోచనలో బిజెపి నేతలు పడినట్లు కనిపిస్తోంది. యుపి ముఖ్యమంత్రిగా యోగిఆదిత్యనాథ్ ఇప్పటిదాకా మంచి మార్కులే సాధించారు. పారిశ్రామికంగా కూడా రాష్ట్రం గతంలో కంటె మెరుగైన ఫలితాలనే సాధిస్తోంది. అయినా బిజెపిచాలా వెనుకబడిపోయింది. ప్రధాని స్వయంగా పోటీ చేసిన వారణాసిలో మళ్లీ విజయం సాధించడంలో ఆశ్చర్యం లేకపోయినా, ఆయన పోటీ చేసిన రాష్ట్రంలో బిజెపి వెనుకబడి పోవడమే అందరిలో ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ప్రధానిమోడీ మెజారిటీ కూడా 4.79లక్షల నుంచి 1.52లక్షలకు పడిపోయిందంటే అదిమరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. కాశీవిశ్వనాథుని మీద, అయోధ్య రాముని మీద మోడీకి అపారమైన భక్తిప్రపత్తులున్నాయి. ఆ అభిమానంతోనే వారణాసి, అయోధ్యల అభివృద్ధికి ఆయనప్రత్యేకమైన చాలాచర్యలు తీసుకొనిఎంతో అభివృద్ధిచేశారు. అయితే ఎన్నికల్లో దానికి అనుగుణమైన ఫలితాలు లభించకపోవడం బిజెపిలోనే అంతర్మథనానికి దారితీసింది. గత ఎన్నికల్లో ఒక్క సీటుకుపడిపోయిన కాంగ్రెస్ ఈసారి ఆరు సీట్లు సాధించి మళ్లీతలెత్తుకోగలిగింది. అదే సమయంలో బిజెపిసగం సీట్లను కోల్పోయి తలదించుకొంది. ●

# ఆదుకోని అయోధ్య!

**ఎ.వి.వి ప్రసాద్**



పధాని మోడీ

మెక్సికో

ఉత్తర అమెరికా దేశం డ్రగ్స్, స్మగ్లింగ్‌కు భారీ అడ్డాగా నిలిచిన మెక్సికో దేశానికి తొలిసారి ఒక మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఈ పదవికోసం ఇద్దరూ మహిళలే పోటీపడినా ఒక పర్యావరణ శాస్త్రవేత్తను ఈ పదవి వరించింది. క్లాడియా షీన్‌బామ్ మెక్సికో రాజకీయ చరిత్రలో తొలిమహిళా అధ్యక్షురాలిగా ఎన్నికై ఈ ఘటన సాధించారు. గత వారంలో జరిగిన ఎన్నికల్లో 60శాతానికిపైగా ఓట్లను సాధించి ఆమె ప్రజల మనసుల్లో ముద్రవేసుకున్నారని రాజకీయ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. ఆమెకు ప్రత్యర్థిగా ప్రముఖ వ్యాపారవేత్త జోచిల్ గాల్వెజ్ చివరికంటూ ఆమెకు పోటీగానే నిలిచినా 30శాతం పాయింట్ల ఆధిక్యతతో షీన్‌బామ్‌ను విజయం వరించింది. ఆమె అద్వితీయ విజయానికి ప్రస్తుత అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రెడార్‌కూడా కీలకం అయ్యారు. ఒబ్రెడార్ తనకు రాజకీయ గురువు అని చెపుతున్న ఆమె అతని శిష్యరికంలోనే మెక్సికో సిటీ మేయర్‌గా కూడాపని చేసారు. వచ్చే అక్టోబరు ఒకటవ తేదీ ఆమె అధ్యక్ష పగ్గాలు చేపట్టనున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు చేపట్టిన అభివృద్ధిబాటలోనే తానుసైతం వెళతానని ఎన్నికల విజయోత్సవ ప్రసంగంలో చెప్పిన షీన్‌బామ్ ప్రజలను నిరాశపరిచే చర్యలు నిర్ణయాలు తీసుకోబోనని ఖరాఖండిగా చెప్పింది. వాతావరణ మార్పులపై చేసిన అధ్యయనం, విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో రాణించడం వంటివి షీన్‌బామ్‌కు కలిసొచ్చాయి. వీటి ఆధారంగానే ప్రస్తుత అధ్యక్షుడు ఒబ్రెడార్ ఆమెను మెక్సికో సిటీ మేయర్‌గా ఉన్న సమయంలోనే పర్యావరణ కార్యదర్శిగా కూడా నియమించారు. రాజకీయాల్లోకి అరంగేట్రం చేసినప్పటి నుంచి ఆమె పలు రికార్డులు సొంతం చేసుకున్నారు2018లో ఆమె మెక్సికో సిటీకి మొదటి మహిళా మేయర్‌గా బాధ్యతలు చేపట్టారు. అధ్యక్షపదవికి పోటీ చేసేంతవరకూ కూడా ఆమె మేయర్‌గానే కొనసాగారు. మెక్సికోలో అసలు మహిళలకు ఓటు హక్కు ఉండేదికాదు. 1953 మెక్సికోలో జరిగిన జాతీయ ఎన్నికలనుంచే మహిళలకు ఓటుహక్కు వచ్చింది. ఈ హక్కులు వచ్చాక తమ భర్తలు చెప్పినవాళ్లకే ఓటువేసేవారు. ఇప్పుడు ఆపరిస్థితులు మారి క్రమేపీ చైతన్యవంతులు కావడంతో ఓటుహక్కు వినియోగంలో మహిళలు స్వేచ్ఛను చూపిస్తున్నారు. 2018 నుంచి అధికారంలో ఉన్న ప్రస్తుత అధ్యక్షుడు ఒబ్రెడార్‌కు రెండోసారి పోటీచేసే అవ కాశం లేదు. మెక్సికో రాజ్యాంగ సూత్రాలప్రకా రం ఆరేళ్ల పదవీకాలం ముగిసాక మళ్లీ అదే అభ్యర్థి పోటీచేసేందుకు అనుమతించదు. అయితే మెక్సికోలో 60 శాతాని కిపైగా ప్రజలమద్దతు పొందిన ఒబ్రెడార్ మద్దతు సంపూర్ణంగా లభించడం వల్లనే షీన్‌బామ్ అప్రతిహతంగా విజయం బాటలో నడిచేందుకు సులువైంది. పేదరికం నిర్మూలన జరగాలని, ఇందుకోసం ప్రత్యేకించి ప్రవేశపెట్టిన 'మోరెనా' పథకానికే తాము మద్దతిస్తామని, కొత్త అధ్యక్షురాలు ఈ పథకం విధిగా కొనసాగించాలని ప్రజలు అభిలషిస్తున్నారు. ఒబ్రెడార్‌కు ప్రజల్లో మరింత పరపతి పెరగడానికి కూడా ఈ మోరెనా ఎంతో ఉపయోగపడింది. ఇదేపథకం కూడా కొత్త అధ్యక్షురాలి అజెండాలో ఉండటంతో ఆమె విజయం సులువైంది. షీన్‌బామ్ కూడా తన ఎన్నికల ప్రచారంలో ఈ పథకాన్నే ప్రధాన అస్త్రంగా మలుచుకుని ప్రచారంచేసారు. అందు వల్లనే మెజార్టీ భారీగా సమకూరిందని ఆమె ప్రత్యర్థులు చెపుతుంటారు. మహిళా అధ్యక్షురాలు కావడంతో ఇప్పుడు దేశంలో పెచ్చుమీరిపోయిన డ్రగ్స్ మాఫియాను కట్టడి చేయడంలో షీన్‌బామ్ ఎలా వ్యవహరిస్తారన్నది అందరికీ ఉత్కంఠగా మారింది. డ్రగ్స్ సిండికేట్లు, మాఫియాలు తరచూ ఒకరిపైఒకరు కాల్పులు జరుపుకోవడం మెక్సికోసిటీలో రివాజుగా వస్తోంది. ఉక్కుపాదం మోపేందుకు ప్రభుత్వ యంత్రాంగం కార్యాచరణ అమలు చేసినా ప్రభుత్వంపైనే తిరగబడేంత స్థాయిలో ఇక్కడ డ్రగ్స్ సిండికేట్లు పనిచేస్తున్నాయి. అందువల్లనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తనహయాంలో మెక్సికో సరిహద్దుకు కంచె నిర్మాణం చేయాలని నిర్ణయించారు. ఉత్తరంవైపున సుదీర్ఘ సరిహద్దుఉన్న ఈప్రాంతం నుంచే స్మగ్లింగ్ జోరుగా సాగుతోందని అప్పట్లో ట్రంప్ విశ్వసించారు. అందువల్లనే మెక్సికోకు సరిహద్దుగోడనే నిర్మించాలని అందుకు ప్రత్యేక నిధులు కూడా కేటాయించారు. కేవలం 13కోట్లకు మించిలేని ఈ దేశంలో ప్రపంచాన్ని శాసించేస్థాయిలో డ్రగ్స్ స్మగ్లర్లు ఇక్కడ పాతుకుపోయారు. వీరిని కట్టడిచేయడం ఏప్రభుత్వానికైనా సవాల్‌గానే మారింది. కొత్త అధ్యక్షురాలికి కూడా ఈ డ్రగ్స్ మాఫియా కట్టడి అనేది సవాల్ వంటిదేనని నిస్సందేహంగా చెప్పాలి. జిడిపిపరంగాను, తలసరి ఆదాయంపరంగా కూడా అభివృద్ధిచెందినదేశాలతో పోటీగా ఉంది. జిడిపి 3.434 లక్షలకోట్ల డాలర్లుగా ఉంటే తలసరి ఆదాయం 25,963 డాలర్లుగా ఉంది. చరిత్రకలిగిన మెక్సికో దేశానికి తొలి మహిళా అధ్యక్షురాలి పాలన తీరుతెన్నులపైనే అన్ని దేశాలు ఆసక్తితో ఉన్నాయి. కొత్త అధ్యక్షురాలి మూలాలు బల్గేరియా అని చెపుతారు. షీన్‌బామ్ యూదు తల్లితండ్రులు బల్గేరియాలో నాజీల నుంచి తప్పించుకుని పారిపోయి మెక్సికోకు వలసవచ్చారు. వారిద్దరూకూడా శాస్త్రవేత్తలే. ఇంధన ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ పొందేముందు షీన్‌బామ్ భౌతిక శాస్త్రం కూడా చదివారు. పర్యావరణ మార్పులపై ఆమె చేసిన అధ్యయనాలే ఆమెకు రాజకీయాలకంటే ఎక్కువ పేరుతెచ్చిపెట్టాయి. మెక్సికోలో మహిళలకు ఓటుహక్కు లభించినప్పటి నుంచి చైతన్యం ప్రారంభమైంది. ఎన్నికల్లో తమకు నచ్చినవారిని ఎన్నుకునే స్వేచ్ఛ కూడా లభించడంతో తొలిసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసిన మహిళకే ఆదేశ ప్రజలు పట్టం కట్టారు. ఇప్పుడు పొరుగుదేశాలు కూడా ఆమె అనుసరించే విదేశాంగ విధానంపై ఆసక్తిచూపిస్తున్నాయి. మొత్తంగా డ్రగ్స్ మాఫియాకు అడ్డాగా ఉన్న మెక్సికో దేశంలో ఒక మహిళ తొలి అధ్యక్షురాలుగా ఎన్నిక కావడం ప్రపంచదేశాల దృష్టిని ఆకర్షించింది. ●

# అధ్యక్షపీఠంపై తొలిమహిళ!

**గన్ని మోహన్**



క్లాడియా షీన్‌బామ్

# 3.0 పాలన రాజ్యాంగ స్ఫూర్తితో సాగాలి



తండ సదానందం

ప్రపంచ దేశాలలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశం. అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని కలిగిఉండి, ఆ రాజ్యాంగం వెలుగులో భిన్నత్వంలో ఏకత్వ సూత్రాన్ని అనుసరిస్తూ అభివృద్ధి చెందుతున్న దేశం. ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామిక విలువలు, రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలు సంక్షేమం, అభివృద్ధి దిశగా పరిపాలన ప్రజారంజకంగా ఉండాలి. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ కీలకమైనది. ఓటర్ మహాశయుడే ప్రజాస్వామ్యానికి పునాది. ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజల కొరకు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు పరిపాలించే విధానం ప్రజాస్వామ్యమని అబ్రహం లింకన్ అన్నట్లు ప్రజాస్వామ్యంలో ప్రజల కేంద్రీకృతంగా పాలన ఉండాలి. కానీ గత పాలక ప్రభుత్వాలన్నీ కూడా ఈ మౌలిక విషయాన్ని విస్మరించాయి. రాజకీయ అవసరాలకోసం, అధికారం కాపాడుకోవడం కోసం ఆయా రాజకీయ పార్టీలు, నాయకులు తమ ఇష్టానుసారం, తమకు తమ అనుయాయులకు లాభం చేకూర్చే విధంగ పాలక విధానాలు తీసుకురావడం, పేదప్రజల సంక్షేమం కోసం ఏవో కొన్ని తక్షణ ప్రయోజనాలు కలిగించేకొన్ని తాయిలాలు ఎరవేయడం, ఓటు బ్యాంకు పెంపొందింపచేసుకోవడం సర్వసాధారణమైంది. ప్రభుత్వాల పరిపాలన ప్రజావ్యతిరేకంగా ఉన్నప్పుడు ప్రజాస్వామ్యంలో ప్రజలకు తమ వజ్రాయుధమైన ఓటు హక్కు ద్వారా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వాలను మార్చగలిగే శక్తి ఉంటుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి గత పది సంవత్సరాల క్రితం వరకు కాంగ్రెస్ పాలించిందని, ఆ పాలనలో అభివృద్ధి అంతగా జరగలేదని, 2014లో సుస్థిర ప్రభుత్వంతో సుస్థిర పరిపాలన, సుపరిపాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన నేటి పాలక పార్టీ పనితీరు కూడా అంతంత మాత్రమే. సామాన్య ప్రజల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసంచేసింది శూన్యం. ఎన్నికల ప్రచార పర్వంలో దేశంలో నల్లధనం పేరుకుపోయిందని, దానిని వెలికితీసి ప్రజల ఖాతాల్లో డబ్బులు వేస్తామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పన చేస్తామని, అవినీతిని కూకటివేళ్లతో పెకిలించి రామరాజ్యం తెస్తామంటూ గొప్పలు చెప్పిన పాలక పెద్దలు వాటిని మరిచి భావోద్వేగాలతో కాలయాపన చేసి సర్జికల్ స్ట్రైక్‌తో 2019లో మరోసారి పాలక పగ్గాలు చేపట్టినారు. ఈ ఎన్నికల ప్రచార పర్వంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపుస్తామని, పెద్ద నోట్ల రద్దుతో నల్లధనం వెలికి తీస్తామని, ఆకస్మికంగా పెద్దనోట్ల రద్దు చేయడంతో ఆ ప్రక్రియ ప్రజల ప్రాణాలను హరించి వేసింది. కరోనా కల్లోల సమయంలో వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ వ్యవస్థకు అప్పనంగా అప్పగించేందుకు మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చింది. విద్యావైద్యరంగాలను ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ గావించేందుకు నూతన విద్యావిధానం, నూతన వైద్య విధానాలను అమలు చేయడం జరిగింది. కరోనా సమయంలో ప్రజారోగ్యాన్ని కాపాడకుండా తగినంత వైద్యసదుపాయం అందించకుండా ప్రజలు పిట్టల్లా రాలిపోతుంటే చోద్యం చూడడంజరిగింది. వలస కార్మికులకు ఉపాధి కల్పించకపోవడం వలన తిండి లేకపస్తులతో, రవాణా సౌకర్యాలు స్తంభించిపోవడంతో కాలినడకన సొంత గ్రామాలకు చేరే క్రమంలో, రక్తసిక్తమైన పాదాలతో రహదారులు ఏరులైపారుతుంటే పట్టించుకోకపోవడం, బేటిపడావో, బేటి బచావో అంటూ అందమైన నినాదాలు చేస్తూ మరోవైపు తమ ప్రజాప్రతినిధులే బాలికల, మహిళల మాన ప్రాణాలను దోచుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం, గత ప్రభుత్వాలు ప్రజల మేలు కోసం అభివృద్ధి కోసం నెలకొల్పిన ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యంచేయడం, అధిక ఆదాయాలు కలిగి, తమ లాభాల నుండి కేంద్ర ప్రభుత్వానికి సైతం ఆదాయ వనరులను అందిస్తున్న సంస్థలన్నింటినీ దివాలా తీయించి తమ అనుకూలురకు అప్పనంగా కట్టబెట్టడం విదితమే. ప్రపంచ ఆహార సూచికలో భారత్ వెనుకబడిపోయిన పేదల ఆకలి తీర్చేందుకు, బాలకార్మికుల, నిరుద్యోగ నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టినచర్యలు శూన్యం.




గ్రామీణప్రాంతాలలో ఎంతోకొంత ఉపాధి కలిగించేమహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేయడం, పెట్రోల్, డిజీల్ గ్యాస్ ధరలు, పెంచడం, నిత్యావసరాల సరుకులధరలను నియంత్రణలో ఉంచకుండా సామాన్యుల జేబులకు చిల్లులుపడే విధంగా కనీస అవసరాలపై కూడా జిఎస్టీమోడీ, లక్షలాది కోట్లరూపాయలు జిఎస్టీపేరిట ప్రభుత్వ ఆదాయం వచ్చినను ప్రజలకోసం ఖర్చు చేయకుండా కార్పొరేట్ వర్గాలకు పెట్టుబడి రూపేణా అందించడం ప్రజాస్వామ్య విరుద్ధం. పేద ప్రజలపై పన్నులు వేస్తూ వేలకోట్ల కొలది రూపాయలు ఎగ్గొట్టిన కార్పొరేట్ వర్గాలకు పన్నులు తగ్గించడం వివక్షాపూరిత వైఖరికి నిదర్శనం. నూతన చట్టాలపేరుతో ఉన్న చట్టాలనుమార్చి తమకు అనుకూలంగా ఉండే విధంగా రూపకల్పన చేసి పార్లమెంటులో చర్చించకుండా తమకున్న మందబలంతో అసమంజసంగా ఎన్నో చట్టాలను అమలు చేయడం జరిగింది. దేశ రక్షణ కోసం నిరంతరం శ్రమించే సైనికుల నియామకంలో కూడా శాశ్వత ప్రాతిపదికన నియమించే బదులు తాత్కాలిక ప్రాతిపదికన నియమించే విధంగా అగ్నివీర్ పథకాన్ని ప్రవేశపెట్టడం సామాన్యులు ప్రయాణించే ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేస్తూ, ధనికులు ప్రయాణించే వందేభారత్ వంటి రైళ్లను ప్రవేశపెట్టడం అసమానత్వ ప్రాతిపదికకు పునాది. ఇది రాజ్యాంగ విరుద్ధంకూడా. రాజ్యాంగబద్ధంగా ఏర్పడినటువంటి సంస్థలో కూడా ప్రభుత్వప్రమేయంతో రాజ్యాంగ విరుద్ధ కార్యక్రమాలు చేపట్టడం ఈ దశాబ్దకాలంలో సర్వసాధారణం. ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలను, ప్రజాప్రతినిధులను ప్రలోభపెట్టి కూల్చివేయడం, మతోన్మాదంతో మణిపూర్ మారణహోమం, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో అల్లర్లు, బుల్డోజర్ సంస్కృతితో ప్రజలను ఇక్కట్లపాలు చేయడంతో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రజాగ్రహానికి గురికావాల్సి వచ్చింది. ఆబ్ కీ బార్ 400 పార్ నినాదంతో లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగిన పాలక పార్టీ ప్రభుత్వ ఏర్పాటు అవసరమయ్యే 272 సీట్లను కూడా సాధించకుండా 241తోనే సరిపెట్టుకున్నది. ఇది ఘోరపరాజయమే. రెండు ప్రాంతీయ పార్టీల మిత్రుల సహాయంతో మేజిక్ ఫిగర్ దాటారు. ఈ అవకాశాన్ని గుణపాఠంగా తీసుకొని గతపరిపాలన విధానాన్ని సమీక్షించుకొని ఈ 3.0 పరిపాలనలో కార్పొరేట్ ఊడిగం చేయకుండా సామాన్యుల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రజాస్వామిక పాలన చేయాలి. మతాలన్నీ మాసిపోవును జ్ఞానం ఒక్కటే నిలిచి వెలుగును అని మహాకవి గురజాడ అన్నట్లు మతాన్ని విడనాడి మానవీయ విలువలతో సమానత్వ ప్రాతిపదికగా నిష్పక్షపాతంగా పరిపాలన చేయాలి. ఆయా రాష్ట్రాలకు సంబంధించి ఆర్థిక వనరులను, జిఎస్టీ వాటాలను వెంటవెంటనే చెల్లించి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందించి సమాఖ్యవిధానాన్ని పాటించాలి. వ్యవసాయ రంగంలో సంక్షోభంలో కూరుకొనిపోయి ఆత్మహత్యలతో సతమతమవుతుండగా సామాన్య ప్రజానీకం తీవ్ర ప్రభావం చూపే ఆహార ద్రవ్యోల్బణం ఆకాశాన్ని అంటుతుండటం ఆందోళనకరం. గత ఐదు సంవత్సరాల పరిపాలన 2.0లో వాగ్దానం చేసినట్లుగా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే విధానాలు చేపట్టాలి. నిరుద్యోగ నిర్మూలన గావించేందుకు 2014పాలన1.0లో చెప్పినట్లు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పనచేయాలి. అదేవిధంగా 50 రోజులు అవకాశం ఇస్తే పెట్రోల్‌ధరలు లీటరుకు రూ.50కే అందిస్తానని చెప్పినట్లు ఇకనైనా ప్రస్తుత ధర 110 రూపాయల నుండి తగ్గించే విధానాలు, గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాల్సిన అవసరం ఉంది. సామాన్యుడు సంపాదించే అధిక భాగంలో ఆరోగ్య ఖర్చులకే సరిపోతుంది. కార్పొరేట్ వైద్యం ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్నది. కల్తీ ఆహారంతోనే 56శాతం వ్యాధులు సంక్రమిస్తున్నాయని జాతీయ పోషకార సంస్థ అంచనా. కాబట్టి ప్రజలకు సమతుల ఆహా రంఅందచేసే బాధ్యత ప్రభుత్వాలదే. ఆహార ద్రవ్యోల్బణాన్ని తగ్గించి నాణ్యమైన ఆహార పదార్థాలు అందించేందుకు పాలకులు తక్షణ కర్తవ్యంగా భావించాలి. దేశ ప్రగతికి, అభివృద్ధికి అత్యంత కీలకమైన విద్యారంగాన్ని ప్రాధాన్యతరంగంగా గుర్తించి కొఠారి కమిషన్ సూచించినట్లు దేశ జీడీపిలో ఆరు శాతం నిధులు కేటాయించి, అంతరాలు లేని విద్యను అందించేందుకు కామన్ స్కూల్ విధానం ప్రవేశపెట్టాలి. ప్రజల ఆకాంక్షల ఆశయాల మేరకు పాలన ఉండాలి. ●

MN 5 PAGE-bzzz:MN 5 PAGE-bzzz 01/01/01 10:16 AM Page 1



# బాపట్ల నియోజకవర్గ ప్రజలకు మంచి పాలన అందించేందుకు కృషి చేస్తా

## మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా: ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, జూన్8, ప్రభాతవార్త: బాపట్ల నియోజకవర్గంలో తన గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో గత 20 సంవత్సరాలుగా అంటే నాల్గు పర్యాయాలు గా టిడిపి ఓడిపోతూ వస్తుందన్నారు. పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజలు గెలుపు అనే దాహంతో



ఎదురు చూస్తున్నారన్నారు. అదే సమయంలో పార్టీకి తోడుగా జనసేన, బిజేపి అందరూ కలిసిచిత్త శుద్ధితో పనిచేయడం వలననే ఇక్కడ తెలుగుదేశం పార్టీ విజయం సాధించిందని అంతేకాకుండా 27768 ఓట్ల మెజార్టీతో తనను శాసన సభ్యునిగా గెలిపించటం జరిగిందన్నారు. అందరి సహాకారంతో నియోజకవర్గంలో మంచి పాలన అందిస్తానన్నారు. బాపట్లలో టూరిజం అభివృద్ధితో పాటు, మున్సిపాలిటి నికూడ ప్రక్షాళన చేయడం జరుగుతందని ఆయనతెలిపారు. వీదిలైట్లు, మురుగుకాలువలు, దోమల బెడద, పారిశుద్యం వంటి అంశాలతో పాటు మున్సిపాలిటికి అదాయం ఎంత వస్తుంది ఏవిధంగా అదాయాన్ని పెంచుకోవచ్చు అనే అంశాలను పూర్తిగా పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ నెల 12 జరిగే సిఎం చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వస్తున్న మూడవ సారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం పూర్తి చేసుకువస్తున్న మోడీకి ఘనమైన స్వాగతం పలుకుతున్నామన్నారు.

## చంద్రబాబుకు పలువురి అభినందన



విజయవాడ, జూన్ 8, ప్రభాతవార్త :అసోసియేటెడ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్) ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సెల్ చైర్మన్ మరియు యాక్సిస్ ఎనర్జీ గ్రూప్ సిఎండి కటారు రవికుమార్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన శనివారం మర్యాదపూర్వకంగా చంద్రబాబు నాయుడును కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించినందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పరంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్ళేందుకు ప్రభుత్వంతో సన్నిహితంగా పనిచేయడంతో పాటు ప్రధాన పరిశ్రమల్లో అవకాశాలను అన్వేషించడానికి అసోచామ్ నిబద్ధతను వెల్లడించారు. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం గణనీయమైన పారిశ్రామికాభివృద్ధి, సామాజిక, ఆర్థిక వృద్ధిని సాధిస్తుందన్నారు. అసోచామ్ ఏపి తెలంగాణా స్టేట్ హెడ్ మచ్చా దినేష్‌బాబు, అసోచామ్ ఏపి స్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సెల్ రాష్ట్రంలో పారిశ్రామిక మరియు వివిధ రంగాల అభివృద్ధికి సాధ్యమైన అన్ని రకాల మద్దతునిస్తుందన్నారు.

## తిరుమలగిరికి పాదయాత్ర చేపట్టిన కొత్త వేమవరం "దేశం" కార్యకర్తలు.



వత్సవాయి జూన్ 8 ప్రభాతవార్త: ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలం, కొత్త వేమవరం గ్రామం నుండి తిరుమలగిరి గ్రామంలో వేంచేసియున్న వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం వరకు పాదయాత్రగా వారి మొక్కును తీర్చుకునేందుకు పాదయాత్రగా వస్తున్న వారినీ మార్గ మధ్యలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గారు కలుసుకొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ గెలుపు కోసం కృషిచేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరుగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలతోనే మా ప్రయాణం: మాజీ ఎమ్మెల్యే 'మొండితోక'

నందిగామ, జూన్ 8 ప్రభాతవార్త: నందిగామ ప్రజలతోనే ప్రయాణం అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. వైయస్సార్ పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు ఆయన విలేకరులతో మాట్లాడేతూ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర కొత్త కేర్పుర



ప్రభుత్వానికి నూతన శాసనసభ్యులకు తొలుత అభినందనలు తెలియజేస్తున్నానని డాక్టర్ మొండితోక అన్నారు. 2014 ఎన్నికల్లో ఓటమి తర్వాత ప్రజలు తరపున పోరాటం చేసామని 2019 ఎన్నికల్లో గెలిచిన నందిగామ నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు కృషి చేశామన్నారు. 2024 ఎన్నికల్లో మా వెంట ఉండి మాతో పోరాడి మా గెలుపు కోసం కృషి చేసి మాతో నడిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాం. 2019 లో నందిగామ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశాంతమైన వాతావరణంలో పరిపాలన అందించామన్నారు. మీరు తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత గత మూడు రోజుల నుంచి నందిగామ జరుగుతున్న దాడులను ఉన్మాద చర్యలుగా పేర్కొంటూ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా ధైర్యంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ చేస్తున్న దాడులను దౌర్జన్నాల ప్రజాస్వామ్యానికే పెనుముప్పుగా మారాయి అన్నారు. పోలీసు వ్యవస్థ జోక్యం చేసుకొని ప్రభుత్వ ఆస్తులను రక్షణ నిలవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక తెలియజేశారు.

## నాటు పడవల యాజమాన్యాలపై చర్యలు తీసుకోండి...



నందిగామ, జూన్ 8 ప్రభాతవార్త: ధనార్జనే ధ్యేయంగాగుడిమెట్ల తాడువాయి పడవ నిర్వాహకులు ప్రజలు ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని సమీప గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా సమీప గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఎటువంటి రక్షణ కవచం లేకుండా ఈ పడవ నడపడం వల్ల ఆ ప్రాంతంలో అధిక లోతు ఉండటం ఎక్కువ సుడిగుండాలు ఉండటం వల్ల గతంలో చాలా సార్లు నాటుపడవలు మునిగిన సందర్భాలు కోకొల్లలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని ఒక్కొక్కరు వద్ద వంద రూపాయల నుండి 200 రూపాయల వరకు అక్రమంగా వసూలు చేస్తునట్లు సమాచారం. సరైన ఫిట్నెస్ లేకుండా సరైన పత్రాలు లేవు కాబట్టి ప్రభుత్వం అనుమతించే పరిస్థితి లేదు కాబట్టి కనీసం ఇన్సూరెన్స్ కూడా లేకుండా గుడిమెట్ల తాడువాయి కృష్ణా నదిపై నడుపుతున్న పడవల యాజమాన్యాల పై మండల పోలీస్ అధికారులు దృష్టి సారించి ప్రజల ప్రానం చలగావటం మాడుతున్న నాటు పడవలను వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రజలు ప్రాణాలను కాపాడాలని వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అమరావతి వార్త



# జగన్ అండ్‌కో దోచుకున్న రూ.8లక్షల కోట్లను కక్కిస్తాం: ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జూన్8, ప్రభాతవార్త: ఒక్కఛాన్స్ అంటూ వచ్చి ఐదేండ్లలో 8లక్షల కోట్లరూపాయిలకు పైగా దోచేసిన వైకాపా దోపిడి మొత్తాన్ని తిరిగి కక్కిస్తామని మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం సహ అనేక రూపాలలో జగన్‌ముఠా ప్రజాధనాన్ని కొల్లగొట్టిందని అన్నారు. అందుకు సంబందించిన లెక్కలు తేల్చే పని కొత్త ప్రభుత్వం కొలువుతీరగానే





మొదలవుతుందని ప్రత్తిపాటి వివరించారు. నియోజకవర్గంలో అద్భుత విజయం సాధించిన ప్రత్తిపాటికి అభినందనలు తెలియచేయడానికి నియోజకవర్గ ప్రజలు పోటేత్తారు. 3పార్టీల నేతలు, కార్యకర్తలు ప్రత్తిపాటిని కలసి అభినందనలు తెలియచేశారు. ప్రత్తిపాటిని కలసిన వారిలో వినుకొండ మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లిఖార్జునరావు, మున్సిపల్ కమీషనర్ గోవిందరావు, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, ఎఈలు శ్రీనివాసరావు, జ్యోతి, నాదెండ్ల, యడ్లపాడు ఎస్ఐలు కలసి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ 8లక్షల దోపిడిపై ప్రతిపక్షంలో ఉండగానే పూర్తి వివరాలతో తెలుగుదేశం పార్టీ తరుపున చార్జిషీట్ విడుదల చేసామని గుర్తుచేశారు. జేబ్రాండ్ మద్యం కమీషన్ల రూపంలోనే లక్షకోట్లకు పైగా దండుకున్నట్లు అనుమానాలు ఉన్నాయని అన్నారు. దానికి సంబందించి నిగ్గుతేల్చే పని సిఐడి ద్వారా ఇప్పటికే ప్రారంభమైందన్నారు. దాని తరువాత రూ లక్షకోట్ల విలువైన అసైన్డ్ భూముల కుంభకోనం ఉందని, దానిలో వైకాపా నేతల నుంచి కొంతమంది సీనియర్ అధికారుల పాత్రపైనా విచారణలు తప్పవని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ బినామి సంస్థ ఇండోసోల్ కుంభకోణం, విద్యుత్ ఒప్పందాలు, టిడిఆర్ బాండ్లలో గోల్‌మాల్ ద్వారా కూడా వేలకోట్లు దోచేశారని ప్రత్తిపాటి ఆరోపించారు. విశాఖభూముల కుంభకోణం మరో 40 కోట్ల వరకు లెఖ్క తేలుతుందన్నారు. వీటిన్నింటిలో ప్రమేయం ఉన్న వైకాపా నాయకులు, అధికారులు తప్పక చర్యలు ఎదుర్కొనవలసి ఉంటుందని ప్రత్తిపాటి వివరించారు.

## 10న గజళ్ళ సంపుటాల ఆవిష్కరణ

గుంటూరు కల్చరల్, జూన్ 8, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (మహిళా విభాగం), రాజా వాసిరెడ్డి ఫౌండేషన్ సంయుక్తాధ్వర్యంలో సుప్రసిద్ధ గజల్ రచయిత్రి, ప్రపంచ రికార్డుల గ్రహీత, గజల్ కీ క్వీన్, గజల్ వాగ్గేయకారిణి రాజా వాసిరెడ్డి మల్లేశ్వరీ రచించిన గజళ్ళ సంపుటాల పుస్తకం ఆవిష్కకరణ సభ స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలోని అన్నమయ్య కళావేదికపై ఈనెల 10వ తేది సోమవారం సాయంత్రం 6.30గంటలకు నిర్వహిస్తారని కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ తూనుగుంట్ల రాధాబాయి, డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మి లు పేర్కొన్నారు. దేవస్థానం అధ్యక్షులు ధర్మజ్యోతి చిట్టిపోతు మస్తానయ్య, పుస్తకాల పరిచయం వి.లక్ష్మిభవాని, సభానంతరం గజల్ గానం సంగీత విద్వాంసురాలు పి.శాంతి నిర్మల చేస్తారని గజల్ ప్రియులు, సంగీతాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా డాక్టర్ రాధాబాయి, డాక్టర్ నాగరాజ్య లక్ష్మీ కోరారు.

## హిందూ ఫార్మసీలో అవగాహన సదస్సు

గుంటూరు విద్య, జూన్ 8, ప్రభాతవార్త : స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల్లో మనదేశంలోని బహుళజాతి ఔషధ సంస్థలు మరియు స్వదేశీ ఔషద రంగంలో నూతన వ్యవస్థాపకతలకు సంబంధించిన అంశంపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు. ఈ సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించి ముఖ్యఅతిధి ఎం.రవికుమార్, మోడ్యూల్ మేనేజర్, ఎస్‌బిఐ ఇన్సూరెన్స్ ను




ఆహ్వానించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన రవికుమార్ మాట్లాడుతూ ఫార్మసీ నిపుణులకు ఔషద తయారీ, భద్రపరచడం, పంపిణీ, పరిశోధనలు, కమ్యూనిటీ ఫార్మసీ లాంటి రంగాల్లో ఉపాధి అవకాశాలను, ఔషద రంగంలో నూతన పెట్టుబడులకు సంబంధించి ప్రభుత్వరంగ బ్యాంకులు అందిచే లోన్, ప్రోత్సాహకాల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ మధుసూదనరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మా డి.డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, ఎంటప్రేన్యూర్‌షిప్ సెల్ కోఆర్డినేటర్ సిహెచ్ ప్రసాదరావు, తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్యాంప్రసాద్‌కు పిహెచ్‌డి ప్రదానం



ఆచార్య నాగర్జున విశ్వవిద్యాలయం, జూన్ 8, ప్రభాతవార్త : ఆచార్య నాగర్జున విశ్వవిద్యాలయంలోని కామర్స్ అండ్ మెనేజ్‌మెంట్ స్టడిస్ విభాగం ఆధ్వర్యంలో పరిశోధన చేసి థీసీస్ సమర్పించినందుకకు సొంఘ శ్యామ్‌ప్రసాద్‌కు పిహెచ్‌డి డిగ్రీని ప్రధానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.కిరణ్మయి తెలిపారు. శ్యామ్‌ప్రసాద్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ట్రైబల్ ఉమన్ త్రూ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ఇన్ తెలంగాణా - ఏ స్పెషల్ రిఫరెన్స్‌టు సెలెక్టెడ్ డిస్ట్రిక్ట్స్ అనే అంశంపై పరిశోధన చేశారు. ఈయన పరిశోధనకు డాక్టర్ కె.శారదాదేవి పర్యవేక్షకులుగా వ్యవహరించారు.

# ప్రజలు ఇచ్చిన గెలుపును బాధ్యతగా తీసుకుంటాం

## పల్నాడు అభివృద్ధికి కృషిచేస్తా: ఎమ్మెల్యే జివి

నరసరావుపేట టౌన్, జూన్ 8 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా అభివృద్ధి వేగంగా చేస్తామని, జిల్లాలో 7గురు టిడిపి ఎమ్మెల్యేలను గెలిపించినప్రజల రుణం తీర్చుకొంటామని వినుకొండ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్లసమావేశంలో వారు మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ పార్టీకి ఇటువంటి విజయం రాలేదన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కలిపి రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో నూతన ప్రభుత్వం అందిస్తుందన్నారు. జిల్లాలో గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్ధలు ఎక్కడ



కనిపించకుండా రెండు నెలలో చేస్తామన్నారు. దేశ రాజకీయాల్లో సియం చంద్రబాబు కీలకపాత్ర పోషిస్తారని తెలిపారు. దేశంలో మచ్చలేని నాయకుడు ఆయన అన్నారు. టిడిపి గెలుపుకు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ సహకారం ఎంతో ఉందన్నారు. వైకాపా చేతకానీతనం వల్ల రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు పూర్తి కాలేదన్నారు. ప్రభుత్వ కార్యాలయాలను ప్రజా పరిపాలన వేదికలుగా మారుస్తామన్నారు. అమరావతి, పోలవరం వెంటనే పూర్తి చేసి, జిల్లాలో వరికపూడిసెల, గోదవరి జలాలను సాగర్ కాల్వలకు తీసుకుని వచ్చే ప్రాజెక్టులుపనులు వేగంగా పూర్తి చేస్తామన్నారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జివి ఆంజనేయులుతో పాటు పార్టీ నాయకులు గొట్టిపాటి జనార్దన్‌బాబు, రాపర్ల జగ్గారావు, దాసరి ఉదయ్‌శ్రీలు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరువ

గుంటూరు స్పోర్ట్స్, జూన్ 8, ప్రభాతవార్త : బాపట్ల జిల్లా పూసపాడు గ్రామంలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో ప్రముఖ వ్యాపారవేత్త సామాజిక సేవారత్న, ఆంధ్రరత్న అవార్డు గ్రహీత అయిన కొమ్మాలపాటి శ్రీనివాసరావు (కెఎస్ఆర్) అధ్యక్షతన పూసపాడు గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి మద్దుకూరి సాయికిరణ్ కి రూ.45000లు విలువ గల లాప్‌టాప్‌ను కొమ్మాలపాటి మిత్రబృందం పెద్ది సాంబశివరావు, మోపర్తి సాంబశివరావు, కెఎస్ఆర్ సహాకారంతో, జాస్తి చంద్రశేఖర్ రాష్ట్రపతి అవార్డు



గ్రహీత మద్దినేని సుధాకర్ పొట్టిమూర్తి సహదేవ్ మిత్రులతో డొనేట్ చేయడం జరిగింది. కార్యక్రమంలో కొమ్మాలపాటి మాట్లాడుతూ విద్యతోనే ఉన్నత శిఖరాలు అందుకోవచ్చని ప్రతిఒక్కరూ కష్టపడి చదువుకొని సరస్వతీ దేవిని సాధిస్తే మీ ఇంటలక్ష్మిదేవి తాండవిస్తుందనా న్నరు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత ప్రొఫెసర్ మద్దినేని సుధాకర్ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడానికి ఎంతోమంది దాతలు చేయూతను అందిస్తున్నారన్నారు. జాస్తి చంద్రశేఖర్, మోపర్తి సాంబశివరావు, వై.రమణబాబు, పొట్టి మూర్తి సహదేవ్ లు మాట్లాడుతూ కష్టపడి చదువుకుంటే ఉన్నత శిఖరాలు అందుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెమిడిపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రెసిడెంట్ బోదావుల బలరాం, కొమ్మాలపాటి సుభాష్, పూసపాడు గ్రామ ఎక్స్ ప్రెసిడెంట్ ఘంటా బాబు, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు యార్లగడ్డ రామకృష్ణ, కరణం పూర్ణబ్రదర్స్, పిడికిటి శ్రీనివాస్, కరణం రమేష్, మండవ సహదేవరావు, గ్రామపెద్దలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ విద్యాసేవలు ఎనలేనివి

గుంటూరు విద్య, జూన్ 8, ప్రభాతవార్త : అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో ఏఎస్ రామకృష్ణ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా విశేషమైన విద్యాసేవలను విద్యారంగానికి అందించారని, ఆయన సేవలు ఎనలేనివని రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించి నూతన ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాజీ ఉపాధ్యాయ ఎమెమ్మెల్సీ డాక్టర్ ఏ.ఎస్.రామకృష్ణకి శుభాకాంక్షలు అందజేశారు. దుశ్శాలువా కప్పి



, పుష్పగుచ్చాలను అందించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు విజయపాల్, పార్ధసారథి, భానుమూర్తి, రాజు, పి.సాయి విశ్వనాథ్ నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కు తీర్చుకున్న పలు గ్రామాల కార్యకర్తలు

వత్సవాయి జూన్ 8 ప్రభాతవార్త: టిడిపి, జనసేన, బిజెపి కూటమి విజయం సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలోని పలు గ్రామాలు గండ్రాయి, ఇదుగుపల్లి, గోగినేనిపాలెం, అనిగండ్ల పాడు, లింగగూడెం, గ్రామల నుండి తిరుమలగిరి గ్రామలో వేంచేసియున్న వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వరకు పాదయాత్ర చేసి వారి



మొక్కును తీర్చుకున్నారు. వారిని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గారు కలుసుకొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ గెలుపు కోసం కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## లోకేష్‌ను కలిసిన ఫైజాన్ తెలుగు యువనేతలు

ఎ కొండూరు, జూన్ 8, ప్రభాతవార్త :తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ బాబును ఉండవల్లి నివాసంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఫైజాన్, ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగు యువత



కార్యదర్శి ఎస్ఎం సల్మాన్, ముస్లీం మైనార్టీల మతగురువు ఎస్ఎం యజ్దాని మర్యాద పూర్వకంగా కలుసుకుని మంగళగిరి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుపు పొందడం పట్ల వీరు అభినందించారు.

## మండలంలో టిడిపి ఆధిక్యత...

వత్సవాయి జూన్ 8 ప్రభాతవార్త: వత్సవాయి మండలంలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో అత్యంత హోరాహోరీగా ఎన్నిక జరిగినప్పటికి తెలుగుదేశం పార్టీ తమ ఆధిక్యతను కనపరిచింది. మండలంలో 26 గ్రామాలు ఉండగా ఇందులో మెజార్టీ గ్రామాలైన 19 గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ మెజార్టీలు సంసాదించగా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 7 గ్రామాల్లో తమ ఆధిక్యతను కనబరిచింది. తెలుగుదేశం పార్టీ మక్కపేట గ్రామంలో 276, గోపినేనిపాలెంలో 186, మంగొల్లు లో 324, దేచుపాలెంలో 133, పెద మోదుగుపల్లిలో 3, ఇందుకుపల్లిలో 222, కన్నేవీడు 111, సింగవరం 15, వేమవరం 13, అలూరుపాడు 102, లింగాల 326, గంగవల్లి 37, పెంటేలవారి గూడెం 48, పోలంపల్లి 67, వత్సవాయి 73, వేముల నర్వ 36, మాచినేని పాలెం 42, తాళ్లూరు 20, రామచంద్రాపురం 14 ఓట్లు ఆధిక్యత సాధించింది.


## వైసీపీ కార్యకర్తలు ధైర్యంగా ఉండండి...ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక

నందిగామ జూన్ 8 ప్రభాతవార్త: నందిగమాలో తెలుగుదేశం పార్టీ చేస్తున్న విధ్వంసాలు అరాచకాలను చూసి నందిగామ ప్రజలకు కనువిప్పు కలగాలని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పేర్కొన్నారు. పట్టణ పరిధిలో గల ఎమ్మెల్సీ కార్యాలయం నందు ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ విలేకరుల సమావేశం శనివారం నిర్వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ చెందిన కార్యకర్తల అభిమానులు ప్రజలు అధైర్య పడవద్దని అన్నారు.

# బదిలీలకు వేళాయె!

### అవినీతి అధికారులకు అనివార్యం!? ఏళ్ల తరబడి పాతుకుపోయిన వారికి స్థాన చలనం

కారంపూడి, జూన్ 8 ప్రభాతవార్త: ఏళ్ల తరబడి వేచి చూస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు కూటమి సర్కారు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 12న అధికారికంగా ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రమాణ స్వీకారం అయిన వెంటనే ప్రభుత్వ యంత్రాంగంలో ప్రక్షాళన చేసి ఏళ్ల తరబడి పాతుకుపోయిన అధికారులకు స్థాన చలనం అనివార్యమని తెలుస్తుంది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చేసిన అవినీతి, అక్రమాలను పార్టీ నేతలు ప్రభుత్వ కార్యాలయాల్లో పూర్తిస్థాయిలో వివరాలు సేకరించాలని తెలిపినట్లు తెలుస్తుంది. కూటమి ప్రభుత్వం కీలకమైన విధాన నిర్ణయానికి రంగం సిద్ధం చేసింది. ఇప్పటికే సార్వత్రిక ఎన్నికలు ముగిసి ఫలితాలు కూడా వెల్లడి కావడంతో ఆ



శాఖల్లోని ఉద్యోగుల సమగ్ర వివరాలతో సాధారణ బదిలీలకు అవకాశం ఉన్న ఉద్యోగులు ఆయా శాఖల ఉన్నతాధికారులను కోరుతున్నారు. పంచాయతీరాజ్, వ్యవసాయ, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ జలవనరుల శాఖల్లో ఏళ్ల తరబడి ఒకేచోట పాతుకు పోయిన అధికారులను బదిలీచేయడమే కాక అవినీతి మరకలు అంటిన అధికారులకు తప్పనిసరిగా స్థాన చలనం కలిగించేలా కూటమి నేతలు నిర్ణయం తీసుకోనున్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పైరవీలు నిబంధనలు పక్కనపెట్టి అడ్డగోలుగా విధులు నిర్వహించిన అధికారులకు ప్రాధాన్యత లేని ప్రాంతాలకు బదిలీచేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లపై కూటమి ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. దూర ప్రాంతాల నుండి వచ్చే ఉపాధ్యాయులు సొంత ప్రాంతాల్లోనే ఉండేవిధంగా చూసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఎన్నికల విధుల్లో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గత నాలుగు నెలల క్రితం మండలం విడిచి దూర ప్రాంతానికి వెళ్లిన తహాశీల్దారును ఎన్నికల కోడ్ ముగియడంతో తిరిగి సొంత మండలానికి చేరుకోనున్నారు. ప్రమాణ స్వీకారం ముగిసిన వెంటనే ప్రభుత్వ శాఖల్లో ప్రక్షాళన కూటమి ప్రభుత్వం చేయనుంది.

## నారా లోకేష్‌ను కలిసిన కపలవాయి విజయకుమార్



నరసరావుపేట, జూన్ 8 ప్రభాతవార్త : పట్టణానికి చెందిన రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయకుమార్‌శనివారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసారు. నరసరావుపేట నియోజకవర్గంలో టిడిపి విజయం సాధించిన సందర్భంగా ఆయనను కలవటం జరిగిందని విజయకుమార్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమాలతో పాటుపోలింగ్ సమయంలో వివిధ సామాజిక వర్గాలు ఏ విధంగా ఓటింగ్ తెలుగుదేశానికి వేసారో వివరించారు. అత్యధిక మెజార్టీతో పార్టీ గెలుపు,ఎమ్మెల్యేగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు విజయం తదితర అంశాలు కపలవాయి విజయకుమార్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌కు తెలియచేసారు. ఘనంగా నారా లోకేష్‌ను వారు సత్కారించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తదితర లు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట, జూన్ 8 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును శుక్రవారం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసారు. నరసరావుపేట నియోజకవర్గంలో టిడిపి గెలుపుకు అన్ని వర్గాల ప్రజలు ఏవిధంగా సహకారం అందించారో సియంకు డాక్టర్ అరవిందబాబు తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలో పోలింగ్ సందర్భంగా ఓటు వేసుకున్న వివిధ సంఘటనలు ఆయన వారి దృష్టికి తీసుకుని వెళ్లారు. రికార్డు మెజార్టీని టిడిపికి అందించారని తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలో 20సంవత్సరాల తర్వాత టిడిపి విజయం లభించిందన్నారు. వైకాపా చేసిన దౌర్జన్యాలు, అవినీతి పై ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా తమ ఓటుతో ప్రజలు స్పందించారని పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటను అవినీతి రహితంగా అభివృద్ధి చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వసహకారం, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులను కోరుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సియంకు పూలబోకే, శాలువతో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఘనంగా సత్కారించారు.



### ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబుకు సత్కారం

నరసరావుపేట, జూన్ 8 ప్రభాతవార్త : నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబును శుక్రవారం పలు అసోసియేషన్, స్వచ్ఛందసంస్థల నాయకులు కలిసి సత్కారించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా నరసరావుపేట తాలూకా యూనిట్ అధ్యక్షులు ఎం రామకృష్ణ, కార్యదర్శి ఆనందనాథ్, కోశాధికారి సిహెచ్ కోటిరెడ్డితో పాటు కార్యవర్గ సభ్యులు డివిడి ప్రసాద్, రవికుమార్, శ్రీనివాస్, శ్యామలలు ఉన్నారు. పూలమాలలు, శాలువతో ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబును సత్కారించి వారు శుభకాంక్షలు తెలిపారు.

**ఏపి ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో....**

సార్వత్రిక ఎన్నికలలో నరసరావుపేట ఎమ్మెల్యేగా రికార్డు మెజార్టీతో విజయం సాధించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుకుఏపి ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ శుభకాంక్షలు తెలిపింది. యూనియన్ సెక్రటరీ యం శ్రీకాంత్, కె ప్రవీణ్, ఎస్ వెంకట్, యస్ ప్రసన్నకుమార్, ట్రెజరర్ యస్ గిరిబాబు, అడిషనల్ సెక్రటరీ టి శివ నారాయణ, షేక్ అబూబర్, షేక్ కరీముల్లా, గంగాధరరావు, షేక్ రఫీ, యూనిస్, పి వెంకట రాయుడు, శివసాయి, శ్రీనివాసరెడ్డిలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబునుయూనియన్ తరుపున మెమొంట్, శాలువతో సత్కారించారు.

## టిడిపి కార్యకర్త సాయిబాబును పరామర్శించిన ప్రత్తిపాటి



చిలకలూరిపేట,జూన్8,ప్రభాతవార్త: 8వ వార్డుకు చెందిన టిడిపి సీనియర్‌నాయకుడు కురవేటి సాయిబాబు అనారోగ్యంతో పట్టణంలోని కొమ్మినేని నర్సింగ్‌హోంలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆసుపత్రికి వెళ్లి సాయిబాబును పరామర్శించి ధైర్యం చెప్పారు. డాక్టర్ శంకరరావును అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రత్తిపాటితో పాటు పట్టణ పార్టీ అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## టిడిపి కార్యకర్త పోతురాజుకు ఘననివాళి

నాదెండ్ల,జూన్8,ప్రభాతవార్త: మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు జంపని వెంకటరత్నం, సుబ్బారావుల తండ్రి జంపని పోతురాజు వర్థంతి కార్యక్రమాన్ని శనివారం వారి నివాసంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రత్తిపాటి సతీమణి వెంకటకుమారి పాల్గొని పోతురాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.



## సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందించిన పట్టణ సిఐ రమేష్

చిలకలూరిపేట,జూన్8,ప్రభాతవార్త: పట్టణ పరిధిలో ఇటీవల కాలంలో 6గురు తమ సెల్‌ఫోన్లను వివిధ ప్రాంతాలలో పోగొట్టుకున్నారు. వీటిపై పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనిని



అనుసరించి పట్టణ సిఐ పి రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఆ 6 సెల్‌ఫోన్లను రికవరీ చేసారు. వాటిని శనివారం పట్టణ పోలీస్‌స్టేషన్ లో సిఐ రమేష్ బాధితులకు అందచేశారు. తిరిగిలభించిన తాము పోగొట్టుకున్న సెల్ ఫోన్లను తమకు అందించినందుకు పట్టణ సిఐకు ధన్యవాదాలు తెలిపారు.

## నాదెండ్ల మనోహర్‌కు జనసేన అభినందన

చిలకలూరిపేట,జూన్8,ప్రభాతవార్త: జనసేన పార్టీ పోటీచేసిన 21స్థానాలకు గాను 21 గెలిచిన దానిలో పవన్‌కళ్యాణ్‌తో పాటు నాదెండ్ల మనోహర్ కృషి ఎంతో ఉందని చిలకలూరిపేట నియోజకవర్గ



జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్ అన్నారు. జనసేన పార్టీని రాష్ట్ర స్థాయిలో గత 5సంవత్సరాలుగా తన భుజస్కందాలపై వేసుకొని పార్టీని నడిపించినటువంటి నాయకుడు మనోహర్ అని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి అండుబాటులో ఉంటూ పార్టీని బలోపేతం చేసేదానిలో మనోహర్ కృషి ఎనలేనిదని అన్నారు. శనివారం తెనాలి శాసనసభ్యుడిగా అత్యధిక మెజారిటీతో గెలిచిన నాదెండ్ల మనోహర్‌ను పార్టీ నాయకులతో కలిసి తోట రాజారమేష్ సత్కరించి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంలో ఎన్‌డిఏ కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు గెలుపుకు కృషిచేసిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలందరిని అభినందించారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## ఆదర్శమూర్తి రామోజీరావు: జీ.వీ

వినుకొండ,జూన్8,ప్రభాతవార్త: పాత్రికేయ విలువలకు ప్రామాణికంగా,రాయని పెదబాలశిక్షగా నిలిచిన మహోన్నత శిఖరం రామోజీరావు ఆకస్మిక మృతి తీవ్ర దిగ్భ్రాంతి,విషాదానికి గురి చేసిందని తెలుగుదేశం పార్టీ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు సంతాపం వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్ రామోజీఫిల్స్ సిటిలో రామోజీరావు పార్థివదేహాన్ని జీ.వీ ఆంజనేయులు సందర్శించి ఘన నివాళులర్పించారు. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. కుటుంబసభ్యులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు..

వినుకొండ,జూన్8,ప్రభాతవార్త: పత్రికాధిపతి చెరుకూరి రామోజీరావు మృతి ఉభయ తెలుగు రాష్ట్రాలకు తీరని లోటని మీడియా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, మేధావులు అభివర్ణించారు. రామోజీరావు అకాల మరణానిన్ని చింతిస్తూ వినుకొండ మీడియా ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# 'పిన్నెల్లి' జైత్రయాత్రకు ఫుల్‌స్టాప్!

## మాచర్ల నియోజకవర్గంలో బ్రహ్మారెడ్డికి లభించిన భారీ మెజారిటీ

మాచర్ల, జూన్ 8 ప్రభాతవార్తః పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జైత్రయాత్రకు ఫుల్‌స్టాప్ పడింది.. రెండు దశాబ్దాల పాటు మాచర్లలో తిరిగిలేని నేతగా నిలిచిన పిన్నెల్లికి ఈ ఎన్నికల్లో చుక్కెదురైంది.. వరుసగా నాలుగుసార్లు పిన్నెల్లికి విజయాన్ని కట్టబెట్టిన మాచర్ల నియోజకవర్గ ప్రజలు ఈ సారి బ్రహ్మారెడ్డి వైపు మొగ్గు చూపారు.. 33318 ఓట్ల భారీ మెజార్టీని కట్టబెట్టారు.. నియోజకవర్గ చరిత్రలో ఇంతకు ముందెన్నడూ ఇంతటి మెజార్టీ ఏ పార్టీ నేతకూ దక్కలేదు.. ప్రతి మండలంలోనూ బ్రహ్మారెడ్డి మెజార్టీ సాధించారు.. వైసీపీ కంచుకోటలను బద్ధలు కొట్టి సరికొత్త చరిత్ర సృష్టించారు బ్రహ్మారెడ్డి

**వైసీపీ కంచుకోటలను బద్ధలు కొట్టిన బ్రహ్మారెడ్డి**

మాచర్ల నియోజకవర్గంలో రెంటచింతల, వెల్దుర్తి, మాచర్ల మండలాలు వైసీపీకి కంచుకోటగా ఉన్నాయి. ప్రతి సార్వత్రిక ఎన్నికలోనూ పిన్నెల్లికి మెజార్టీని సమకూర్చేవి. ఈ సారి ఆ కంచుకోటలను బ్రహ్మారెడ్డి బద్ధలు కొట్టారు. కూటమి నేతలు అహర్నిశలు శ్రమించి బ్రహ్మారెడ్డికి మెజార్టీని అందించారు. పోలింగ్ సమయంలో వైసీపీ దాడులకు ఎదురొడ్డి పోరాడి ఓట్లు సమకూర్చడంలో సఫలీకృతులయ్యారు. రెంటచింతల మండలంలో 1457 ఓట్ల మెజార్టీ సాధించారు బ్రహ్మారెడ్డి. వెల్దుర్తి మండలం విషయానికొస్తే అభ్యర్థులిరువురూ ఈ మండలానికి చెందిన వారే. రామకృష్ణారెడ్డిది కండ్లకుంట కాగా బ్రహ్మారెడ్డిది మండల కేంద్రమైన వెల్దుర్తి. ఈ మండలం పిన్నెల్లికి పెట్టని కోటగా ఉంది. ఈ సారి ఈ మండలంలోనూ బ్రహ్మారెడ్డి 1524 ఓట్ల ఆధిక్యత సాధించారు. మరో కంచుకోటగా ఉన్న మాచర్ల మండలంలో సైతం సైకిల్ హవా సాగింది. ఈ మండలంలో ఏ అభ్యర్థి అయితే మెజార్టీ సాధిస్తారో వారిదే గెలుపుగా నడిచింది. ఇప్పటి వరకు పిన్నెల్లికి తోడుగా ఉన్న ఈ మండలం కూడా ఈ సారి బ్రహ్మారెడ్డి వైపు మొగ్గింది. ఈ మండలంలో బ్రహ్మారెడ్డి 4462 ఓట్ల మెజార్టీ సాధించారు. ఇకపోతే దుర్గి మండలంలో 1255, కారంపూడిలో 6544 , మాచర్ల పట్టణంలో అత్యధికంగా 12495 ఓట్ల అత్యధిక మెజార్టీని బ్రహ్మారెడ్డి సాధించారు.

**బ్రహ్మారెడ్డికి మంత్రి పదవి దక్కేనా..?**

పల్నాడు జిల్లాలో బ్రహ్మారెడ్డి భారీ మెజార్టీ సాధించడం ఒక విశేషమైతే రెడ్డి సామాజికవర్గానికి చెందిన ఏకైక వ్యక్తి కావడం అదనపు అర్హత. ఒకే కుటుంబంలో గతంలో తండ్రి నాగిరెడ్డి, తల్లి దుర్గాంభ, ప్రస్తుతం తనయుడు బ్రహ్మారెడ్డి ఎమ్మెల్యేలుగా గెలవడం సరికొత్త రికార్డు. నియోజకవర్గ ప్రజలు పల్నాడు జిల్లా నుంచి బ్రహ్మారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరుకుంటున్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ తరుపున పిన్నెల్లి గెలిచుండి ఆ పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే మాచర్ల నియోజకవర్గం తరుపున పల్నాడు జిల్లాలో మంత్రి పదవి దక్కుండేది. వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలవడం, ప్రభుత్వ విప్‌గా, జిల్లా అధ్యక్షునిగా పనిచేయడం, అనుభవంకు తగ్గట్టుగా పీఆర్కే మంత్రి పదవిలో



మొదటి వరుసలో ఉండేవారు. సాక్ష్యాత్తు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో పీఆర్కేను ఈ ఎన్నికల్లో గెలిపిస్తే కేబినేట్‌లో మంత్రి పదవితోపాటు ఉన్నతస్థితికి తీసుకెళ్తానని హామీ కూడా ఇచ్చారు. కానీ ఆ పార్టీ అధికారంలోకి రాకపోవడం, పిన్నెల్లి ఓటమి పాలవడం జరిగింది. ఆ స్థానంలో కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి గెలవడం, ఆయన కుటుంబానికి ఉన్న సీనియార్టీ, పార్టీలో మంచి పేరుండడం బ్రహ్మారెడ్డికి కలిసొచ్చే అంశం. గత మూడేళ్లుగా మాచర్ల నియోజకవర్గంలో బ్రహ్మారెడ్డి ఇన్‌చార్జి హోదాలో అడుగు పెట్టగానే వైసీపీ నుంచి అనేక ఆటంకాలు ఎదురైనప్పటికీ మొక్కవోని దీక్షతో ఎదురొడ్డి పోరాడారు జూలకంటి. ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టి నియోజకవర్గానికి భారీస్థాయిలో అభిమానులతో అడుగు పెట్టడంతో వైసీపీ కేడర్‌కు వణుకు మొదలైంది. దాంతో ఎలాగైనా అడ్డుకట్ట వేయాలని వెల్దుర్తి మండలం గుండ్లపాడులో టీడీపీ నేత తోట చంద్రయ్యను అదే గ్రామానికి చెందిన చింతా శివరామయ్య, ఆయన తనయుడు ఆదినారాయణలు గ్రామం నడిబొడ్డున ప్రజలంతా చూస్తుండగానే చంద్రయ్య గొంతు కోసం హత్య చేశారు. ఆ సంఘటనలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించి స్వయంగా ఆ గ్రామానికి వచ్చి చంద్రయ్య పాడె మోసి భౌతికకాయానికి నివాళులర్పించి ఆ కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. టీడీపీ కేడర్‌లో ధైర్యం నింపారు. ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం మాచర్లలో నిర్వహిస్తుండగా వైసీపీ కేడర్ అడ్డుతగిలి కార్యక్రమం నిలిపివేసి పట్టణం నుంచి పోలీసుల ద్వారా పంపేశారు. తదుపరి పట్టణంపై విరుచుకుపడి టీడీపీ కార్యాలయం, టీడీపీ కార్యకర్తలు, నాయకుల గృహాలు, కార్లు ధ్వంసం చేసి బ్రహ్మారెడ్డిపై, అతని అనుచరులపై 307 కేసులు పెట్టించిన సంఘటనలు కూడా జరిగాయి. అయినప్పటికీ జూలకంటి పోరాటం ఆపలేదు. దీంతో పార్టీ జాతీయ అధినేత చంద్రబాబునాయుడు మాచర్ల నియోజకవర్గంలో జరిగిన సంఘటనలను, జూలకంటి ధైర్య సాహసాలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేయడంతో జూలకంటికి రాష్ట్రస్థాయి మంచి గుర్తింపు లభించింది. తదుపరి సార్వత్రిక ఎన్నికల్లో మాచర్ల నియోజకవర్గం తరుపున జూలకంటి ముందెన్నడూ రాని భారీ మెజార్టీని సాధించారు. దీంతో బ్రహ్మారెడ్డి గెలుపు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. పల్నాడు జిల్లాలోని మాచర్ల నియోజకవర్గ ప్రజలు చిరకాల కోరిక మంత్రి పదవి దక్కితే అభివృద్ధి చెందుతుందని కోరుకుంటున్నారు.

## మెరిట్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు బ్యాగులు పంపిణీ

గుంటూరు విద్య,జూన్ 8,ప్రభాతవార్త : నగరంలోని వివిధ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు నోటుపుస్తకాలు స్కూల్ బ్యాగులు బిసి ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ ఆత్మీయ సమావేశంలో జాతీయ బిసి బహుజన ఫ్రంట్ మహిళ ఉపాధ్యక్షురాలు వెంపాటి విజయలక్ష్మీ అధ్యక్షతన పంపిణీ చేశారు.మెరిట్ స్టూడెంట్స్‌ని మరింత ఉత్సాహంగా ప్రోత్సహించే దానిలో భాగంగా నోట్ పుస్తకాలు



బ్యాగులు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఉన్నతస్థాయికి వెళ్ళడానికి కావలసిన బుక్స్ బ్యాగులు అందించి ప్రోత్సహించడం విద్యాపరంగా ఎంతో అవసరమన్నారు .కార్యక్రమంలో విసికె పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కైలా జయసుధ,జాతీయ బిసి బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు,రజక జన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు,చిరు వీధి వ్యాపారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తన్నీరు సాంబయ్య,బిఎస్‌పి రాష్ట్ర నాయకురాలు మణికుమారి మాల ఐక్య సేవా సమితి అధ్యక్షులు బండ్లమూడి స్టాలిన్,చార్వాక యువజన సంఘం అధ్యక్షులు చిన్నం డేవిడ్ విలియమ్స్,బిసి సెల్ అధికార ప్రతినిధి గంజి రాఘవేంద్రరావు,దోభీఘాట్ జాతీయ అధ్యక్షులు అన్నవరపు నాగ మల్లేశ్వరరావు,ఇతర అనేక మంది ప్రజాసంఘాల దళిత సంఘాల వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రముఖులు పాల్గొన్నారు.

## దండకారణ్యంలో మారణహోమాన్ని ఆపేయాలి

గుంటూరు కల్చరల్,జూన్ 8,ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం చత్తీస్‌ఘడ్ ప్రభుత్వం సంయుక్తంగా ఈ ఏడాది మొదటి నుండే ఒకవైపు శాంతి చర్చలు అంటూనే మరోవైపు ఆదివాసులను శవాలుగా మారుస్తూ గుర్తించడానికి వీల్లేని విధంగా చిత్రహింసలతో హత్యచేస్తున్న వైనాన్ని ప్రజలు ప్రజాస్వామికవాదులు ముక్తకంఠంతో ఖండిస్తూ ఏకతాటిపై మద్దతు ప్రకటించి ప్రభుత్వ వ్యతిరేకంగా



ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పౌరహక్కుల సంఘం తెలంగాణా అధ్యక్షుడు సోగడం లక్ష్మణ పేర్కొన్నారు.స్థానిక బ్రాడీపేట సిపిఎం కార్యాలయ సమావేశ మందిరంలో సివిల్ లిబర్టీస్ కౌన్సిల్ (సిఎల్‌సి) ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో "దండకారణ్యంలో మారని కాండ,ఆపరేషన్,కారొ ్పరేట్ హిందూత్వ ఫాసిజం" అంశంపై సదస్సు నిర్వహించారు .ముఖ్యవక్తగా పాల్గొన్న లక్ష్మణ మాట్లాడుతూ ఆదివాసి కమ్లి కన్నతల్లి కూడా తన బిడ్డ శవాన్ని గుర్తించేలేనంతగా పోలీసులు వందలాది మందిని హింసించి శవాలుగా మార్చడం పోలీసుల అమానవీయ క్రూరత్వానికి అద్దం పడుతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు.సామ్రాజ్యవాదుల కార్పొరేట్ల పెట్టుబడుల కోసమే ఆదివాసి ప్రాంతాలను సాయుధ సరిహద్దు భద్రత దళాలతో నింపేసి సరిహద్దు సైనిక ప్రాంతాలుగా మార్చేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు.2023లో చత్తీస్‌ఘడ్‌లో పోలీస్ ఎన్‌కౌంటర్‌లో 22మంది మావోయిస్టులు చనిపోతే ఈ ఏడాది నాలుగు నెలల కాలంలోనే 115మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో కాల్చి చంపారని 400మందిని అరెస్టు చేసి జైలుకు పంపామని రాష్ట్ర పోలీసు అధికారులు పేర్కొన్నారన్నారు.పౌరహక్కుల సంఘం తెలంగాణ కార్యదర్శి ఎన్.నారాయణ మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి 1న బీజాపూర్ జిల్లా గంగలూరు మగ్గం గ్రామంలో జరిపిన పోలీసుల విచక్షణా రహితంగా కాల్పులు జరపగా 6నెలల పసిపాప చనిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.సిఎల్సి ఏపి ప్రధాన కార్యదర్శి చిలకా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆపరేషన్ కంగారును వెంటనే నిలిపివేయాలని,చత్తీస్‌ఘడ్ ఆదివాసీల హత్యాకాండపై మావోయిస్తుల బూటకపు ఎన్‌కౌంటర్‌పై సుప్రీంకోర్టు జడ్జి చే న్యాయవిచారణ జరపాలని పేసా చట్టాన్ని,రాజ్యాంగంలోని ఐదు,ఆరు షెడ్యూల్‌ను అమలుచేయాలని,శాంతి చర్చలకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తూ శాంతి చర్చలు కొనసాగించాలని సాయుధ మిలిటరీ క్యాంపులు అన్నింటిని ఎత్తివేయాలని,చత్తీస్‌ఘడ్ ప్రాంతంలో హక్కుల సంఘాలకు,ప్రజా సంఘాలకు,ప్రజాస్వామ్య వాదులకు నిర్ధారణ చేయడానికి అవకాశం కల్పించాలని తీర్మానాల డిమాండ్స్‌ను ఆమోదించారు.కార్యక్రమానికి చిట్టిబాబు అధ్యక్షత వహించగా విప్లవ రచయిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు అరసవల్లి,ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్‌వలి,పలు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రకటన పట్ల 'అవగాహన' హర్షం

గుంటూరు కల్చరల్,జూన్ 8,ప్రభాతవార్త : గత ప్రభుత్వ దుర్మార్గ పాలన వలన ప్రజలందరూ తమకు అనుకూలంగా తీర్పు నిచ్చారని,ఆ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకోలేదని అలా కాకుండా గెలిచిన ప్రజాప్రతినిధులందరూ తనతో సహా "స్టేట్ ఫస్ట్" నినాదంతో పనిచేస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత ప్రకటించడం పట్ల అవగాహన సంస్థ హర్షం ప్రకటిస్తుంది.వ్యవస్థలకు అతీతంగా ఎవరు వ్యవహరించినా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని,జగన్ విషయంలో అదే జరిగిందని ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలని ప్రజాప్రతినిధులకు గుర్తుచేయడం,దిశానిర్దేశం చేయడం నూతన పాలనపై ప్రజల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.రాష్ట్రంలో బ్యూరోక్రాట్ల పాలన ఉండదని ఇకనుండి అన్ని విషయాలు నేనే వింటానని ఇకనుండి మారిన చంద్రబాబుని చూస్తారని చంద్రబాబు ప్రకటించడం గొప్ప విషయమని అన్నారు.

## ప్రజా తీర్పును గౌరవించి స్వాగతిస్తున్నాం: మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట, జూన్ 8 ప్రభాతవార్త : ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి స్వాగతిస్తున్నం, నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ చదలవాడఅరవిందబాబుకు అభినందనలు అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం స్దానిక పార్టీ కార్యాలయంలో జరిగినవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు, జనసేన ఆధినేత పవన్ కళ్యాణ్‌కు శుభకాంక్షలు తెలుపుతూప్రజల సంక్షేమం, అభివృద్ధి, హామీలు అమలు చేయాలని డాక్టర్ గోపిరెడ్డి కోరారు. తనకు నియోజకవర్గంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా అవకాశంఇచ్చిన ప్రజలకు కృతఘ్నతలు తెలిపారు. ఎన్నికలలో పార్టీ కోసం, వ్యక్తిగతంగా తన కోసం శ్రమించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎప్పుడూరుణపడి ఉంటామన్నారు. అల్లర్లకు ఏ రాజకీయ పార్టీ దిగవద్దన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని, వైకాపా పార్టీ శ్రేణులతో పాటుఅధికార పార్టీ వారు సంయమనం పాటించాలని కోరారు. నియోజకవర్గంలో వైకాపా వారిపై జరిగిన దాడులకు సంబంధించి వివరాలు ఎస్‌పిమల్లికా గార్గ్‌కు అందిచామని, అన్నీ గ్రామాల్లో శాంతి కమిటీలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసామన్నారు. గెలిచిన, ఓడినా తాను ప్రజల కోసంఉంటానని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. వైకాపా శ్రేణులు ధైర్యంగా ఉండాలని సమస్యలపై పోరాటం చేసి ప్రజలలోఉండాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## నియోజకవర్గంలో ఎమ్మెల్యే అరవిందబాబు పర్యటన



నరసరావుపేట, జూన్ 8 ప్రభాతవార్త : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు శనివారం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. రొంపిచర్ల మండలంతో పాటు పట్టణంలో నిర్వహించిన అనేక కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు పేదలకు ఇకపై ప్రతి రోజు పండుగ అన్నారు. తనను ఆదరించి విజయం అందించిన రొంపిచర్ల మండలంలోని ప్రజలకు ధన్యవాదలు తెలిపారు. వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని పేర్కొన్నారు. అదే విధంగా పట్టణంలోని సాంబశివరావుపేటలో వినాయకగుడివద్ద జరిగిన ప్రత్యేక పూజ కార్యాక్రమాలకు వారు హాజరయ్యారు. దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. స్వామి వారి అశీస్సులతో అన్నా కుటుంబాల వారికి మేలు జరగాలన్నారు. మంచి పాలన అందించి ప్రజల హృదాయలలో ఉంటామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మాజీ ఎంపి రాయపాటి ఆశీస్సులు ఎమ్మెల్యే స్దానం అందించాయి : ఎమ్మెల్యే డా.చదలవాడ**

నరసరావుపేట, జూన్ 8 ప్రభాతవార్త : మాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు ప్రోత్సాహం, వారి అశీస్సులు తనను ఎమ్మెల్యే స్దానం వరకునడిపించాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు



అన్నారు. శనివారం రాయపాటిని వారు కలిసి ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మర్యాద పూర్వకంగా రాయపాటిని కలవటం జరిగిందన్నారు. దశాబ్దకాలం పాటు ప్రజలతో ఉన్నామని, పార్టీ గెలుపువచ్చే వరకు తమకు అండగా ఆయన ఉన్నారని గుర్తు చేసారు. భవిష్యత్‌లో రాయపాటి సూచనలు, ప్రోత్సాహం తీసుకుని ముందుకు వెళతామనిఎమ్మెల్యే డాక్టర చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు.

## అక్షర తేజానికి టిఎన్‌టియుసి అశ్రుత నివాళి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్ 8,ప్రభాతవార్త : తెలుగు పత్రికా రంగంలో పెను సంచలనం రామోజీరావు ఆయన మరణవార్త దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కమిటీ అధ్యక్షుడు వి.విష్ణుప్రసాద్ అన్నారు.సామాజిక బాధ్యతగా పత్రికా రంగంలో అడుగుపెట్టిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి తెలుగు జర్నలిజానికి కొత్త అధ్యాయం లిఖించారన్నారు.పత్రికాధినేతగా,టివి నిర్మాతగా,సినీ నిర్మాతగా,ఫిలిం సిటీ ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలను తన నైపుణ్యాలతో నడిపారని పేర్కొన్నారు.ఆయన నడిపిన ఆ వ్యాపార రంగాల్లో లక్షలాది కుటుంబాలు ఉపాధి పొంది నేడు సుఖమయ జీవితాన్ని అనుభవిస్తున్నారని పేర్కొన్నారు.అంతటి మహామనిషి లేని లోటు పత్రికా రంగానికి తీరని లోటుగా భావిస్తున్నామన్నారు. దేశం మొత్తం గరి ్వంచదగ్గ వ ్యక్తి రామోజీరావు అని అన్నారు.

# వీరాంజనేయునికి మొక్కులు చెల్లించిన నరేంద్ర

పొన్నూరు, జూన్ 8,ప్రభాతవార్త: పొన్నూరు ఎమ్మెల్యేగా ఆరో పర్యాయం గెలుపొందిన ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, జ్యోతిర్మయి దంపతులు శ్రీ వీరాంజనేయస్వామివారికి మొక్కులను తీర్చుకున్నారు. పట్టణంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన శ్రీ వీరాంజనేస్వామి దేవాలయంలో శనివారం స్వామివారికి 101కొబ్బరికాయలు కొట్టి మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ దంపతులకు అర్చకులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. నరేంద్రకుమార్ దంపతులు స్వామివారికి ప్రదక్షిణలు చేసి పట్టు వస్త్రాలను సమర్పించారు.



అర్చకులు అగ్నిహోత్రం కృష్ణమాచార్యులు, ఫణికుమార్, రంగబాబు, వేదాన్తం నరసింహమూర్తి ఎమ్మెల్యే నరేంద్రకుమార్, జ్యోతిర్మయి దంపతులకు వేదాశీర్వచనం చేశారు. దేవాలయం కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ స్వామివారి ప్రసాదాలను ఎమ్మెల్యే ధూళిపాళ్ళ దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి నాగభూషణరావు(అచ్చియ్య), కోట రవిశంకర్, సుధీర్, హేమసుందరగుప్తా తదితరులున్నారు.

# పిఎసిఎస్ ఛైర్మన్ పదవికి 'కోటా' రాజీనామా



పొన్నూరు, జూన్ 8,ప్రభాతవార్త: మండల పరిధి, మునిపల్లె ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం(పిఎసిఎస్) ఛైర్మన్ పదవికి కోటా శ్రీనివాసరావు రాజీనామా చేశారు. తన రాజీనామాను జిల్లా ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు చెప్పారు. తనకు ఈ పదవి రావడంలో తాజా మాజీ ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య కృషి ఉందన్నారు. తనకు అప్పగించిన పదవి సక్రమంగా నిర్వహించినట్లు చెప్పారు. రైతుల ప్రయోజనానికి సొసైటీ ద్వారా విశేషంగా కృషి చేసినట్లు చెప్పారు. తనకు సహకరించిన అధికారులకు, రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కూటమి 164 స్థానాలు దక్కించుకోవటం శుభపరిణామం: ఆలపాటి రాజా



కొల్లిపర,జూన్ 8 ప్రభాతవార్త: రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించటంలో టీడీపీ,బీజెపీ,జనసేన కార్యకర్తల కృషి ఎనలేనిదని మాజీమంత్రి..టీడీపీ సీనియర్ నేత ఆలపాటి రాజే ంద్రప్రసాద్ అన్నారు,శనివారం మండల టీడీపీ నాయకులు గుంటూరు వెళ్ళి రాజేంద్రప్రసాద్‌ను కలవటంతో కూటమి గెలుపుకు కృషి చేసినందుకు వారందరినీ అభినందించారు.ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల విడుదలైన ఫలితాలలో మహాకూటమి 164 స్థానాలు దక్కించుకోవటం శభపరిణామన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే సత్తా చంద్రబాబుకు మాత్రమే ఉన్నదని ప్రజానీకం నమ్మారన్నారు.కూటమి మీద ఉన్న నమ్మకంతోనే మహిళలు పెద్ద ఎత్తున భారులు తీరి ఓట్లు వేసి గెలించారన్నారు.జగన్మోహర్‌రెడ్డి నిరంకుశ పాలనకు రాష్ట్ర ప్రజానీకం ఓటుతో బుద్ధి చెప్పారన్నారు.కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేసిన నాయకులకు పార్టీ ఎప్పటికీ మరువదని..వారి సేవలు గుర్తుంచుకుని సముచిత స్థానం కల్పిస్తుందన్నారు.తెనాలి అసెంబ్లీ..గుంటూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీలతో గెలిసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఆలపాటి రాజాను కలసిన వారిలో మండల టిడిపి అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి,జిల్లా పార్టీ కార్యదర్శి కంచర్ల అమృతరాజు,టీడీపీ నాయకులు బొమ్ము శివారెడ్డి,ఆళ్ళ సత్యన్నారాయణరెడ్డి,విప్పల రమేష్‌రెడ్డి,కొల్లి కోటిరెడ్డి,పాలడుగు జోగేంద్ర,దొంతగాని రవి శ్రీను,తాతా ఆంజనేయులు,సిరిపురం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి



కొల్లిపర,జూన్ 8 ప్రభాతవార్త: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేద ప్రజలు సద్వినియోగించుకోవాలనిడిఆర్‌డిఏ ఏపివో ఎం.రవి అన్నారు.శనివారం మండల పరిధిలోని కొల్లిపర,వల్లభాపురం ,అన్నవరం లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు.కూలీలకు వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఉపాధిపనుల్లో పాల్గొనే కూలీలకు చేసిన పనులను బట్టి వేతనం ఇవ్వటం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో పీల్డ్ అసిస్టెంట్లు వనుకూరి రాజేంద్ర,కనపర్తి సాగర్,వల్లభాపురం బుజ్జిబాబు,సాగర్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# జంపని కాలువ పూడిక తీత పనులను పరిశీలించిన ఛైర్‌పర్సన్ రాధిక

తెనాలి, జూన్ 8,ప్రభాతవార్త : స్థానిక 11వ వార్డు పరిధిలోని బ్రాహ్మణ అపరకర్మశాల సమీపంలో గల జంపని పంట కాల్వలో పూడిక తీత పనులను శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధికారులతో కలసి వెళ్ళి పూడిక తీత పనులను పరిశీలించారు. పంట కాల్వలో పురపాలక సంఘ మురుగునీటి వ్యర్థాలు పేరుకుపోయిన క్రమంలో రైతులకు ఇబ్బంది లేకుండా పంట కాల్వలను శుభ్రం చేయించడం ఓ బాధ్యతగా చేపట్టామని ఛైర్‌పర్సన్ రాధిక అన్నారు. అదే విధంగా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పట్టణ ప్రజలు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రం ఉంచుకుంటూ పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని కోరారు. మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న మాట్లాడుతూ ప్రతి వార్డులోను పారిశుద్ధ్య పనులకు తగు ప్రాధాన్యత కల్పించిన క్రమంలో ప్రతి వార్డులోను శానిటేషన్ పని వారి ద్వారా జరుగుతున్న పనులను పరిశీలించడం జరుగుతుందన్నారు. జంపని కాలువ పూడిక తీత పనులు పరిశీలించిన వారిలో డి.ఈ.సుబ్బారావు, ఎ.ఇ.చైతన్య, వార్డు నాయకులు కఠారి హరీష్, తదితర రైతులు ఉన్నారు.



# కూటమి విజయంతో మొక్కులు తీర్చుకున్న గ్రామస్తులు

తెనాలి, జూన్ 8,ప్రభాతవార్త : దేశంలోను, రాష్ట్రంలోను ఎన్డీయే కూటమి భారీ మెజార్టీతో అధికారం చేపడుతున్న నేపథ్యంలో ప్రధానంగా గుంటూరు జిల్లాలో గుంటూరు ఎంపి అభ్యర్థిగా పెమ్మసాని చంద్రశేఖర్, తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థిగా నాదెండ్ల మనోహర్ ఘన విజయం సాధించడం పట్ల బుర్రిపాలెం గ్రామస్తులు శనివారం మొక్కులు తీర్చుకున్నారు. బుర్రిపాలెం గ్రామం నుండి తెనాలి వైకుంఠపురం వరకు పాదయాత్రగా వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అదే విధంగా చుండూరు మండలం యడ్లపల్లి గ్రామం నుండి నక్కా ఆనందబాబు విజయం పట్ల హర్షం వెలిబుచ్చుతూ యడ్లపల్లి నరసింహస్వామి ఆలయం నుండి తెనాలి వైకుంఠపురం వరకు టిడిపి శ్రేణులు బారీ సంఖ్యలో వయోబేధం లేకుండా పాదయాత్రగా వచ్చి వైకుంఠపురంలో ప్రత్యేక పూజలు నిర్వహించిమొక్కులు తీర్చుకున్నారు. ఇదిలా ఉండగా స్థానిక రజకపేట సీతారామస్వామి ఆలయంలో తెలుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకులు ఈదర వెంకట పూర్ణచంద్101టెంకాయలు కొట్టి కూటమి విజయం పట్ల హర్షం వెలిబుచ్చుతూ మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈదర శ్రీనివాసరావు, గుమ్మడి ప్రసాద్, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, తదితరులున్నారు. ఈ సందర్భంగా పూర్ణచంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు జగన్మోహనరెడ్డి అరాచక పాలనపై తమ ఓటు అనే బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించారని కూటమి అభ్యర్థుల విజయానికి తోడ్పడ్డారని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో రామరాజ్యం రానున్నదన్నారు. రాజధాని అమరావతిలో భాగమైన తెనాలి అభివృద్ధికి ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు పట్టుదలతో పని చేస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు, ఎంతో మందికి ఉద్యోగ, ఉపాది అవకాశాలు పెరిగేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తుందన్నారు. అదే విధంగా మండలంలోని నందివెలుగు గ్రామంలో గల అఘస్తేశ్వర ఆలయంలో బిజెపి నాయకులు తోటకూర కోటేశ్వరరావు కూటమి విజయం పట్ల హర్షాన్ని వెలిబుచ్చుతూ మోకాళ్ళపై అఘస్తేశ్వరరావు స్వామికి మొక్కు తీర్చుకున్నారు. దేశ ప్రధానిగా 3వ సారి నరేంద్రమోదీ ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు కడియాల నరేంద్ర, కఠారి వాసుదేవనాయుడు తదితరులు పాల్గొన్నారు.







# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# ప్రభుత్వ వైద్యశాలలో 24 గంటలు సేవలు

కర్లపాలెం,జూన్8,ప్రభాతవార్త: ప్రభుత్వ వైద్య శాలలో నిత్యం వైద్య సేవలు అందుబాటులో ఉండేలా అన్ని చరనయలు తీసుకున్నామని కర్లపాలెం మండల వైద్యాధికారి డాక్టర్ గోపినాధ్ తెలిపారు. కర్లపాలెం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఆయన కర్లపాలెం పంచాయితిలోని లంకకాలువ కట్ట పైన నివసిస్తున్న గర్భిణీకి అత్యవసరంగా కాన్పు చేశారు. ఈ సందర్భంగాఆ యన మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రజలందరూ కర్లపాలెంలో ఉన్న మండల ప్రాదమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్య సదుపాయాలను ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ కూడా వైద్యశాలకు ఎటువంటి అనారోగ్యం ఉన్న రావాలని 24 గంటలు వైద్యశాలలో వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు.



# ఎమ్మెల్యే నరేంద్రను కలిసిన బ్రాహ్మణ మహాసభ సభ్యులు

పొన్నూరు, జూన్ 8,ప్రభాతవార్త: పొన్నూరు ఎమ్మెల్యేగా ఆరోసారి అత్యధిక మెజార్టీతో గెలుపొంది సత్తా చాటిన తాజా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌ను బ్రాహ్మణ మహాసభ మాజీ అధ్యక్షుడు పివిఎస్ఎస్‌వి ప్రసాద్‌తోపాటు ఇతర కమిటి సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నరేంద్రకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. బ్రాహ్మణుల సంక్షేమానికి మళ్ళీ మంచిరోజులు వచ్చాయని పలువురు పేర్కొన్నారు. నరేంద్రకుమార్‌ను కలిసినవారిలో ఏపి బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనూరు సతీష్ శర్మ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్, బ్రాహ్మణ మహాసభ నాయకులు ఆముదాలపల్లి రామకృష్ణ శేషతల్పసాయి, దేశిరాజు శ్రీనివాస్, మన్నవ ఆవుల సంఘం అధ్యక్షుడు మన్నవ చలపతిరావు తదితరులున్నారు.



**నరేంద్రను కలిసిన ఎపిటిఎఫ్ సభ్యులు:**

పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా గెలుపొందిన ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌ను ఎపిటిఎఫ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో, బొకేతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ మండల అధ్యక్షుడు ఎం.ఎం.ఖుద్దూస్, ప్రధానకార్యదర్శి మల్లంపాటి వెంకటేశ్వర్లు, నాయకులు యడ్ల వేంకటేశ్వరరావు, యలవర్తి వెంకటేశ్వరరావు, చిగురుపాటి వెంకటేశ్వర్లు, జి.శివరామకృష్ణ, అన్వర్‌బేగ్, బాలకృష్ణ, తమీజ్, రమేష్, రాఘవ, ముస్తాక్, సీనియర్ నాయకులు షేక్ బద్రుద్దీన్, షేక్ హబీబ్ తదితరులున్నారు.

# కళలను బ్రతికిస్తున్న ఘనత కళాపరిషత్‌లదే

**-తహశీల్దార్ సూర్యనారాయణసింగ్**

పొన్నూరు, జూన్ 8,ప్రభాతవార్త: నేటి ఆధునిక సమాజంలో అడుగంటి పోతున్న కళలకు జీవం పోస్తున్న ఘనత కళాపరిషత్‌లదేనని తహశీల్దార్ రసపుత్ర సూర్యనారాయణసింగ్ అన్నారు. నిడుబ్రోలు



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రాత్రి పొన్నూరు కళాపరిషత్ 23వ ఉభయ తెలుగు రాష్ట్రస్థాయి ఆహ్వాన నాటిక పోటీల సభలో ఆయన మాట్లాడారు. పొన్నూరు కళాపరిషత్ గత 23 సంవత్సరాల నుంచి ఈ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అంతరించి పోతున్న కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. కళలను, కళాకారులను పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వాలు కూడా ఈ కళాపరిషత్‌లను ప్రోత్సహించే విధంగా ఆలోచన చేయాలన్నారు. పొన్నూరు కళాపరిషత్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు సమాజానికి దిక్సూచిగా పనిచేస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. సమాజంలోకి మంచి సందేశాన్ని ఇచ్చేందుకు ఇలాంటి నాటిక పోటీలు దోహదపడతాయన్నారు. అర్బన్ సిఐ పొన్నూరు భాస్కర్ మాట్లాడుతూ ఆధునిక యుగంలో నేటి యువత ఇలాంటివాటిపై మక్కువ చూపడంలేదని, అయితే పొన్నూరు కళాపరిషత్ యువతలో చైతన్యం తెచ్చే విధంగా ప్రతి ఏటా ఈ పోటీలను నిర్వహించడం, యువతను కూడా ఈ నాటికల వైపు తిప్పే విధంగా చేయడం, వారిని ఆలోచింపచేయడం శుభపరిణామమన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్నప్పటికీ మన సంస్కృతి, సంప్రదాయాలు, కళలను విడువరాదన్నారు. కళాపరిషత్‌లు ఉండడం వల్లే నేటి యువతకు కూడా ఇలాంటి కార్యక్రమాలున్నాయని తెలుస్తున్నాయన్నారు. పొన్నూరు కళాపరిషత్ భవిష్యత్తులో కూడా ఇలాంటి పోటీలు నిర్వహించాలని, అందుకు ప్రతి ఒక్కరు సహకారాన్ని అందించాలని కోరారు. వివిధ సాంస్కృతిక పోటీల్లో ఉత్తమ ప్రదర్శనలిచ్చినవారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో పరిషత్ అధ్యక్షుడు సూరినేని ఆంజనేయులునాయుడు, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఆకుల సాంబశివరావు, నన్నపనేని రఘునాథ్, సూరా రామారావు తదితరులు ఏర్పాట్లు చేశారు.

# లోకేష్ భారీ విజయంపట్ల సంబరాలు

మంగళగిరి,జూన్ 8,ప్రభాతవార్త : రాష్ట్రంలో కూటమి విజయ దుందుభి,మంగళగిరిలో నారా లోకేష్ భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల టిడిపి కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో శనివారం నియోజకవర్గ ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి పేరం శ్రీనివాసులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నారా లోకేష్‌కు



శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమానికి రాష్ట్ర ఎసీ్స,ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు డాక్టర్ కొండారెడ్డి నరహరి వరప్రసాద్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో తిరుగులేని మెజార్టీ సాధించి విజేతగా నారా లోకేష్ నిలిచి రికార్డు నెలకొల్పారన్నారు.నారా లోకేష్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.సార్వత్రిక ఎన్నికల్లో గిరిజనులు అంతా టిడిపి కి అండగా నిలిచారన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర ఎసీ్ట సెల్ సభ్యులు బండి రమేష్,మానుపాటి గోవింద్,మానుపాటి రామకృష్ణ,సమతం పాపారావు,సింగం శ్రీను,భారతి వాసు,వంగర అన్నవరం,వంగర ప్రసాద్,ఎలుబాట రామకృష్ణ,భారతి తాతారావు,మానుపాటి రమేష్ పాల్గొన్నారు

# తెనాలిలో భారీ హోర్డింగులను తొలగించిన మునిసిపల్ అధికారులు

తెనాలి, జూన్ 8, ప్రభాతవార్త : నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా వైఎస్ఆర్‌సిపి పార్టీ నాయకులు పట్టణ కూడళ్ళలో ఏర్పాటు చేసిన భారీ హోర్డింగ్స్‌ను ఎట్టకేలకు





ప్రభుత్వం మారేసరికి మున్సిపల్ అధికారులు శుక్రవారం రాత్రి తొలగింపు కార్యక్రమాన్ని పోలీసులు అధికారులు సహాయాన్ని తీసుకుని తొలగించారు. పట్టణానికి నిత్యం వేలాది మంది ప్రజలు వారికి అవసరాల నిమిత్తం వచ్చిపోతూ ఉంటారు. మార్కెట్ వంతెన సెంటర్ మరియు రైల్వే స్టేషన్ వంతెన వద్ద వైఎస్సార్‌సిపి నాయకులు అడ్డగోలుగా ఏర్పాటు చేసిన బారీ హోర్డింగ్స్ వలన ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని తెలిసినా కూడా ఇన్నాళ్ళు వైఎస్ఆర్‌సిపి ప్రజాప్రతినిధులకు ఎదురు చెప్పలేక అధికారులు చోద్యం చూశారు. మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు విధేయులై నడుచుకున్నారు. వైసిపి ప్రభుత్వం పరాజయపాలై నాలుగు రోజులు కూడ గడవకుండానే అధికారులు పట్టణంలోని పలు అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ భారీ హోర్డింగ్స్‌లను, బ్యానర్లను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. ఇప్పటికైనా హోర్డింగ్స్‌లను తొలగించటం చూసిన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక నుండి మున్సిపల్ అధికారులు ఇలాంటి అక్రమ హోర్డింగ్స్‌లను ఏర్పాటు చేయకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమీషనర్ బి.శేషన్నను వివరణ కోరగా తొలగించిన హోల్డింగ్స్‌లకు ఎలాంటి అనుమతులు లేవని అందుకే వాటిని తొలగించినట్లు తెలియజేశారు.

# హృదయాలను కదిలించెన్..!!!

## -పొన్నూరు కళాపరిషత్ ఆధ్వర్యంలో నాటిక ప్రదర్శనలు

పొన్నూరు, జూన్ 8,ప్రభాతవార్త: ఒక వ్యక్తి తన జీవితంలో అనేక పాత్రలను పోషించడం సహజం. ఒక కుటుంబానికి నాన్నగా, భర్తగా, కొడుకుగా...ఇలా చెప్పుకొంటూ పోతే అనేక పాత్రలు ఉంటాయి. ఈ కథలో నాగేశ్వరరావు పోషించిన ఒక తండ్రి పాత్ర హృదయాలను కలచివేసింది. తన కొడుకు ఎవరో



అమ్మాయిని ప్రేమించాడు. ఆ అమ్మాయి వేరొక తండ్రికి కూతురే గదా! ఆ కుటుంబ పరువు, ప్రతిష్టలు కాపాడడం కూడా ఒక తండ్రిగా తన బాధ్యత అనుకున్నాడు. కొడుకుకి అడ్డు చెప్పకుండా, తొందరపాటు చర్యలు చేయకుండా అమ్మాయి తండ్రికి అండగా నిలబడి ఒక నాన్నగా అతను ఏమి చేయగలడో అది




చేసి ఇరు కుటుంబాలను ఒప్పించి ఇంటిని ఇంద్రప్రస్థంగా తీర్చిదిద్దడమే ఈ కథా సారాంశం. గోపి సత్యప్రకాష్ రచించిన ఈ కథకు ఇంద్ర ప్రస్థం పేరిట ఎస్.రవీంద్రారెడ్డి దర్శకత్వం వహించారు. శనివారం అట్టహాసంగా ప్రారంభమైన ఈ నాటికలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. మరో నాటకం మైత్రి కళానిలయం ప్రదర్శించిన బంధం భార్యాభర్తల సంబంధాన్ని అద్భుతంగా ఆవిష్కరించింది. ఒక మనిషి తన జీవితంలో అనేక సంబంధాలతో పెనవేసుకొని ప్రస్థానాన్ని మొదలెడతాడు. తల్లిదండ్రులు, తోబుట్టినవాళ్ళు, మిత్రులు,గురువులు పెళ్ళయ్యాక పెళ్ళాం బిడ్డలు ఇవే బంధాలు. కాలక్రమంలో భార్యాభర్తల బంధం కడదాకా నడుస్తుంది. ఆ బంధం యొక్క విలువలను చాట్టిచెప్పడమే ఈ నాటిక సారాంశం. వెర్రి తలతో వెట్టి ఆలోచనలతో సుబ్బారాయుడు భార్యను దూరం పెట్టి హితోక్తులను కాలదన్ని చివరికి సూన్యమైన జీవితంతో విలపించడం తదుపరి స్నేహితుల సహాయంతో అతని కళ్ళు తెరిపించడం, భార్య విలువలను తెలపడం తదితర అంశాలతో కథ ముగుస్తుంది. పి.టి. మాదవ్ రచించిన నిశ్శబ్దమా నీ ఖరీదెంత నాటిక భార్యాభర్తల వివాహ సంబందం చాలా పవిత్రమైంది. అని చాటి చెప్పే ఈ నాటికలో చట్టాల ప్రాముఖ్యతను ప్రధానాంశంగా చూపించారు. ఏ చట్టాన్నైనా దుర్వినియోగపరిస్తే కత్తిలాగ అసమానతలను చీల్చి వేయాల్సిన చట్టం చిత్తు కాగితమే అవుతుందని రచయిత తెలియజేశారు. వివాహానంతరం భార్యాభర్తలు ఏ ఒక్కరు తప్పు చేసినా చట్టం నుంచి వచ్చే న్యాయం ఫలాలను ఇవ్వలేకపోతుంది. అక్రమ సంబంధాల నేపథ్యంలో ఎవరు తప్పు చేసినా చట్టం శిక్షించలేకపోతుంది. పైగా ఎవరి ఇష్టం వారిదేనని కితాబిస్తుంది. దీంతో ఆ భార్యాభర్తలకు కలిగిన సంతానం తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తుంది. బిడ్డలను కన్నాక విడిపోవడమంటే కన్నబిడ్డలకు శాపమే కదా! ఇవి చూస్తున్న సమాజ మేధస్సు అవలంభిస్తున్న నిశ్శబ్దాన్ని ఈ రచయిత నిశ్శబ్దమా నీ ఖరీదెంత అని ప్రశ్నించడమే ఈ గొప్ప నాటిక సారాంశం.



పైనుంచి వరుసగా ఇంద్ర ప్రస్థం నాటికలోని సన్నివేశం ,బంధం నాటికలోని సన్నివేశం ,నిశ్శబ్దమా నీ ఖరీదెంత నాటికలోని సన్నివేశం

**లోకేష్‌ను కలిసిన మహేష్‌పాల్**

పొన్నూరు, జూన్ 8,ప్రభాతవార్త: టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, మంగళగిరి తాజా ఎమ్మెల్యే నారా లోకేష్‌ను ప్రిన్స్ మినిస్ట్రీస్ అధినేత, ఫాస్టర్ మహేష్‌పాల్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టుదల, సంకల్పదీక్ష, కృషి ఉంటే ప్రజల మనసులను గెలుచుకొని అత్యధిక మెజార్టీ సాధించవచ్చని నారా లోకేష్ రుజువు చేశారని మహేష్‌పాల్ చెప్పారు. రానున్న మంత్రి వర్గంలో నారా లోకేష్‌కు మంచి స్థానం ఉంటుందని ఆకాక్షించారు. ఈ సందర్భంగా ఫాస్టర్ మహేష్‌పాల్ లోకేష్‌ను ఆశీర్వదించారు.



# 'నీట్' అభ్యర్థులకు న్యాయం చేయాలి

పొన్నూరు, జూన్ 8,ప్రభాతవార్త: నీట్ పరీక్షలో రాష్ట్ర విద్యార్థులకు నా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా రవీంద్రనాథ్ డిమాండ్ చేశారు. శనివారం అందుకు సంబంధించిన ప్రకటన విడుదల చేశారు. నీట్ నిర్వహణలో నెలకొన్న అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రాష్ట్ర విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు. 2024నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై రాష్ట్రంలోని విద్యార్థులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో జక్కా రవీంద్రనాథ్ స్పందించారు. ప్రశ్నాపత్రం లీకేజి, మార్కులలో అవకతవకలు, పరీక్ష నిర్వహణ, ఫలితాలపై దేశవ్యాప్తంగా దుమారం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఈ విధానంలో ముందుకెళ్తే మన రాష్ట్ర విద్యార్థులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర విద్యార్థుల ప్రతిభకు ప్రభుత్వం బాసటగా నిలిచి, వారికి జరిగిన అన్యాయాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్ళాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగేవరకు కాంగ్రెస్ పార్టీ తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు.



9-6-TERA PAGE 8.qxd:9-6-TERA PAGE 8.qxd 01/01/01 8:41 AM Page 1



# వెండితెరపై వెలుగులు విరజల్లిన రామోజీ



రామోజీరావు సినిమా నిర్మాణంలో తనకంటూ ప్రత్యేకమైన ముద్రవేశారు. 1983లో ఉషాకిరణ్ మూవీస్‌ను స్థాపించి వివిధ భాషల్లో 87 సినిమాలు నిర్మించారు. ప్రేమలేఖ నవల ఆధారంగా జంధ్యాల దర్శకత్వంలో 84లో శ్రీవారికి ప్రేమలేఖ తీసి సూపర్‌హిట్ చేశారు. ఈసారి కథలను నిజజీవితంలో పాత్రల ఆధారంగా తీసుకుని మయూరి వంటి సినిమా తీసి సెన్సేషన్ క్రియేట్ చేశారు. ఓ కాలులేని నాట్యకారిని జీవితం ఆధారంగా ఇది రూపొందించి. ఈ సినిమా జనాల్లో రెండు దశాబ్దాలపాటు నిలిచిపోయింది. అనంతరం తనకు జరిగిన అన్యాయాన్ని నిరాహారదీక్షతో పోరాడి దక్కించుకున్న కథతో మౌనపోరాటం నిర్మించారు. ఇది ఒడిసాలో జరిగిన నిజ సంఘటన ఆధారంగా తెరకెక్కించారు. ఇదంతా ఓ భాగమైతే టి.క్రిష్ణ దర్శకత్వంతో విజయశాంతి లీడ్‌రోల్‌గా ప్రతిఘటన సినిమా తీసి సినిమా చరిత్రను తిరగరాశారు. ఈ సినిమాను మొదట్లో చూస్తారోలేదోనని సందిగ్ధంలో వున్నా సమకాలీన అంశాలు, నటీనటుల అభినయంతో జాతీయ స్థాయిలో పేరుతెచ్చిపెట్టంది. ఈ సినిమాతోనే రాజశేఖర్ మరింత పాపులర్ అయ్యారు. కోట శ్రీనివాసరావు ఒక్కసారిగా వెలుగులోకి వచ్చారు. ఇక అక్కడ నుంచి ఆయన వెనుకడుగువేయ లేదు. ఇక మారథాన్ నేపథ్యంలో అశ్వని చిత్రాన్ని రియల్ ప్లేయర్ అశ్వినీ నాచప్పతో తెరకెక్కించారు. తేజ, మనసు మమత, నేవ్వేకావాలి, అమ్మ జడ్జిమెంట్, పీపుల్స్ ఎన్‌కౌంటర్, బెట్టింగ్ బాలరాజు, నచ్చావులే, నువ్విలా వంటి సినిమాలు తీశారు. జూ.ఎన్టీఆర్‌ను 'నిన్ను చూడాలనుంది' సినిమా తీసి నటుడిగా పరిచయం చేసిన ఘటన రామోజీరావుదే. ఆ తర్వాత గోపిచంద్‌తోనూ తొలివలపు తీసి ఆయన కెరీర్‌ను శ్రీకారం చుట్టారు. అదేకాకుండా సమాజంలోని కథలను తెలుగుతోపాటు హిందీ, కన్నడ, మరాఠీ భాషల్లోనూ తిరిగి నిర్మించిన ఘనత ఉషాకిరణ్ మూవీస్‌దే. యమున, శ్రీకాంత్, ఎన్టీఆర్, చరణ్‌రాజ్, గోపిచంద్, ఉయద్‌కిరణ్, రీమాసేన్ ఇలా ఎందరినో పరిచయం చేశారు. సినిమా నిర్మాణం తర్వాత దాన్ని పంపిణి చేసే విధంగా మయూరి డిస్ట్రిబ్యూట్ వ్యవస్థను స్థాపించారు. ఇక సినిమా షూటింగ్‌లన్నీ ఒకేచోట జరిగేలా ఫిలింసిటీని స్థాపించి వేల సినిమాలు తయారు అయ్యేలా చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తాజాగా వెబ్‌సిరీస్‌ను కూడా రూపొందించి సక్సెస్‌బాటలో పయనించారు. అయితే వీటన్నింటినీ సమన్వయంతో నిర్వహించేలా తన సిబ్బంది తయారు చేసుకుని డిసిప్లిన్‌గా చేయడంలో రామోజీరావుదే అగ్రస్థానం చెప్పక తప్పదు. కె. విజయ భాస్కర్ దర్శకత్వంలో విడుదలైన తెలుగు చిత్రం నువ్వే కావాలి. ఇందులో తరుణ్, రిచా ముఖ్యపాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని ఉషాకిరణ్ మూవీస్ పతాకంపై రామోజీరావు నిర్మించగా, స్రవంతి రవికిషోర్ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరించాడు. త్రివిక్రమ్ శ్రీనివాస్ ఈ చిత్రానికి మాటలు రాశారు. 2000లో విడుదలై సెనేషనల్ అయింది. అప్పటి యూత్ ఈసినిమా కోసం ఎగబడ్డారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కావడంతో చాలాచోట్ల ఈ సినిమా ధాటికి తట్టుకోలేక థియేటర్లో వేరే సినిమాలు తీసి నువ్వే కావాలి సినిమా వేయాల్సి వచ్చింది. ఇదే అప్పట్లో గొప్ప రికార్డు.






## 'అక్కినేని యువ ఎక్సలెన్సు అవార్డు'ను హీరో వరుణ్ సందేశ్ ప్రదానం

చలన చిత్ర పరిశ్రమ మద్రాస్ నుంచి హైదరాబాద్ తీసుకు రావడంలో కీలకపాత్ర వహించిన మహానటుడు అక్కినేని నాగేశ్వరరావు అని అన్నారు ప్రముఖ సినీ నటుడు ఎం.మురళీ మోహన్. ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో, శనివారం జూబ్లీహిల్స్ ఫిలింనగర్ ఛాంబర్‌లో జరిగిన అక్కినేని శత జయంతి, అక్కినేని యువ హీరోగా ఎనభై సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆకృతి ఏర్పాటు చేసిన 'అక్కినేని యువ ఎక్సలెన్సు అవార్డు'ను ప్రముఖ యువ హీరో వరుణ్ సందేశ్ ప్రదా నం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మురళీమోహన్ వరుణ్ సందేశ్‌కు అవార్డు ప్రదానంచేసి ప్రసంగించారు. ఎనభై సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో అక్కినేని ఎన్నో అపురూపమైన పాత్రలు ధరించి తెలుగు ప్రేక్షకుల అభిమాన నటుడు అయ్యారన్నారు. కేవలం ఆయన కోసమే సృష్టించిన పాత్రలో ఎన్నో వున్నాయి అంటూ ప్రస్తుతించారు. దేవదాస్ పాత్రను చేసిన ఇతర భాషా నటులు కూడా ఆయన నటనకు నీరాజనాలు పలికిన సందర్భాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆయన ఒక పరిపూర్ణ వ్యక్తిత్వం కలిగిన గొప్ప వ్యక్తి అంటూ ప్రశంసించారు. సభను ప్రారంభించిన తెలంగాణ కాంగ్రెస్ కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ అక్కినేని తన నటనతో ఎందరికో ఆరాధ్యుడు అయ్యారన్నారు. ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఎన్నో అత్యున్నత పురస్కారాలతో గౌరవించింది అన్నారు. ఈ సందర్భంగా వరుణ్‌సందేశ్ లాంటి యువ నటుల్ని గుర్తించి సత్కరించడం సంతోషకరం అన్నారు. ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ అక్కినేని ఒక యువ హీరోగా సినీ రంగ ప్రవేశం దినం రోజున వరుణ్ సందేశ్ లాంటి ఒక యువ హీరోకు అక్కినేని యువ పురసానకరం ఇవ్వడం ఎంతో ఔచితయంగా వుందన్నారు. అవార్డులను రూపకల్పన చేయడంలో ఆకృతికి విశేషమైన అనుభవం వుందన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్న కుమార్ ప్రసంగిస్తూ అక్కినేని, ఎన్టీఆర్ ఇద్దరు తెలుగు పరిశ్రమను అత్యున్నత స్థాయిలో నిలబెట్టిన మహానటులు అంటూ ప్రశంసించారు. వరుణ్ సందేశ్ ప్రతిస్పందన తెలియజేస్తూ "ఈ అవార్డును ఒక మహానటుడి ఆశీర్వాదంగా స్వీకరిస్తున్నాను" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి డా॥ కె.వి.కృష్ణకుమారి, జూబ్లీహిల్స్ వాసవి క్లబ్ స్థాపక అధ్యక్షుడు కొత్త వేంకటేశ్వరరావు, సినీ దర్శకుడు రాజేశ్ పాల్గొన్నారు. అక్కినేని, వరుణ్ సందేశ్ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# 'ఏ మాస్టర్ పీస్' టీజర్ లాంచ్

'శుక్ర', 'మాటరాని మౌనమిది' వంటి డిఫరెంట్ మూవీస్ తర్వాత దర్శకుడు సుకు పూర్వజ్ రూపొందిస్తున్న కొత్త సినిమా "ఏ మాస్టర్ పీస్". మనీష్ గిలాడ, అరవింద్ కృష్ణ, జ్యోతిపూర్వాజ్, అషరెడ్డి లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ప్రతిష్టాత్మక ఫిల్మ్ ప్రొడక్షన్ స్టూడియో మెర్జ్ ఎక్స్ ఆర్‌తో కలిసి సినిమా బండి ప్రొడక్షన్స్ పతాకంపై శ్రీకాంత్ కంద్రేగుల, మనీష్ గిలాడ 'ఏ మాస్టర్ పీస్' సినిమాను నిర్మిసునతన్నారు. ఈ సినిమా మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ కలిసిన ఒక న్యూ కాన్సెప్ట్ సూపర్ హీరో మూవీ ఎక్స్‌పీరియన్స్‌ను తెలుగు ప్రేక్షకులకు అందించబోతోంది. హైదరాబాద్‌లో 'ఏ మాస్టర్ పీస్' సినిమా టీజర్ విడుదల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సినిమాటోగ్రాఫర్ శివరామ్ చరణ్ మాట్లాడుతూ ఏ మాస్టర్ పీస్ సినిమాకు వర్క్ చేసే అవకాశం ఇచ్చిన దర్శకుడు సుకు పూర్వజ్‌కు థ్యాంక్స్. సినిమాటోగ్రాఫర్‌గా నా బెస్ట్ ఎఫర్ట్స్ పెట్టాను. ఈ సినిమా టాలీవుడ్‌లో ఒక అరుదైన చిత్రంగా పేరు తెచ్చుకుంటుంది" అన్నారు. నటుడు, నిర్మాత మనీష గిలాడ మాట్లాడుతూ "ముందుగా మూడ్ ఆఫ్ ది పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌కు కంగ్రాట్స్. 17 యేళ్ల తర్వాత నేను మీ ముందు ఇలా వేదిక మీద మాట్లాడుతున్నా. ఏ మాస్టర్ పీస్ సినిమాలో విలన్ నటిస్తుండటం సంతోషంగా ఉంది. విలన్ రోల్‌లో మిమ్మల్ని మెప్పిస్తాననే ఆశిస్తున్నాం" అన్నారు. దర్శకుడు సుకు పూర్వజ్ మాట్లాడుతూ మనం వరల్డ్ సినిమాలోని ఎన్నో సూపర్ హీరోల సినిమాలను చూశాం. నాకూ చాలా సూపర్ హీరోల సినిమాలు ఇష్టం. ఆ సూపర్ హీరో క్యారెక్టర్‌కు మన పురాణాల నేపథ్యాన్ని జోడిస్తే మన నేటివ్ సూపర్ హీరో ఫిల్మ్ చేయొచ్చనే ఐడియాలో ఏ మాస్టర్ పీస్ సినిమాను ప్రారంభించాను. ఇందులో మన మైథాలజీ ఉంటుంది. భాగవతంలోని జయ విజయుల నేపథ్యంలో హీరో, విలన్ క్యారెక్టర్‌ను డిజైన్ చేసాం. మైథాలజీని, సైన్స్ ఫిక్షన్‌ను కలిపేందుకు శివుడి పాత్రను సంధానంగా తీసుకున్నా. ఇది పురాణాల్లో ఉండదు. కల్పిత పాత్రగా రాసుకున్నా. ఈ జర్నీలో హీరో అరవింద్ కృష్ణ, నిర్మాత మనీష్ గిలాడ, ప్రొడ్యూసర్ సూపర్ హీరో సినిమా మరో పెద్ద హీరోను ట్రై చేయొచ్చు కదా అని కొందరు అన్నారు. నా వైఫ్ జ్యోతి పూర్వజ్ ఒక ముఖ్యమైన పాత్ర చేస్తోంది. ప్రస్తుతం క్లైమాక్స్ మినహా షూటింగ్ పూర్తయింది. ఇది ఫస్ట్ పార్ట్ మూవీ. రిలీజ్ అప్డేట్ త్వరలో వెల్లడిస్తాం" అన్నారు. నిర్మాత శ్రీకాంత్ కంద్రేగుల మాట్లాడుతూ 'ఏ మాస్టర్ పీస్' సినిమా ప్రారంభమైనపునపడు సుకు ఒక్కడే ఉన్నాడు. ఆ తర్వాత నేను ప్రాజెక్ట్‌లోకి వచ్చాను. తెలుగులో మా సినిమా బండి బ్యానర్ మీద ఒక ప్రాపర్ సూపర్ హీరో సినిమా చేయాలని ఈ ప్రాజెక్ట్ బిగిన్ చేసాం. ఈ మూవీ టీమ్ అంతా ఒక ఫ్యామిలీలా పని చేసాం. మనీష్ కోసమే గోవా నుంచి ఈ టీజర్ లాంచ్‌కు వచ్చాను" అన్నారు. హీరో అరవింద్ కృష్ణ మాట్లాడుతూ 'ఏ మాస్టర్ పీస్' సినిమా ఆఫర్ ఇచ్చే ముందే నాకు కొడుకు పుట్టాడు. నా కొడుకు సూపర్ హీరోలా ఉండాలని అనుకున్నా. మనీష్ గురించి మాట్లాడితే నేను ఎమోషనల్ అవుతాను. నాకు జీవితంలో ప్రతిసారీ వాడే సపోర్ట్ చేస్తున్నాడు. ఆత్మ విశ్వాసంతో మూవీ ఔట్‌పుట్ చూసి చెబుతున్నాను ఈ సినిమా మనం గర్వంగా చెప్పుకునే మూవీ అవుతుంది" అన్నారు. ఇందులో మనీష్ గిలాడ, అరవింద్ కృష్ణ, జ్యోతి పూర్వాజ్, స్నేహ గుప్త, అర్చనా అనంత్, జయప్రకాశ్ మొదలైనవారు నటిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: శివరామ్ చరణ్; సంగీతం:ఆశీర్వాద్; ఎడిటర్: సుకు పూర్వజ్, మనోజ్, కుమార్, బి.శివ శర్వాని; కాస్ట్యూమ్స్: ఉదయశ్రీ పూర్వజ్.



# భారతీయుడు 2 'తాతా వస్తాడే' పాట రిలీజ్

యూనివర్సల్ స్టార్ కమల్‌హాసన్, లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ బ్యానర్స్ భారీ చిత్రం 'భారతీయుడు 2' నుంచి 'తాతా వస్తాడే' అంటూ ఊపు తెప్పించే పాట విడుదల. యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్ లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్‌తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న ఈ చిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీ తం అందించారు. ఇదివరకు విడుదల చేసిన శౌర సాంగ్ అందరికీ తెలిసిందే. ఆ పాటతో సినిమా మీద ఒక్క సారిగా అంచనాలు పెరిగాయి. చెన్నైలో ఈ మధ్యే జరిగిన ఆడియో లాంచ్ వేడుకలో చిత్ర యూనిట్ మాట్లాడిన మాటలు, అనిరుధ్ ఇచ్చిన లైవ్ పర్ఫామెన్స్ సోషల్ మీడియాలో బాగానే ట్రెండ్ అయ్యాయి. ఇప్పుడు ఈ చిత్రం నుంచి అదిరిపోయే బీట్‌రు రిలీజ్ చేశారు. మాస్‌కు కిక్కిచ్చేలా తాతా వస్తాడే.. అదరగొట్టి పోతాడే అంటూ సాగే పాటను రిలీజ్ విడేదల చేశారు. ఈ పాటలో సిద్ధార్థ్ వేసిన స్టెప్పులు బాగున్నాయి. ఇక ఈ పాట శంకర్ స్టైల్‌లో ఎంతో గ్రాండి యర్‌గా కనిపిస్తోంది. వందల మంది డ్యాన్సర్లతో ఈ పాటను కంపోజ్ చేసినట్టుగా కనిపిస్తోంది. కాసర్ల శ్యామ్ సాహిత్యం, అరుణ్ కౌండిన్య గాత్రం, అనిరుధ్ బాణీ ఎంతో ఎనర్జిటిక్‌గా కనిపిస్తున్నాయి. బాబా భాస్కర్ కొరియోగ్రఫీ, కంపోజ్ చేసిన మాస్ స్టెప్పులు బాగున్నాయి. త్వరలోనే భారతీయుడు 2 ట్రైలర్ రాబోతోంది. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న ఈ క్రమంలో ప్రమోషన్స్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లేందుకు శంకర్ భారీ ప్లాన్స్ వేసినట్టుగా కనిపిస్తోంది. 'భారతీయుడు 2' మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్టైన్‌మెంట్స్ ఎల్‌ఎల్‌పి, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించున్నాయి. సోనీ మ్యూజిక్ ద్వారా 'భారతీయుడు 2' పాటలు మార్కెట్‌లోకి విడుదలవుతున్నాయి. కమల్‌హాసన్, ఎస్.జె.సూర్య, ప్రియా భవానీ శంకర్, కాజల్ అగర్వాల్, సిద్ధార్థ్, రకుల్‌ప్రీత్ సింగ్, నెడుముడి వేణు, వివేక్, కాళిదాస్ జయరాం, గుల్షన్ గ్రోవర్, సముద్రఖని, బాబీ సింహా, బ్రహ్మానందం, జాకీర్ హుస్సేన్, పియుష్ మిశ్రా, గురు సోమసుందరం, ఢిల్లీ గణేష్, జయప్రకాష్, మనోబాల, అశ్వినీ తంగరాజ్ మొదలైనవారు నటిస్తున్నారు. కథ, దర్శకత్వం: ఎస్.శంకర్, స్క్రీన్‌ప్లే:ఎస్.శంకర్, బి.జయమోహన్, కబిలన్ వైరముత్తు, లక్ష్మీ శరవణ కుమార్; మ్యూజిక్: అనిరుధ్ రవిచంద్రన్; ఎడిటింగ్:ఎ.శ్రీకర్ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: రవివర్మ; ఆర్ట్:ముత్తురాజ్; స్టంట్స్: అనల్ అరసు, అన్బరివు, రంజాన్ బులట్, పీటర్ హెయిన్స్, స్టంట్ సిల్వ; డైలాగ్ రైటర్: హనుమాన్ చౌదరి, వి.ఎఫ్.ఎక్స్; సూపర్‌వైజర్: వి.శ్రీనివాస్ మోహన్, కొరియోనరగఫీ:బాస్కో సీజర్, బాబా భాస్కర్; పాటలు: శ్రీమణి; సౌండ్ డిజైనర్: కునాల్ రాజన్; మేకప్: లెగసీ ఎఫెక్ట్-వాన్స్ హర్ట్‌వెల్- పట్టణం రషీద్; కాస్ట్యూమ డిజైన్: రాకీ-గవిన్ మ్యూగైల్-అమృతా రామ్-ఎస్‌బి సతీషన్-పల్లవి సింగ్.




# 21న 'కల్ట్ ఫిల్మ్ ఏ' విడుదల

ఇండస్ట్రీ ఎప్పుడూ కొత్త పుంతలు తొక్కుతూనే ఉంటుంది. అందులో భాగమే ఈ 4కే రీ రిలీజ్ ట్రెండ్. ఓల్డ్ బ్లాక్ బస్టర్ మూవీస్‌ను మరొక్కసారి హై క్వాలిటీతో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఉప్పి క్రియేషన్స్, చందు ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్లపై గ్రాండ్‌గా రీ రిలీజ్ అవుతున్న చిత్రం 'ఏ'. కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర నటించిన ఈ చిత్రం ఓ ట్రెండ్. 1998లో అంటే సుమారు 26 సంవత్సరాల క్రితం విడుదలైన 'ఏ' సినిమా ఓ కల్ట్ ఫిల్మ్‌గా నిలిచింది. ఆ రోజుల్లో 100 రోజులు ప్రదర్శించడమే కాదు దాదాపు 3,4 వారాలు టికెట్లు సైతం దొరకలేదంటే ఆ సినిమా చేసిన మ్యాజిక్‌ను అర్థం చేసుకోవచ్చు. ఈ కల్ట్ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తూ వింటేజ్ రోజులను తెరపై ఆవిష్కరింపజేస్తున్నారు ప్రొడ్యూసర్ లింగం యాదవ్. చందు ఎంటర్టైన్‌మెంట్ స్థాపించి పలు చిత్రాలను నిర్మించడమే కాకుండా సినిమా అంటే ప్రేమతో రీ రిలీజ్‌లకు పూనుకున్నారు. అందులో భాగంగా హీరో ప్రభాస్ నటించిన ఛత్రపతి, యోగి చిత్రాలను 4కేలో మళ్లీ విడుదల చేసి మంచి పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు 'ఏ' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఇప్పటికే కన్నడలో రీ రిలీజ్ అయిన ఈ చిత్రం అద్భుతమైన స్పందనను రాబట్టింది. ఇక జూన్ 21 ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. కన్నడ ఇండస్ట్రీలో ట్రెండ్ సెట్ చేసిన సినిమా 'ఏ'. బుద్ధిమంతులకు మాత్రమే అనేది శీర్షిక. ఈ చిత్రంలో ఉపేంద్ర సరసన చాందినీ నటించారు. తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ 'ఏ' సినిమా జూన్ 21న రీ రిలీజ్ చిత్రం కన్నడలోనే 1998 లోనే 20 కోట్లకు పైగా వసూల్ చేసి ఇండస్ట్రీ రికార్డు క్రియేట్ చేసింది. అంతటి కల్ట్ ఫిల్మ్ జూన్ 21న తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తుందని సినిమా ప్రియులు, ఉపేంద్ర అభిమానులు సంబరం చేసుకుంటున్నారు. ఉపేంద్ర చేసిన చిలిపి చేష్టలను తెరపై చూడాలని ఉవ్విళ్లూరు తున్నారు.



09-6pg5.qxd:09-6pg5.qxd 01/01/01 8:44 AM Page 1



# ఇండియా కూటమికి అధికార పగ్గాలు త్వరలోనే..



కొన్ని ప్రభుత్వాలు ఒక్కరోజే కొనసాగే ఛాన్స్ ఉంది

ప్రమాణస్వీకారానికి హాజరుకావడంలేదు

టిఎంసి అధినేత్రి బెంగాల్ సిఎం మమతా బెనర్జీ

**కోల్‌కత్తా, జూన్ 8:** దేశరాజకీయాల్లో అనూహ్య మార్పులు వస్తాయని, త్వరలోనే ఇండియా కూ టమి దేశ పాలనపగ్గాలు చేపడుతుందని టిఎంసి అధినేత్రిబెంగాల్ సీఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలుచేసారు. అలాగే ఆదివారం జరిగే ప్రధానిమోడీప్రమాణ స్వీకార కార్యక్రమానికి తాను కానీ తనపార్టీ ఎంపిలు కానీ వెళ్లడంలేదని ప్రకటించారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుపై ఆమె సంచలన వ్యాఖ్యలు చేసారు. కొన్ని సార్లు కొన్ని ప్రభుత్వాలు ఒక్కరోజు మాత్రమే కొనసాగు తాయని ఆమె ఎద్దేవా చేసారు. టిఎంసి పార్ల మెంటరీ పార్టీ సమావేశం తర్వాత ఆమె మాట్లా డుతూ ఎన్డీయే ప్రభుత్వం అక్రమంగాను, అప్ర జాస్వామికంగా ఏర్పాటు అవుతోందని, అందుకే తాము హాజరుకావడంలేదని ప్రకటించారు. ఈసారి ప్రధాని మోడీ, బిజెపిలు మిత్రులపైనే ఎక్కువ ఆధారపడ్డారని, చంద్రబాబునాయుడు టిడిపి, నితీష్‌కుమార్ జెడియులపైనే ఆధారపడ్డా రని, 240 సీట్లను దాటి రాకపోవడంతో మెజార్టీ మార్కుకు 32 స్థానాలు తగ్గాయని అందుకే మిత్రులను ఆహ్వానించిందన్నారు. ఎవరైతే 400 స్థానాలు మావేనని ప్రకటించారో వారికి ఈసారి స్వల్ప మెజార్టీమాత్రమే సొంతపార్టీకి దక్కింద న్నారు. ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని భావించవద్దని, మేం పరిస్థితులు మార్పులు గమనిస్తున్నామని, వేచిచూస్తున్నట్లు తెలిపారు. చివరకు ఇండియా కొత్త ప్రభుత్వం ఏర్పాటవుతుందని అయితేకొన్ని రోజులు ఆగాల్సి ఉంటుందన్నారు.

కొన్నిసార్లుప్రభుత్వాలు ఒక్కరోజు మాత్రమే కొనసాగుతాయని ఏదయినా జరగవచ్చని ఈప్రభుత్వం 15రోజులకంటే ఎక్కు వ ఉండదని ఎవరికి తెలుసు అని ఆమె ప్రశ్నిం చారు. ఇండియా కూటమి 232స్థానాలు గెలిచిం దని, కాంగ్రెస్ పార్టీకి పునరుత్తేజం వచ్చిందని, సమాజ్‌వాదిపార్టీ,టిఎంసిలతోపాటు డిఎంకె సై తం పార్టీకి జవసత్వాలిచ్చిందన్నారు. సరైన సమ యంలో ఇండియా కూటమి సరైన కార్యాచరణ అమలుచేస్తుందని బిజెపి పాలన పగ్గాలు చేపట్ట కూడదని దేశప్రజల్లో బలంగా నాటుకుపోయిం దని అందుకే కూటమిని గెలిపించారని ఆమె అన్నారు. కొన్నిచట్టాలను బలవంతంగా అమలు చేసారని, వాటిలో పౌరసత్వ సవరణ చట్టం కూడా ఒకటని పేర్కొన్న మమతా బెనర్జీ ఈ చట్టాన్ని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేసారు. అప్రజాస్వామికంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నందున వారికి శుభాకాంక్షలు చెప్పలేమని, అలాగే ఆపార్టీ ఆధ్వర్యంలో జరిగే ప్రమాణస్వీకరాలకు కూడా తానుకానీ తమ పార్టీకాని హాజరుకాబోదని స్పష్టంచేసారు. వాళ్లు మళ్లీ పార్టీలను చీల్చి విచ్ఛిన్నంచేసేప్రక్రియ చేపడ తారని అందుకే ఇలాంటి విచ్ఛిన్నకారుల ప్రమాణ స్వీకారాలకు వెళ్లడంలేదన్నారు. అయినా కూడా తమకు ఎలాంటి ఆహ్వానాలు ఇప్పటి వరకూ రాలేదన్నారు.

బెంగాల్‌పరంగా ఏడువిడతల్లోను సుదీర్ఘకాలం ఎన్నికలు జరిగాయని, రెండునెలల వ్యవధితో ఎప్పుడూ ఎన్నికలు జరగకూడదని టిఎంసి సమావేశంలో అభిప్రాయపడ్డారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలోఉంచుకుని ఈపద్దతి మార్చాలని ఆమె సూచించారు. తృణమూల్ కాంగ్రెస్‌పార్టీ 42లోక్‌సభ స్థానాల్లో 29 స్థానాలను గెలిచింది. బిజెపిమాత్రం 18నుంచి 12 స్థానాలకే పరిమితమైంది. సమావేశంలో టిఎంసి పార్లమెం టరీ పార్టీ ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. సుదీప్ బందోపాధ్యాయ్ పార్టీకి లోక్‌సభ నేతగా ఉం టారు. కాకోలిఘోష్ దస్తీదార్ డిప్యూటి లీడర్‌గా ఉంటారనిప్రకటించారు. రాజ్యసభలో పార్టీనేతగా డెరెక్ ఒబ్రెయిన్‌ను ఎన్నుకున్నారు. మొదటిసారి ఎంపి అయిన సాగరికా ఘోష్ డిప్యూటి నేతగా వ్యవహరిస్తారు.

## నరేంద్రమోడీ ప్రమాణస్వీకారానికి ముయిజ్జు

### మాల్దీవుల అధ్యక్షుడిగా తొలిసారి భారత్ రాక



**మాలె, జూన్ 8:** భారత ప్రధానిగా నరేంద్రమోడీ ప్రమాణస్వీకారోత్సవానికి మాల్దీవులు అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు హాజరుకానున్నారు. ఈ మేరకు భారత్ ఆహ్వానాన్ని ఆయన అంగీకరించినట్లు మాల్దీవులు అధ్యక్ష భవనం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ కార్యక్రమానికి హాజరుకావడం గౌరవంగా భావిస్తున్నానని ముయిజ్జు పేర్కొన్నారు. గత యేడాది నవం బరులో మాల్దీవులు అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన భారత్ పర్యటనకు రానుండటం ఇదే మొదటిసారి. చైనా అను కూలుడిగా పేరున్న ముయిజ్జు..అధ్యక్షుడిగా ఎన్నికైనప్పటి నుంచి భారత్‌తో అంటీ ముట్ట నట్లుగా వ్యవహరిస్తోన్న విషయం తెలిసిందే. ఇదివరకటి అధ్యక్షుల్లా కాకుండా.. తన మొదటి పర్యటన తుర్కియే, ఆ తర్వాత చైనాలో జరి పారు. భారత్ బలగాలు మాల్దీ వులను విడిచి వెళ్లిపోవాలని షరతు విధించారు. దేశంలో చేపడుతున్న పరిశ్రమలు, నిర్మాణ ప్రాజెక్టుల కోసం చైనా వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే.. భారత్‌తో సన్నిహిత సంబంధాలను మరింత పటిష్టం చేసుకునే దిశగా ప్రధాని మోడీతో కలిసి పని చేసేందుకు ఎదురు చూస్తు న్నానని, ఇరు దేశాల మధ్య సంబంధాలు సానుకూల దిశలో సాగుతున్నాయనే సందేశం తన పర్యటన ద్వారా నిరూపితమవుతుందని ఆయన తాజాగా పేర్కొన్నారు.

మూడోసారి భారత ప్రధానిగా మోడీ ఆదివారం సాయంత్రం ఢిల్లీలోని రాష్ట్రపతిభవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 'సార్క్' దేశాల ప్రతిని ధులు ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారు. తమకు ఆహ్వానం అందినట్లు బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ సింఘే, నేపాల్ ప్రధాని పుష్పకమల్ దహల్, భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే, మారిషస్ ప్రధాని ప్రవింద్ జుగ్నాథ్ తదితర విదేశీ నేతలు ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో అధికారులు దేశ రాజధానిలో పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# జెడియు చీఫ్‌కు ఇండియా కూటమి ప్రధాని ఆఫర్!

## ఎన్నికల ఫలితాలరోజు నుంచే ఈ ప్రచారం: జెడియు నేత కెసి త్యాగి



**న్యూఢిల్లీ, జూన్ 8:**జెడియు అధినేత బీహార్‌సీఎంకు ఇండియా కూటమి ప్రధాని పదవిని ఆఫర్ చేసినట్లు వచ్చిన వార్తలను కూటమి కూడా ధృవీ కరించింది. అయితే ప్రధాని నరేంద్రమోడీతోనే తాను కొనసాగుతానని నితీష్ ప్రకటించడంతో ఈ పుకార్లకు తెరపడిందని జెడియు నేత కెసి త్యాగి పేర్కొన్నారు. ఇండియా కూటయి నితీశ్‌కు మార్‌ను మళ్లీ తమవైపునకు తిప్పుకునేందుకు గాను ప్రధఝాని పదవిని ఆఫర్ చేసిందని ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత కూటమి నేతలు ఈప్రచారం తెరపైకి తెచ్చారని కెసి త్యాగి వెల్లడించారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకా కుండా ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు సానుకూలంగా స్పందించేందుకు వీలుగా నితీశ్‌కు ఈఆఫర్ ఇచ్చిందని తాను భావిస్తున్నట్లు ఆయన అన్నారు. అయితే జెడియు అన్ని ఆఫర్లను తిరస్కరించిందని, ఎన్డీయేతోనే వచ్చే ఐదేళ్లపాటు కలిసి పనిచేయాలనినిర్ణయించిందన్నారు. ప్రధాని నరేంద్రమోడీకి మద్దతిస్తూ నితీశ్‌కుమార్‌చేసిన ప్రసంగం ఈ పుకార్లన్నింటికీ తెరదించిందన్నారు. జెడియు ఎన్డీయేలో చేరిన తర్వాత ఇలాంటి వాటికిప్రాధాన్యత ఉంటుందని తాను భావిం చడంలేదన్నారు. మానేత పట్ల కాంగ్రెస్ ఇతర పార్టీలనేతలు వ్యవహరించిన తీరు ఎంతో బాధాకరమని అందువల్లనే ఎన్డీయేవైపునకు వచ్చారన్నారు. నితీశ్‌కుమార్ కూటమికి కన్వీనర్ పదవిని చేపట్టే అర్హత లేదా అని ఆయన ప్రశ్నించారు. అప్పుడు తగదన్నవారు ఇపుడు ప్రధాని పదవికి ఆఫర్ ఇచ్చారని, జెడియు అప్పటికే అన్ని ఆఫర్లను తిరస్కరించిందన్నారు. మా ప్రధాన డిమాండ్ బీహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలన్నదేనని ఆయన అన్నారు. అన్ని వన రులు బొగ్గగనులతో సహా జార్ఖండ్‌కు వెళ్లి పోయాయన్నారు. బీహార్ నిరుద్యోగంతో సతమతం అవుతోందని, పేదరికం, వలసలతో అల్లాడుతోందని, ప్రత్యేక హోదా లేనిదే బీహార్ అభివృద్ధి కష్టం అవుతుందన్నారు. కాగా ఇపుడు కేంద్ర కేబినెట్‌లో నితీశ్‌కుమార్ జెడియుకి రెండు కీలక పదవులు దక్కుతున్నాయని సమాచారం. ఆదివారంప్రమాణ స్వీకారంరోజునే వీరుకూడా ప్రమాణంచేస్తారని పార్టీనేతలు చెపుతున్నారు. సీనియర్ నాయకులు లలన్‌సింగ్, రామ్‌నాథ్ ఠాకూర్‌లకు ఈ ఛాన్స్ రావచ్చన్నారు. లలన్ సింగ్ బీహార్‌లోని ముంగేర్ నుంచి ఎన్నిక కాగా రామ్‌నాథ్ ఠాకూర్ రాజ్యసభ ఎంపి, దివంగత మాజీ సీఎం, భారతరత్న పురస్కార గ్రహీత కర్పూరి ఠాకూర్ కుమారుడే రామ్‌నాథ్ ఠాకూర్.

## వయనాడ్ సీటును వదులుకోనున్న రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, జూన్ 8:** కేరళలోని వయనాడ్, యూపి లోని రాయ్‌బరేలీ నుంచి రాహుల్‌గాంధీ లోక్ సభకు ఎన్నికైన విషయం తెలిసిందే. అయితే వయనాడ్ సీటును రాహుల్ గాంధీ ఖాళీ చేయ నున్నట్లు తెలుస్తోంది. రాయ్‌బరేలీ ఎంపి హోదా ను అలాగే ఉంచుకోవాలని, ఎందుకంటే యూపి లో పార్టీ అభివృద్ధిపై దృష్టి సారించాల్సి ఉంటుం దని యూపి కాంగ్రెస్ కమిటీ పేర్కొన్నది. వయనాడ్‌లోనే ఉండాలని తొలుత కేరళ కాంగ్రెస్ కూడా కోరినా యూపి కాంగ్రెస్ అభ్యర్థన తర్వాత వాళ్లు కూడా వెనక్కి తగ్గారు. శనివారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మీటింగ్‌లో దీనిపై చర్చ వచ్చినట్లు తెలుస్తోంది. అయితే రెండు నియోజవర్గాల్లో పర్యటించిన తర్వాత దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నాయి. వయనాడ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ పోటీ చేయాలన్న అభ్యర్థనను గాంధీ కుటుంబం తిరస్కరించినట్లు తెలుస్తోంది. కేరళకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతను వయ నాడ్ నుంచి రంగంలోకి దింపాలని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. వయనాడ్ నుంచి 3,64,422 ఓట్ల తేడాతో రాహుల్‌గాంధీ గెలిచినా 2019 నాటి ఫలితాలలతో పోలిస్తే సుమారు 67,348 ఓట్ల సంఖ్యతగ్గింది. వయనాడ్‌లో అన్నా రాజాను ఓడించగా, రాయ్‌బరేలీలో దినేశ్ ప్రతాప్ సింగ్‌పై 3,89,341 ఓట్లతో విక్టరీ కొట్టారు.

# లోక్‌సభ ఫలితాలపై తప్పు అంచనా వేశాం

## అంగీకరించిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్



**న్యూఢిల్లీ, జూన్ 8:** రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఎట్టకేలకు తన మౌనాన్ని వీడారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలను తప్పుగా అంచనా వేసినట్లు ఒప్పుకున్నారు. తమ అంచనాలు 20 శాతం తప్పుగా ఉన్నాయని తెలిపారు. అయినప్పటికీ బిజెపి ఓట శాతం స్థిరంగా ఉందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి సుమారు 300 సీట్లు వస్తాయని, సొంత బలంతోనే మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని పోలింగ్‌కు ముందు ప్రశాంత్ కిషోర్ తెలిపారు. అయితే ఫలితాల్లో బిజెపికి 240 సీట్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఒక టివి చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రశాంత్ కిషోర్ మాట్లాడారు. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై తన అంచనాలు తప్పని అంగీక రించారు. 'బిజెపికి దాదాపు 300 సీట్లు వస్తా యని ఊహించాం. కానీ 240 సీట్లు వచ్చాయి. సుమారు 20 శాతం తప్పుగా అంచనా వేశాం' అని ప్రశాంత్ కిషోర్ అన్నారు. కాగా, లోక్‌సభ ఎన్నికల్లో తన అంచనాలను ప్రశాంత్ కిషోర్ సమర్థించుకున్నారు. బిజెపికి సీట్లు తగ్గినప్పటికీ సాధారణ ఓటరు సెంటి మెంట్ చాలా వరకు కచ్చితంగా ఉందని తెలి పారు. బిజెపి ఓటు శాతం స్థిరంగా ఉందని చెప్పారు. 'బిజెపి పట్ల ప్రజల్లో కొంత అసం తృప్తి, కోపం ఉంది. కానీ మోడీ పట్ల విస్తృ తమైన శత్రుత్వం లేదు' అని అన్నారు. ప్రధాని మోడీ సంకీర్ణ ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడపగలరని తెలిపారు. అలాగే మరో 20 నుంచి 30యేళ్ల వరకు దేశ రాజకీయాల్లో బిజెపి ఆధిపత్యంలో ఉంటుందన్నారు. మరోవైపు లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 99 సీట్లు సాధించినప్పటికీ ఆపార్టీ పని తీరు అం తగా మెరుగుపడలేదని ప్రశాంత్ కిషోర్ విమ ర్శించారు. కాంగ్రెస్‌కు లేదా రాహుల్‌గాంధీకి ఈ ఫలితాలు పునర్జీవంగా భావించకూడదని అన్నారు. 'కాంగ్రెస్ చరిత్రలో ఇది మూడో చెత్త ప్రద ర్శన. గతం కంటే ఆ పార్టీ ఎక్కువ సీట్లు సాధించింది. వారికి అవకాశాలు ఉన్నాయని ప్రస్తుత పరిణామాలు సూచిస్తున్నాయి. కానీ, పెద్దగా పునరాగమనం చెందలేదు' అని అన్నారు.

## అక్కడ ఓటమికి నాదే బాధ్యత

### కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికెశివకుమార్




**బెంగళూరు, జూన్8:** బెంగళూరు గ్రామీణ నియోజకవర్గం ఓటమికి వ్యక్తిగతంగా తనదే బాధ్యత అని ఉపముఖ్యమంత్రి డికెశివకుమార్ తెలిపారు. నగరంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బెంగళూరు గ్రామీణ నుంచి తన తమ్ముడు డికెసురేష్ ఓటమికి తన వ్యక్తిగత బాధ్యతగా భావిస్తున్నా అన్నారు. ఓటమి నుంచి కోలుకోవాల్సి ఉందన్నారు. ఓడినంత మాత్రాన మౌనంగా ఉండేది లేదన్నారు. కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లు ఒక్కటవుతా యని భావించా అన్నారు. మైనారిటీలు ఓట్లు మినహా, బిజెపి, జెడిఎస్‌కార్యకర్తల ఓట్లన్నీ వస్తాయని భావించామన్నారు. ఈ స్థాయిలో ఫలితం ఉంటుందని ఊహించలేదన్నారు. చెన్నపట్టణ ఎమ్మెల్యే స్థానానికి జరిగే ఉప ఎన్నికల్లో డికె సురేశ్ పోటీచేసే విషయం ఇంకా ప్రస్తావనకు రాలేదన్నారు. ఇప్పుడిప్పుడే ఓటమి నుంచి కోలుకుంటున్నామని పేర్కొన్నారు. ఓడిపోయామని ఇంట్లో కూర్చునేది లేదని, తనను నమ్మిన కార్యకర్తలు, ప్రజలకు శక్తిని నింపేలా పనిచేస్తా అన్నారు. కార్యకర్తల రక్షణకు ఏం చేయాలో పరిశీలిస్తామన్నారు. ఎంతోమంది పెద్ద నాయకులే ఓడిపోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. 14 స్థానాల్లో విజయం సాధిస్తామని భావించామన్నారు. ఒక్కస్థానం నుంచి 9 స్థానాలకు పెరిగామన్నారు. ఇంకా ఎక్కువ స్థానాలు లక్ష్యంగా ఉన్నా సాధ్యం కాలేదన్నారు. తన నియోజకవర్గ పరిధిలో డాక్టర్ సిఎన్ మంజునాథ్ గెలుపొందారని, ఇంత తేడా ఊహించలేదన్నారు. డికె సురేశ్ బాగా పనిచేశారని, ప్రభుత్వంపై వ్యతిరేకత లేదన్నారు. డాక్టర్ మంజునాథ్‌కు ఒక అవకాశం ఇవ్వాలని గెలిపించారని పేర్కొన్నారు. కనకపురలో 60 వేల మెజారిటీ వస్తుందని భావించామని కానీ సాధ్యం కాలేదన్నారు. ఫలితాల ద్వారా ప్రజలు ఇచ్చిన సందేశాన్ని అంగీకరిస్తానని తెలిపారు.

## మణిపూర్‌లో పోలీస్ అవుట్ పోస్టులపై మూకదాడి

# పలు ఇళ్లకు నిప్పు

**ఇంఫాల్, జూన్8:** మణిపూర్‌లో తిరుగుబాటు దారులు రెచ్చిపోయారు. పోలీస్ అవుట్‌పో స్టులపై దాడి చేశారు. పలు ఇళ్లకు నిప్పుపెట్టారు. జిరి బామ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బరాక్ నది ద్వారా సుమారు నాలుగు పడవల్లో తిరు గుబాటుదారులు వచ్చినట్లు పోలీసులు తెలి పారు. తొలుత ఛోటోబెక్రా అవుట్‌పోస్ట్‌పై దాడి చేసి నిప్పుపెట్టారని చెప్పారు. ఆ తర్వాత లాంటై ఖునౌ, మోధుపూర్‌లోని పోలీస్ అవుట్ పోస్టులపై కూడా దాడి చేశారని వెల్లడించారు. కాగా, నది వెంబడి ఉన్న అనేక గ్రామాలపై కూడా తిరుగుబాటుదారులు దాడి చేశారని పోలీసులు తెలిపారు. పలు ఇళ్లకు నిప్పు పెట్టి సంబరాలు చేసుకున్నారని చెప్పారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే మణిపూర్ పోలీస్ కమాండోలు జిరిబామ్‌కు చేరుకున్నారు. పోలీస్ పోస్టులపై దాడులు, ఇళ్లకు నిప్పుపెట్టిన మూకల కోసం గాలిస్తున్నారు. మరోవైపు 59 ఏళ్ల వ్యక్తిని కుకీ తిరుగుబాటుదారులు హత్యచేశారు. దీంతో మళ్లీ జాతి ఉద్రిక్తతలు చెలరేగాయి. ఈ నేప థ్యంలో జిరిబామ్ నగర శివార్లలో నివసిస్తున్న 250మంది మైతీ వర్గం ప్రజలను అస్సాం రైఫిల్స్ సిబ్బంది ఖాళీ చేయించారు.

## ఎన్డీయే గెలుపుతో వేలు నరుక్కుని కాళీమాతకు అర్పించిన బిజెపి కార్యకర్త!



**రాయ్‌పూర్, జూన్ 8:** లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో తొలుత కాంగ్రెస్ ట్రెండింగ్‌లో ఉండటంతో బిజెపి కార్యకర్త ఆందోళన చెందాడు. చివరకు ఎన్డీయే మెజారిటీ సీట్లు సాధించడంతో సంబపడిపోయాడు. కాళీమాత గుడికి వెళ్లి వేలు నరుక్కుని అమ్మవారికి అర్పించాడు. చత్తీస్‌గఢ్‌లోని బలరామ్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాల తొలి ట్రెండ్స్‌లో కాంగ్రెస్ ముందంజలో ఉండటంతో బిజెపి కార్యకర్త దుర్గేష్ పాండే ఆందోళన చెందాడు. స్థానిక కాళికాదేవి ఆలయానికి వెళ్లి బిజెపి గెలుపుకోసం ప్రార్థించాడు. కాగా చివరకు బిజెపి అత్యధిక సీట్లు సాధించడం, ఎన్డీయే కూటమికి మెజారిటీ స్థానాలు రావడంతో దుర్గేష్‌పాండే సంతోషం పట్టలేకపోయాడు. తిరిగి కాళీమాత ఆలయానికి వెళ్లాడు. ఎడమచేతి వేలు నరుక్కుని అమ్మవారికి సమర్పించాడు. ఇది గమనించిన కుటుంబసభ్యులు దుర్గేష్‌పాండేను ఆసుపత్రికి తరలించారు. మరోవైపు దుర్గేష్ చేతి నుంచి రక్తస్రావం ఆపేందుకు డాక్టర్లు ఆపరేషన్ చేశారు. చికిత్సలో జాప్యం వల్ల అతడు నరుక్కున్న చేతి వేలిని తిరిగి అతికించలేకపోయారు. ప్రస్తుతం దుర్గేష్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, అతడికి ప్రాణాపాయం తప్పిందని డాక్టర్లు వెల్లడించారు.

## ఒడిశా అసెంబ్లీకి తొలిసారి ఎన్నికైన ముస్లిం మహిళ



**భువనేశ్వర్, జూన్ 8:** ఒడిశా రాష్ట్ర అసెంబ్లీ చరిత్ర లోనే తొలిసారిగా ఓ ముస్లిం మహిళ ఎన్నిక య్యారు. కాంగ్రెస్ పార్టీ తరఫున కటక్ అసెంబ్లీ నుంచి సోఫియా ఫిర్దౌస్ గెలుపొందారు. భార తీయ జనతాపార్టీ అభ్యర్థి పూర్ణచంద్ర మహా పాత్రపై 8,001 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.సోఫియా ఫిర్దౌస్ వయసు 32 యేళ్లు. ఆమె తండ్రి మహ్మద్ మోఖీం. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు. మొన్నటి వరకు కటక్ నుంచి మహ్మద్ మోఖీం ఎమ్మెల్యేగా కొన సాగారు. తండ్రి స్థానంలో కూతురు సోఫియాకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించింది. ఫిర్దౌస్ కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ నుంచి సివిల్ ఇంజనీరింగ్ లో బిటెక్ పూర్తి చేశారు. బెంగళూరులోని ఐఐఎంబి నుంచి 2022లో ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం పూర్తి చేశారు. 2023లో కాన్ఫిడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా భువనేశ్వర్ చాప్టర్‌కు అధ్యక్షు రాలిగా ఎంపికయ్యారు. క్రెడాయ్ ఉమెన్స్ వింగ్ ఈస్ట్ జోన్ కో ఆర్డినేటర్‌గా ఆమె సేవలం దించారు. సిఐఐ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ భువనేశ్వర్ చాప్టర్‌కు కో చైర్మన్‌గా, ఐఎన్‌డబ్ల్యుఇసి ఇండియాకోర్ మెంబర్‌గా పనిచేశారు. ఆమె పారిశ్రామికవేత్త షేక్ మెరాజ్ ఉల్‌హక్‌ను వివాహం చేసుకుంది. 1972లో అదే నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహించిన ఒడిశా మొదటి మహిళా ముఖ్యమంత్రి నందిని సత్పతి అడుగుజాడల్లో ఆమె నడుస్తోంది.

## డెన్మార్క్‌లో అనూహ్య ఘటన.. ఏకంగా ప్రధానిపైనే దాడి



**కోపెన్‌హాగెన్, జూన్ 8:** ఐరోపా దేశం డెన్మార్క్ ప్రధాని మెటె ఫ్రెడ్రిక్సన్‌పై దాడి జరిగింది. ఏకంగా ప్రధానిపైనే దాడి జరగడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. రాజధాని నగరం కోపెన్ హాగెన్‌లో ఒక దుండగుడు ఈ ఘటనకు పాల్ప డినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొ న్నాయి. 'కోపెన్‌హాగెన్‌లోని కల్టోర్‌వెట్ ప్రాం తంలో ప్రధానిపై ఒక వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. భద్రతా సిబ్బంది వెంటనే ఆ దుండగుడిని కస్టడీలోకి తీసుకున్నారు. ఈ ఘటనతో ప్రధాని షాక్‌కు గురయ్యారు' అని ఫ్రెడ్రిక్సన్ కార్యాల యం అధికారిక ప్రకటనల విడుదల చేసింది. దాంతో భద్రతా సిబ్బంది ఆమెను అక్కడి నుంచి తీసుకెళ్లిపోయారు. అయితే ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఎలాంటి సమాచారం ఇవ్వ లేదు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తు న్నారు. ఐరోపా యూనియన్‌కు ఎన్నికలు జరుగుతోన్న తరుణంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. కొద్దివారాల క్రితం స్లొవేకియా ప్రధాన మంత్రి రాబర్ట్ ఫికోపై ఒక దుండగుడు కాల్పులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు.


# ఓటమికి భయపడి పారిపోయేవాడిని కాదు..

## రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్న ఫడ్నవిస్



**న్యూఢిల్లీ,జూన్ 8:** మహారాష్ట్ర లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి తక్కువస్థానాల్లోమాత్రమే గెలిచిందని, పార్టీ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామాచేయాలని హైకమాండ్‌కు నివేదించిన డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ తన నిర్ణ యాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది. రాజకీయా లనుంచి బాధ్యతలనుంచి పారిపోయే తత్వం తనది కాదని చెపుతున్న ఫడ్నవిస్ మాటలకు అర్థం అదేనని ఆయన సన్నిహితులు చెపుతు న్నారు. అమిత్‌షా జోక్యం చేసుకోవడం మహా రాష్ట్ర ప్రభుత్వంకోసం పనిచేయాలని కోరడంతో డిప్యూటి సిఎం తన మనసు మార్చుకున్నారని ఆయన వర్గీయులు చెపుతున్నారు. బిజెపి ఎన్ని కయిన ఎంపిలు అందరూ ఏకగ్రీవంగా ప్రధాని మోడీ పేరును ప్రతిపాదించారని, ప్రపంచం మొత్తం ఇపుడు నరేంద్రమోడీ పేరు మారుమో గుతున్నదని ఆయన అన్నారు. మహారాష్ట్రలో మేం అనుకున్న స్థానాలు గెలవలేకపోయామని, అయితే మా భవిష్యత్‌ప్రణాళిక మాకు ఉందని, ఈ సమావేశం నుంచే తమ ప్రణాళికలు షురూ చేస్తామని ఫడ్నవిస్ అన్నారు. బిజెపికి లోక్‌సభ ఎన్నికల పరంగా రాష్ట్రంలో తానే పర్యవేక్షణ చేసానని, అందువల్లనే తానే బాధ్యత తీసుకుని రాజీనామా చేయాలని భావించినట్లు తెలిపారు. తనను డిప్యూటి సిఎంపదవినుంచి తప్పించాలని హైకమాండ్‌ను కూడా కోరినట్లు తెలిపారు. తనను వదిలేసేనత విధానసభ ఎన్నికలకోసం క్షేత్రస్థాయినుంచి దృష్టిసారిసానతనని ఆయన చెప్పారు. కొందరు తాను అసంతృప్తిచెందానని భావించారని, కానీ నేను పారిపోయే వ్యక్తిని కాదని, నాకు స్ఫూర్తిఛత్రపతి శివాజీ అని ఉద్వేగంతో తీసుకున్న నిర్ణయం కాదని, నామదిలో నాకొక వ్యూహం ఉందని ఫడ్నవిస్ చెప్పారు. ఢిల్లీలో అమిత్‌షానుచేరి తన భావన వ్యక్తీకరించడం, ఆయన వీలుకాదు ఇప్పటినుంచే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సమాయత్తం చేయాలని సూచించడంతో తాను రాజీనామా నిర్ణయం వెనక్కి తీసుకున్నట్లు చెప్పారు. వచ్చే అక్టోబరులోనే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. నాకు ఒక్కనిమిషం కూడా కూర్చోవడం ఇష్టం ఉండదని, అందువల్లనే తన కార్యాచరణకు ఉపక్రమిస్తున్నట్లు ఫడ్నవిస్ చెప్పారు. 48 లోక్‌సభ స్థానాల్లో బిజెపి, షిండే శివసేన, అజిత్‌పవార్ ఎన్సీపీ మొత్తం 17స్థానాలుగెలుచుకుంటే మహావికాస్ ఆగాఢీ ఒక్కటే 30 స్థానాలు గెలిచింది. ప్రతిపక్ష కూటమికి అద నంగా రెండులక్షల ఓట్లువచ్చినా సీట్లసంఖ్యా పరంగా భారీ తేడా కనిపించింది. ఎన్నికలప రంగా ఎంవిఎ కూటమి విజయవం తంగా పట్టుసాధించింది. ఈసారి జరిగే ఎన్నికల్లో మళ్లీ ఈసంఘటనలు పునరావృతం కాకుండాచూస్తా మని అన్నారు. రాజ్యాంగపరి రక్షణకు మోడీ కట్టుబడి ఉన్నారని, ఆయన ప్రధాని అభ్యర్థిగా ఎంపికయ్యేముందు రాజ్యాంగ పీఠికకు నమ స్కరించి వేదికపైకి వెళ్లారని గుర్తుచేసారు. మరాఠా రిజర్వేషన్లు కూడా కొంత వెనుకబాటుకు కారణం అయ్యాయి. 1980 నుంచి మరాఠా రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ వచ్చారు. పరిశ్రమలు మహారాష్ట్ర బయటికి వెళ్లిపోతున్నాయన్నది కూడా ఒక వాదనగా వచ్చింది. ఉద్ధవ్‌థాకరే హయాంలోనే ఎక్కువ తరలిపోయాయన్న వాదనను ప్రచారంలోకి తీసుకురావడంలో బిజెపి పరంగా విఫలం అయ్యామని కూడా ఫడ్నవిస్ చెపుతున్నారు.

## నరేంద్రమోడీకి అభినందనలు చెప్పని పాక్..



**ఇస్లామాబాద్, జూన్ 8:** సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి మెజారిటీ సాధించి, మూడోసారి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధం అవుతోంది. మరోసారి నరేంద్రమోడీ ప్రధాని బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ తరుణంలో ప్రపంచవ్యాప్తంగా దేశాల అధినేతలు ఆయనకు అభినందనలు తెలియజేశారు. దాయాది దేశం పాకిస్థాన్ నుంచి మాత్రం ఎలాంటి స్పందనా రాలేదు. దీనిపై పాక్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ముంతాజ్ జాహ్రా బలోచ్ ఏమన్నా రంటే.. 'భారత్ ఎన్నికల ప్రక్రియలపై మేం మాట్లాడటానికి ఏమీ లేదు. ఇంకా అక్కడ అధికా రికంగా కొత్త ప్రభుత్వం ఏర్పడలేదు కాబట్టి.. ఇప్పుడే అభినందనలు చెప్పడం తొందరపాటే అవుతుంది' అని బలోచ్ వెల్లడించారు. నిర్మా ణాత్మక చర్చల ద్వారా వివాదాలను పరిష్కరిం చుకోవాలని పాక్ కోరుకుంటుందని చెప్పారు. దాయాది దేశంతో సత్సంబంధాలనే కోరుకుం టున్నట్లు భారత్ కూడా పలుమార్లు చెప్పింది. 'పాకిస్థాన్‌తో చర్చలకు తలుపులు మేం ఎప్పుడూ మూయలేదు. పెద్ద సంఖ్యలో ఉగ్రవాద కేంద్రాలు ఉన్న దేశంతో చర్చించాల్సి వస్తే.. ముఖ్యంగా దాని గురించే మాట్లాడాలి. ఇతరత్రా సమస్యలు ఉన్నా కూడా ప్రధానంగా ఉగ్రవా దంపైనే చర్చ ఉంటుంది' అని ఎస్. జైశంకర్ గతంలో వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆదివారం సాయంత్రం 7.15 గంటలకు రాష్ట్ర పతి భవన్‌లో జరిగే కార్యక్రమంలో మోడీ ప్రధా నిగా మూడోసారి ప్రమాణం చేయనున్నారు. దీనికి సంబంధించిన లాంఛనాలన్నీ పూర్తి చేశారు. అట్టహాసంగా ఏర్పాట్లు కొనసా గుతు న్నాయి. ఈ నెల 5న ఎన్డీయే పార్టీల నేతలు కలిసి నరేంద్రమోడీని తమ నాయకుడిగా ప్రక టించగా శుక్రవారం కూటమి ఎంపిలంతా సమా వేశమై ముక్తకంఠంతో ఆమోదముద్ర వేశారు.

09-6p6exHMNWJQE.qxd:09-6p6exHMNWJQE.qxd 01/01/01 9:24 AM Page 1





## మహా కవి శ్రీశ్రీ కుమారుడు శ్రీరంగం వెంకట రమణ కన్నుమూత


**విజయవాడ,జూన్8, ప్రభాతవార్తప్రతినిధి:** మహాకవి శ్రీశ్రీ ఏకైక కుమారుడు శ్రీరంగం వెంకటరమణ(59) మరణం పట్ల పలువురు ప్రముఖులు తీవ్ర విచారం వ్యక్తం చేసారు. ఆయనకు ఘన నివాళిని అర్పించారు. శ్రీశ్రీ ఏకైక కుమారుడు శ్రీరంగం వెంకటరమణ అమెరికాలో స్థిరపడ్డారు. ఆయన అనారోగ్య కారణాలతో అమెరికాలో కన్నుమూశారు. ఈ విషయాన్ని ఆయన బావమరిది గుంటూరుకు చెందిన ఆర్థోపెడిక్ వైద్యనిపుణుడు, గజల్ రచయిత డాక్టర్ రమణ యశస్వి మీడియాకు వెల్లడించారు. వెంకటరమణ భార్య మాధవి ఉమ్మడి గుంటూరు జిల్లా చిలకలూరిపేట సమీపంలోని గణపవరం గ్రామస్థురాలు. పాతికేళ్ల క్రితం అమెరికా వెళ్లిన వెంకటరమణ ఫైజర్ కంపెనీ పరిశోధన విభాగంలో పనిచేస్తున్నారు. వారి కుమారుడు శ్రీనివాసరావు, కుమార్తె కవిత అక్కడే చదువుకుంటున్నారు. శ్రీశ్రీ సతీమణి సరోజా శ్రీశ్రీకి ఎనభై ఏళ్ల వయసులో ఏకైక పుత్రుడు వెంకటరమణను కోల్పోవడం బాధాకరమని పలువురు సంతాపం తెలిపారు. ఏపీ పూర్వపు అధికార భాషా సంఘం అధ్యక్షుడు, ఎంఎల్‌ఏ మండలి బుద్ధప్రసాద్, ఎక్స్ రే సాహిత్య, సాంస్కృతి వేదిక అధ్యక్షులు కొల్లూరి, శ్రీశ్రీ సాహిత్యనిధి అధ్యక్షులు సింగపల్లి అశోక్‌కుమార్, కృష్ణా జిల్లా రచయతల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు, డాక్టర్ జీవి పూర్ణచంద్, మల్లెతీగ సాహితీ, సాంస్కృత సంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీ. నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బిక్కి కృష్ణ కలిమికొండ సాంబశివరావు తదితరులు సంతాపం వ్యక్తం చేసారు.

# వైఎస్సార్సీ ఓటమికి ఐప్యాక్ కారణం

### వలంటీర్ల వ్యవస్థతో కార్యకర్తలు దూరం : మాజీ డిప్యూటీ సీఎం కొట్టుసత్యనారాయణ



**ప్రభాతవార్త: తాడేపల్లిగుడెం:** వాలంటీర్ల వ్యవస్థతో పార్టీకి కార్యకర్తలు దూరం అయ్యారని వైసిపి ఓటమికి ఇది పెద్ద కారణమని రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. తాడేపల్లిగుడెం అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన ఎన్నికలు ఫలితాలపై కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఓటమికి గల కారణాలను సమీక్షించారు. వాలంటీర్ వ్యవస్థ ఐఫ్యాక్ నిర్వహకులు జగన్ చుట్టూ కోటరీగా చేరిన కొంతమంది అధికారులు ఆయనను తప్పుదోవ పట్టించారని అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని తనకు ఓటమి కొత్తకాదన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తాను ఏనాడు రిలాక్స్ కాలేదని నియోజకవర్గ అభివృద్ధికోసం నిరంతరం చిత్తశుద్దితో కృషిచేసానని అన్నారు. వ్యాపారాలను వదిలిపెట్టి రాజకీయాల్లో తాను ఎంతో పోగొట్టుకున్నానన్నారు అయిన తాను వెనక్కి తగ్గలేదని తగ్గే ప్రసక్తి కూడా ఉండదన్నారు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు మంజూరు చేయించి సాధించానన్నారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాల చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఇలా అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు మంజూరు చేయించి పనులు మొదలు పెట్టడానికి సిద్దంగా వున్నాయన్నారు తాను ఎల్లప్పుడు పార్టీ కార్యకర్తలకు అందుబాటులో వుంటానని భరోసా ఇచ్చారు. తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు ఫలితాల అనంతరం వైసిపి కార్యకర్తలు నాయకులపై దాడులకు పాల్పడడం దారణ మన్నారు ప్రజాస్వామ్యంలో గెలు పోటములు సహజమని దేనినైన స్పోర్టివ్‌గా తీసుకోవా లన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించిన రామోజీ: పవన్

**అమరావతి, జూన్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** అక్షర యోధుడు రామోజీరావు తుదిశ్వాస విడిచారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. అస్వస్థతతో ఆసుపత్రిలో చేరారని తెలిశాక కోలుకుంటారని భావించానని అన్నారు. రామోజీరావు ఇక లేరనే మాట ఆవేదన కల్గించిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. రామోజీ స్థాపించిన ఈనాడు పత్రికారంగంలో పెను సంచనలమని, అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించారని, ప్రజాపక్షం వహిస్తూ వాస్తవాలను వెల్లడిస్తూ, జనచైతన్యాన్ని కల్గించారని అన్నారు. వర్తమాన రాజకీయాలపై, పాలన తీరుతెన్నులపై విష్కర్షగా వార్తను అందించటమే కాదు.. ఆ వార్తలను ఉషోద యానికి ముందే పాఠకుడికి చేరేలా వ్యవస్థను ఏర్పాటు చేయటం రామోజీ దక్షతను తెలియజేసిం దన్నారు. ప్రజా ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలచారని, పత్రికాధిపతిగానే కాకుండా సినీనిర్మాతగా, స్టూడియో నిర్వాహకులుగా, వ్యాపారవేత్తగా బహుముఖంగా విజయాలు సాధించారనిపేర్కొన్నారు.

# సంగమేశ్వరంలో స్వల్పంగా పెరిగిన కృష్ణా జలాలు

**కొత్తపల్లి,జూన్ 8,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కృష్ణానది తీరాన వెలసిన సప్తనదుల సంగమేశ్వర ఆలయ సమీపంలో కృష్ణాజలాలు శనివారం రెండు అడుగుల మేర వరద నీరు చేరిందని సంగమేశ్వర ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ తెలిపారు. నైరుతి రుతుపవనాల వల్ల కురుస్తున్న వర్షాలకు ఎగువ నుంచి వరద నీరు వచ్చి చేరడంతో సంగమేశ్వరం వద్ద నీటి మట్టం పెరగడంతో శనివారానికి శ్రీశైల జలాశయ నీటిమట్టం 808 అడుగులకు చేరిందని భీమ లింగం ప్రాంగణంలో నీళ్ళు



చేరుకుంటున్నాయి. ఈ సంవత్సరం భీమలింగం దర్శనం ఉండదన్నారు. నీటిమట్టం దాదాపు 820 అడుగులు చేరుకోగానే సంగమేశ్వర ఆలయం ప్రాంగణంలో ఉండే సామాగ్రి చలువ పందిరాలు, క్యాలైన్ పైపులు గ్రిల్స్ కరెంట్ సామాగ్రి తరలిస్తామని పురోహితులు తెలిపారు.

## సీఎం తొలి సంతకంపై డీఎస్సీ అభ్యర్థుల ఆశలు

**కోట, జూన్ 8 ప్రభాతవార్త :** అధికారంలోకి వస్తూనే మెగా డిఎస్సీ పైనే తొలి సంతకం చేస్తానని ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. తాజా ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమి ఘన విజయం సాధించడంతో ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు ఇప్పుడు ఆ హామీ అమలుపై ఆశలు పెంచుకున్నారు. ఏ నలుగురు అభ్యర్థులు కలిసినా ఎన్ని పోస్టులుంటాయి.. ప్రకటన ఎప్పుడు ఉండవచ్చు.. పరీక్షలు ఎప్పుడు నిర్వహించడానికి అవకాశాలు ఉన్నాయనే చర్చ వినిపిస్తోంది. ఈ నెల 12న ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయన తొలి సంతకం డిఎస్సీపై చేస్తారని ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే కొందరు శిక్షణ కేంద్రాలకు పరుగులు తీస్తున్నారు. మరికొందరు సొంతంగా సన్నద్ధమవుతున్నారు. 2014-19లో తెలుగుదేశం ప్రభుత్వం రెండు డిఎస్సీలు నిర్వహించింది. 2014లో 10,313 పోస్టులు భర్తీ చేశారు. 2018లో 7,902 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చినా కోర్టు కేసుల కారణంగా పెండింగ్‌లో పడింది. దీనిపై అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఖాళీలు చాలా తక్కువని, పాఠశాలల్లో 23వేలకు పైగా ఖాళీలు ఉన్నాయని ఊదరగొట్టారు. అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్‌తో పాటు మెగా డిఎస్సీ నిర్వహిస్తామని ప్రచారం చేసుకున్నారు. అధికారంలోకి వచ్చాక దగా చేశారు. ఎన్నికలకు ముందు డిఎస్సీ అంటూ నాటకాలకు తెరలేపారు. 6,100 ఉపాధ్యాయ నియామకాల కోసం షెడ్యూలు విడుదల చేశారు. పరీక్షల కోసం ఫిబ్రవరి 25 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించారు. తర్వాత పలు కారణాలతో తేదీలు మార్చారు. ఇంతలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో డిఎస్సీ వాయిదా పడింది. టెట్ పరీక్షల ఫలితాలు విడుదల కాకుండా నిలిచిపోయాయి. తాజాగా ఎన్నికల కోడ్ ముగియడం, ఈ నెల 12న ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారం చేపట్టనుండటంతో అదేరోజు చంద్రబాబు మెగా డిఎస్సీపై తొలి సంతకం చేస్తారని అభ్యర్థులు ఆశిస్తున్నారు. జిల్లాలో ఉపాధ్యాయ పోస్టుల కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థులు 20వేల మందికి పైగా ఉన్నట్లు అంచనా.

# రామోజీరావు మృతి తెలుగు సమాజానికి తీరనిలోటు: నారాలోకేష్

**అమరావతి, జూన్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రామోజీ గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు మృతి తెలుగు సమాజానికి తీరనిలోటని టిడిపి జాతీయ ప్రధాన



కార్యదర్శి నారా లోకేష్ సంతాపం తెలిపారు. ప్రజాపక్షపాతి, అలుపెరుగని అక్షరయోధుడికి కన్నీటి నివాళులర్పిస్తున్నానని తెలిపారు. జనహితమే తన అభిమతంగా జీవితాంతం నిబద్ధతతో పనిచేసిన రామోజీరావు మనకు మార్గదర్శి అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు రామోజీరావు ఉద్యమస్ఫూర్తితో పనిచేశారని లోకేష్ పేర్కొన్నారు.

## రామోజీరావు మృతి బాధాకరం: అచ్చెన్నాయుడు

**అమరావతి, జూన్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రామోజీ గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. స్వయం కృషితోకష్టపడి అంచెలంచెలుగా ఎదిగిన ఆయన తెలుగు పత్రికా ప్రపంచంలో నవశకానికి నాంది పలికారని అన్నారు. ఈనాడు మీడియా ద్వారా నిజాలను నిర్భయంగా ప్రసారం చేసి సమాజాన్ని చైతన్యం చేశారని అన్నారు. ఈనాడు ముందడుగు ద్వారా సామాన్యులకు చేరువగా సమాచార హక్కుచట్టం, సుజలాం..సుఫలాం అంటూ పరిశుభ్రత కోసం ఊరూవాడా చైతన్యం వంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆయన మృతి, మీడియా రంగానికి, తెలుగుజాతికి తీరని లోటని అని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



## ప్రైవేటు ట్రావెల్స్ బస్సుదగ్ధం - ప్రయాణికులు క్షేమం

**ఉలవపాడు, జూన్ 8, ప్రభాతవార్త :** నేషనల్ హైవే 16లో ఉలవపాడు మండలం చాగల్లు పోలేరమ్మ గుడి సమీపాన శనివారం తెల్లవారుజామున 2.15 నిమిషాల సమయంలో చెన్నై నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న శ్రీ తులసి ట్రావెల్స్ స్లీపర్ కోచ్‌లో అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్ వలన మంటలు చెలరేగాయి. అది గమనించిన బస్సు సిబ్బంది వెంటనే బస్సులో ప్రయాణిస్తున్న 33 మంది ప్రయాణికులను సురక్షితంగా వెనకవైపు ఎమర్జెన్సీ డోర్‌ను ఓపెన్ చేసి ప్రయాణికులను కాపాడగలిగారు. అనంతరం ఫైర్ సిబ్బందికి ఫోన్ చేయగా ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటన తెలిసిన వెంటనే ఉలవపాడు పోలీసులు జరిగిన ఘటనపై సిబ్బందిని అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ బస్సులో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని వారు తెలియజేశారు.

## టిడిపి కేంద్ర కార్యాలయంలో రామోజీకి ఘననివాళి



శనివారం టిడిపి జాతీయ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పించిన అచ్చెన్నాయుడు, పార్టీనేతలు బొండా ఉమా,అశోక్‌బాబు తదితరులు

**అమరావతి, జూన్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నేతలు నివాళులర్పించారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, నక్కా ఆనంద్‌బాబు, బొండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, దువ్వారపు రామారావు, , ఎమ్మెల్యేలు కొండ్రు మురళి, దాట్ల స్బురాజు, ఎమ్మెస్ రాజు, పల్లె రఘునాథరెడి , పార్టీ నాయకులు లింగారెడ్డి, ఎవి రమణ, పార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు దారా నాయక్, ఆనంద్ సూర్య, అఖిల్, హసన్ బాషా, కృష్ణ, బుచ్చిరాం ప్రసాద్, శంకర్ నాయుడు తదితరులున్నారు.

## దాతల సహకారంతో బర్డ్‌లో రోగులకు కృత్రిమ అవయవాలు



**తిరుమల,జూన్ 8ప్రభాతవార్తప్రతినిధి:** యూకే సాంకేతిక సహకారంతో ఎండోలైట్ సంస్థ అత్యాధునిక సాంకేతిక సహాయంతో తయారుచేసిన కృత్రిమ అవయవాలను దాతల సహకారంతో తిరుపతి బర్డ్‌ఆస్పత్రిలో రోగులకు పంపిణీ చేశారు. శనివారం ఉదయం ఈ కార్యక్రమం బర్డ్ ఆస్పత్రిలో నిర్వహించి, 110మంది దివ్యాంగులకు అందజేశారు. తమిళనాడుధర్మపురికి చెందిన దాత సుబ్రమణియన్ బర్డ్ ఆస్పత్రిలో కృత్రిమ అవయవాల తయారీ కేంద్రం ఆధునీకరరణకు కోటి రూపాయలువిరాళంగా అందించడంతో ఎక్కువ మన్నికగల ఈ పరికరాలను ఆస్పత్రిలో సేవలకు నిదర్శనంగా అందించారు. వీటిని ధరించిన రోగులు సాధారణ వ్యక్తుల్లాగే అత్యంత సులభంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా నడవగలుగుతున్నారు. ఇదివరకు తాము జైపూర్ ఇతరప్రాంతాల్లో కృత్రిమ అవయాలను వినియోగించామని, వాటికంటే కూడా ఈ అవయవాలు సౌకర్యవంతంగా ఉన్నాయని రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## బంగారు తాపడానికి రూ.30లక్షలు విరాళాలు

**ఇంద్రకీలాద్రి, జూన్ 8, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయానికి బంగారు తాపడం పనులు చేపట్టి డోనార్ సెల్ ఏర్పాటు చేసినప్పటినుండి ఇప్పటివరకు రు.30,27,434లు విరాళాలు లభించినట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు శనివారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు తాపడం పనులకు భక్తులు మరిన్ని విరాళాలు అందించి దుర్గమ్మ కృపకు పాత్రులు కావాలన్నారు. దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి జి కొండూరుకు చెందిన శనగవరపు ఆంజనేయశాస్త్రి దంపతులు శనివారం రు.1,00,010లను విరాళంగా అందించారు. అలాగే దుర్గమ్మ ఆలయానికి జరిగే స్వర్ణతాపడం పనులకు రు.1,20,000లను విరాళంగా అనంతపురంకు చెందిన జ్వాలాపురం శ్రీకాంత్ మరియు ఆయన కుటుంబసభ్యులు శనివారం ఇఒ కెఎస్ రామారావుకు విరాళంగా అందించారు. దాతలకు



దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు తరువాత దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు. దుర్గమ్మను ఆరాధిస్తూ అందించే నృత్యనీరాజనాన్ని శనివారం భీమవరంలోని శ్రీ ఉమా మహేశ్వరి కూచిపూడి కళాక్షేత్రం కు చెందిన ఎ వైష్ణవి శిష్యబృందం అద్భుతమైన నృత్యవినా ్యస మందించి భక్తులను అలరించారు.

# కోట్లు దండుకున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డిని ప్రాసిక్యూట్ చేయాలి

### సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



**సత్యవేడు, జూన్ 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఖనిజ, ఇసుక, గ్రావెల్ వంటి సహజ వనరులను విచ్చలవిడిగా కొల్లగొట్టి కోట్లు దోచేసిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ప్రాసిక్యూట్ చేయాలని తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం డిమాండ్ చేశారు. రెండో సారి ఎమ్మెల్యేగా ఎన్నికైన కోనేటి ఆదిమూలం తొలి సారిగా శనివారం సత్యవేడుకు రావడంతో పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక ఓ కల్యాణ మండపంలో టీడీపీ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన టీడీపీ కార్యకర్తల ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ చట్ట విరుద్ధంగా కోట్లు దండుకున్న దొంగలు కొందరు విదేశాలకు పారిపోకుండా చూడాల్సిన అధికారులపై ఉందన్నారు. ఈ విషయాలు తాను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఇసుక ఖనిజ సంపద దోపిడీని తాను ప్రశ్నించినందుకే అసెంబ్లీ సీటు దక్కకుండా పెద్దిరెడ్డి అడ్డుపడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అయినా కూడా చంద్రబాబు తనను అక్కున చేర్చుకుని సత్యవేడు శాసన సభ స్థానానికి పోటీ చేసే అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఎలాగైనా తనను ఓడించాలన్న దుర్బుద్ధితో పెద్దిరెడ్డి కొందరిని ఎన్నికల బరిలోకి దించి పోటీ చేయించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అయితే అన్ని వర్గాల వారు పూర్తి సహకారం అందించడం వల్లే తన విజయం సాధ్యమైందన్నారు. ఇందులో టీడీపీ శ్రేణుల సమిష్టి కృషి ఎంతోఉందన్నారు. పైగా ఈసారి రాష్ట్రంలో సునామీ ప్రభంజనం రావడంతో టీడీపీ విజయ దుందుభి మోగించిందన్నారు. రాష్ట్ర ప్రజలు నిజాయితీకి పట్టం కట్టినట్లు ఆయన చెప్పారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటూ కంటికి రెప్పల కాపాడుకుంటానన్నారు. తుదిశ్వాస వరకు ప్రజాసేవకే తన జీవితం అంకితం అన్నారు. సంక్షేమ పథకాల అమల్లోను సమన్యాయం పాటించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాల లబ్ధి అందుతుందన్నారు. ఈ నేపథ్యంలో తన విజయానికి కృషి చేసిన పార్టీ శ్రేణులకు ప్రజలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఎమ్మెల్యే ఆదిమూలంను టీడీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం సత్యవేడు పట్టణ టీడీపీ నాయకుడు(కోళ్ళ చిన్న), జనసేన నాయకుడు బాల మురళీకృష్ణ, మదనంబేడు టీడీపీ పార్లమెంట్ యువత స్పోక్ పర్సన్ తులసి రామ్ ఎమ్మెల్యే ఆదిమూలంకు గజమాల వేసి శాలువతో సత్కరించారు. పలువురు డ్వాక్రా సంఘ మిత్రలు సత్కరించడం జరిగింది.

# ద్వారపాలకుల తలుపులకు బంగారుమలాం ఏదీ?

### 1.69కోట్ల రూపాయలు వ్యయం చేయడానికి ధర్మకర్తలమండలి నిర్ణయించినా ఆచరణకు రాలేదు

**తిరుమల,జూన్ 8ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన బంగారువాకిలిలో ద్వారపాలకులుగా ఉన్న జయవిజయుల తలుపులు బంగారుతాపడం చేయాలని తీసుకున్న నిర్ణయం ఇప్పటికీ ఆచరణకు నోచుకోలేదు. ఈ పనులు నూతనంగా ఏర్పాటుకానున్న ప్రభుత్వం హయాంలోని కొత్త ధర్మకర్తలమండలి ఆధ్వర్యంలో పున:సమీక్షిస్తారా అనే చర్చ మొదలైంది. ఈ పనులు చేపట్టేందుకు గత మార్చినెలలో 1.69కోట్ల రూపాయలు వ్యయం చేయడానికి ధర్మకర్తలమండలి నిర్ణయించింది. అయితే ఈ పనులు ఇంతవరకు ఆచరణకు రాలేదు. తిరుమలేశుని ఆలయంలోపల మహాద్వారం వాకిలి, గోపురం, ఆనందనిలయం బంగారుమయం వంటి బంగారుతాపడం పనులు చేపట్టాలని గతంలో అనేక పాలకమండళ్ళు నిర్ణయించినా ఆ దిశగా ఇప్పటివరకు పనులు మొదలుకాలేదు. ఈ నేపథ్యంలో గత టిటిడి పాలకమండలి ఆలయంలోపల బంగారువాకిలిలో ఉన్న జయవిజయుల తలుపులు బంగారుతాపడం



చేయాలని నిర్ణయించారు. ఈ పనులు పూర్తయితే ఆలయంలోపల బంగారువాకిలి తరహాలో జయవిజయులు కొలువైన తలుపులు కూడా మరింత తళతళ మెరిసిపోతుందని భావించారు. అయితే కార్యాచరణ అమలుకాలేదు. ప్రస్తుతం దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న భక్తులు అన్ని రకాల దర్శనాలలో మహాలఘు విధానం జయవిజయుల వరకే అనుమతిస్తున్నారు. భక్తులు తదేకంగా గోవిందా...గోవింద నామాలతో కులశేఖరపడికి సమీపంలో కొలువైన దివ్యమంగళరూపాన్ని వీక్షించి తమ జీవితం ధన్యంచేసుకుంటున్నారు. వీరంతా కూడా జయవిజయుల వరకే అనుమతించబడుతున్నారు. ఇక్కడ తలుపులు కూడా కొంత బంగారుపూత తగ్గిందనేది భక్తుల సమాచారం. ఈ నేపథ్యంలో ఈ తలుపులు బంగారుతాపడం చేపట్టి మరింతగా స్వామివారి సేవలో తరించాలనేది నిర్ణయించారు. బంగారుస్వామిగా కీర్తింపబడుతున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ద్వారాలు బంగారుతాపడం మయం చేయాల్సిన పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయనేది భక్తుల్లో వినిపిస్తున్న ప్రశ్నలు. రెండేళ్ళక్రిందట అప్పటి పాలకమండలి తీర్మానం చేసినా ఈ పనులు నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. వెంకన్న ఆలయంలో మహద్వారం నుంచి బంగారువాకిలి, గోపురం బంగారుతాపడం చేయాలని ,ఈ పనులు వైఖానస ఆగమోక్తంగానే చేపట్టేందుకు కూడా పాలకమండలి నిర్ణయించింది. ప్రధానమైన మహద్వారం ప్రవేశం నుంచి వెండివాకిలి, బంగారువాకిలి, ఆలయ గోపురాలు ముఖ్యమైనవి, ఇందులో మహద్వారం గడపలకు, తలుపులు ఎప్పుడో కొన్ని దశాబ్దాల క్రిందట బంగారుతాపడం చేశారు. దీంతో ఇప్పుడు ఇవి చూడటానికి కొంత పేలవంగా కనిపిస్తున్నాయి.

# కాలసర్పదోష పూజలతో ఆలయం కిటకిట



**శ్రీకాళహస్తి,జూన్ 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం వారాంతపు రద్దీ చోటు చేసుకుంటుంది. శనివారం అధికారికంగా అందించిన సమాచారం మేరకు సాయంత్రానికి 26వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దీంతో ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో మార్మోగింది. ఉదయం నుంచి సన్నిధివీధిలోని మూడువ, నాల్గవ గేట్ వద్ద తీవ్ర రద్దీ ఏర్పడింది. రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి భక్తులు తీవ్ర నిరీక్షణ చేయాల్సి వచ్చింది. గత రెండు రోజులుగా ఆలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకునే మండపాల్లో తట్టలకు స్వస్తి చెప్పారు. కొత్త ప్రభుత్వంలో గెలిచిన శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఆలయంలో పారదర్శక పరిపాలన అందించుటకు పలు సంస్కరణలను సూచించారు. అవి అమలు జరుగుతున్నాయి. శనివారం ఆలయానికి వచ్చిన భక్తులు ప్రశాంతంగా దర్శనాలు చేసుకుంటున్నారు. ఈవిషయంమే స్థానికులు కూడా చెబుతున్నారు. రూ.200 దర్శన టిక్కెట్లు 1407 రూ.50ల టిక్కెట్లు 2878 విక్రయించినట్లు సమాచారం గతంలో ఈ ఆదాయం కూడా దళారుల జేబుల్లో పోయేది. శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి విఐపిల పేరుతో దళారుల దోపిడికి చెక్ పెట్టారు. దాంతో పిఆర్‌ఒ కార్యాలయం వద్ద ఉన్న సిబ్బంది టిక్కెట్లు కొనుగోలు చేసి వెళ్ళటం వల్ల ఆలయ ఆదాయం పెరుగుతుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది. శనివారం అందిన సమాచారం మేరకు టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్నారు.

09-6P7exHMNWJQE-ff.qxd:09-6P7exHMNWJQE-ff.qxd 01/01/01 11:05 AM Page 1



# సార్వా పెట్టుబడికి వరి రైతుల ఎదురుచూపు

## ఎకౌంట్‌లకు జమ కాని దాళ్వా సొమ్ము

**ప్రభాతవార్త: నరసాపురం:** మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికలు వరి రైతుకు సమస్యగా మారింది. ఏలూరు, పశ్చిమ జిల్లాలలో వరి రైతులకు మిల్లులకు తోలిన ధాన్యం సొమ్ము ఇంతవరకు వారి ఎకౌంట్‌లకు జమ కాక పోవడంలో ఆందోళన చెందుతున్నారు. ఒకవైపు సార్వా పంట సమయం ముంచు కోస్తుంది తొలకరి జల్లులు కూడా పడ్డాయి. కాలువలకు నీరు వదిలారు. గత వారం రోజులుగా ఎండల తీవ్రత తగ్గి వాతావరణం కూడా చల్లబడింది. నేల నీటితో తడిచి గుల్లబడింది ఈ సమయంలో వరి ఆకుమడికి దుక్కుల పని చేసుకుని ముందుకు సాగటానికి రైతు చేతిలో చిల్లిగవ్వలేదు ఏలూరు, పశ్చిమ జిల్లాలలో 5.5 లక్షల ఎకరాలలో వరి సాగవుతోంది. 10 నుండి 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తోంది. మే 13వ తేదీన ఎన్నికలు జరిగాయి ఏప్రియల్ చివరి వారం వరకు రైతులకు ధాన్యం అమ్ముకొనేందుకు పెద్దగా ఇబ్బందులు రాలేదు మే మొదటివారం నుండి సంచుల సమస్య మొదలైంది ఎన్నికలు అయ్యాక ధాన్యం రైతును పట్టించుకున్న దిక్కులేదు. మే రెండవ పక్షంలో రెమాన్ తుఫాన్ అలజడితో కొన్ని మండలాల్లో ధాన్యం తడిచిపోయింది రైతులు ఆరబెట్టుకునే నానా ఇబ్బందులుపడి ఎట్టికేలకు ధాన్యాన్ని రవాణ చేశారు కానీ ఏప్రియల్ 25 నుండి డెల్టాలో వరి రైతులకు ధాన్యం సొమ్ము వారి ఖాతాలోకి రావడంలేదు ఎన్నికలు తతగం ఓట్ల లెక్కింపు పనుల్లో అధికారులు తలమునకలై పోయారు లెక్కింపు పూర్తయి నాయకులు విజయోత్సవాలు జరుపుకుంటున్నారు. బొకేలు, గజమాలలు అందుకునే సందట్లో ఉన్నారు. రైతుల చెప్పుకుందామన్నా వినేందుకు అధికారులు గానీ నాయకులు గానీ అందుబాటులో లేరు ఈ మధ్యన వరి రైతులు నలిగిపోతున్నారు సార్వా పెట్టుబడికి పైసాలేక అగచాట్లు పడుతున్నారు దాదాపు 40 నుండి 50 రోజులుగా ధాన్యం రవాణచేసి దాళ్వా సొమ్ముకోసం ఎదురుచూస్తున్నారు కొత్త ప్రభుత్వం 12వ తేదిని గానీ ప్రమాణ స్వీకారం చేయరు ఆ తర్వాత మంత్రుల కేటాయింపు అధికారులకు కుర్చీల కేటాయింపు జరగాలి అంతవరకు రైతులకు ఎదురుచూపు తప్పదని ఆవేదన చెందుతున్నారు.

# దక్షిణాది నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రత్యేక రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, జూన్ 8 ప్రభాతవార్త** దక్షిణాధి నుంచి వివిధ ప్రాంతాల మధ్య తిరిగే పలు రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. రైల్వే జోన్‌లోకి సికింద్రాబాద్ డివిజన్, ఖాజీపేట-బల్హార్షా సెక్షన్ ఆసిఫాబాద్-రెచ్ని స్టేషన్‌ల మధ్య పూర్తి అయిన మూడవ రైలు మార్గాన్ని రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానం చేసే సాంకేతిక పనులను ఇరవై రోజులపాటు యుద్ధ ప్రాతిపదికన చేపట్టనున్న కారణంగా ఈ మార్గంలో తిరిగే రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇప్పటికే రెగ్యులర్ రైలు సర్వీసులను రద్దు చేసిన రైల్వేశాఖ, తాజాగా ప్రత్యేక రైలు సర్వీసులను కూడా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**రద్దు చేసిన ప్రత్యేక రైళ్లు :** ఈ నెల 22, 29 జులై 6 తేదీల్లో శనివారాల్లో మధురై నుంచి జాబల్ పూర్‌కు బయల్దేరే నెంబర్ 02121 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 20, 27, జులై 04 తేదీల్లో జాబల్‌పూర్ నుంచి మదురైకు బయల్దేరే నెంబర్ 02122 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశారు. ఈ నెల 21, 28 తేదీల్లో శుక్రవారం హైదరాబాద్ నుంచి గోరఖ్‌పూర్‌కు బయల్దేరే నెంబర్ 02575 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 23, 30 తేదీల్లో ఆదివారాల్లో గోరఖ్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 02576 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 20, 27, జులై 04 తేదీల్లో గురువారాల్లో దానాపూర్ నుంచి బెంగళూరు బయల్దేరే నెంబర్ 03247 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 22, 29 జులై 06 తేదీల్లో శనివారాల్లో బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03248 ఎక్స్‌ప్రెస్‌ను, ఈనెల 23, 24, 30 జులై 01 తేదీల్లో ఆది, సోమవారాల్లో దానాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 03251 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 25, 26, జులై 02, 03 తేదీల్లో మంగళ, బుధవారాల్లో బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03252 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 25, జులై 02 తేదీల్లో మంగళవారాల్లో దానాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 03259 ఎక్స్‌ప్రెస్‌ను, ఈనెల 27, జులై 04 తేదీల్లో బెంగుళూరు ను ంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03260 ఎక్స్‌ప్రెస్ సర్వీసులను రద్దు చేసారు. ఈ నెల 20, 27 తేదీల్లో గురువారాల్లో అలహాబాద్‌లోని సుబేదార్ గంజ్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 04121 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 22, 29 తేదీల్లో శనివారాల్లో సికింద్రాబాద్ నుంచి అలహాబాద్‌లోని సుబేదార్ గంజ్‌కు బయల్దేరే నెంబర్ 04122 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 23, 30 తేదీల్లో ఆదివారాల్లో అలహాబాద్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 04131 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 26, జులై 03 తేదీల్లో బుధవారాల్లో బెంగుళూరు నుంచి అలహాబాద్‌కు బయల్దేరే నెంబర్ 04132 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 25, జులై 02 తేదీల్లో మంగళవారాల్లో ముజఫర్‌పూర్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 05293 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 27, జులై 04 తేదీల్లో గురువారాల్లో సికింద్రాబాద్ నుంచి ముజఫర్‌కు బయల్దేరే నెంబర్ 05294 ఎక్స్‌ప్రెస్‌ను, ఈనెల 22, 29 తేదీల్లో శనివారాల్లో గోరఖ్‌పూర్ నుంచి జడ్చర్లకు బయల్దేరే నెంబర్ 05303 ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 24, జులై 01 తేదీల్లో సోమవారాల్లో జడ్చర్ల నుంచి గోరఖ్‌పూర్‌కు బయల్దేరే నెంబర్05304 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 21, 28, జులై 05 తేదీల్లో శుక్రవారాల్లో కొచ్చిన్ నుంచి హజరత్‌నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్06071 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 24జులై 01, 08 తేదీల్లో సోమవారాల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి కొచ్చిన్‌కు బయల్దేరే నెంబర్ 06072 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశారు. ఈ నెల 22, 29 తేదీల్లో శనివారాల్లో యశ్వంత్ పూర్ నుంచి గయకు బయల్దేరే నెంబర్ 06217 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 24, జులై 01 తేదీల్లో సోమవారాల్లో గయ నుంచి యశ్వంత్‌పూర్‌కు బయల్దేరే నెంబర్ 06218 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 24, జులై 01

తేదీల్లో సోమవారాల్లో బెంగళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్06509 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 26, జులై 03 తేదీల్లో బుధవారాల్లో దానాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్06510 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశామన్నారు.

# కేంద్రంలో కింగ్ మేకర్ రాష్ట్ర ప్రయోజనాలకే ప్రాధాన్యతను ఇస్తారా!

**విజయవాడ, జూన్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రంలో కింగ్ మేకర్‌గా చంద్రబాబు నిలిచారని జాతీయ రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఆయన రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎలాంటి వ్యూహంతో ముందుకెళ్లబోతున్నారనే అంశంపై రాష్ట్రంలోను, హస్తినలోను కీలక చర్చాంశంగా మారింది. చంద్రబాబు తనకు దక్కిన అవకాశాన్ని ఉపయోగించుకుని ఏపీకి ప్రత్యేక హోదా, రాజధాని నిర్మాణం, పోలవరం వంటి వాటిపై తెలుగుదేశం పార్టీ కేంద్రం నుంచి స్పష్టమైన హామీ తెచ్చుకుంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. 2019 ఎన్నికల్లో కేవలం మూడంటే మూడు ఎంపీ సీట్లు, 23 అసెంబ్లీ స్థానాలకే టీడీపీ పరిమితమైంది. ఆ పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకమనే అభిప్రాయాలను కొట్టి పారేస్తూ టీడీపీ ఐదేళ్ల తిరిగేసరికి చారిత్రక విజయం అందుకుంది. జనసేన, బీజేపీతో కలిసి ఊహించని గెలుపు సొంతం చేసుకుంది. ఈ



ఎన్నికలు టీడీపీకి పునర్ వైభవం తెచ్చాయి. రాష్ట్రంలో అధికారాన్ని అందుకోవడమే కాదు జాతీయ రాజకీయాల్లోనూ చంద్రబాబు చక్రం తిప్పడానికి అవకాశం కల్పించాయి. మరి, కింగ్ మేకర్ గా మారిన టీడీపీ అధినేత ఏం చెయ్యబోతున్నారు.. కేంద్రం నుంచి రావాల్సిన నిధులను ఎలా రాబట్టబోతున్నారు.. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎలాంటి వ్యూహంతో ముందుకెళ్లబోతున్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటులో టీడీపీ మద్దతు కీలకం కావడంతో కీలక మంత్రి పదవుల కోసం టీడీపీ పట్టుబడుతున్నట్లు ప్రచారం సాగింది. తమకు పదవులు ముఖ్యం కాదని, రాష్ట్ర ప్రయోజనాలు నెరవేర్చడమే అంతిమ లక్ష్యం అని చంద్రబాబు ప్రకటించారు. దీంతో చంద్రబాబు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రాష్ట్ర ప్రయోజనాలకు ప్రాధాన్యతను ఇచ్చే దిశలో ఆలోచన చేస్తున్నారంటున్నారు. ఏపీకి, ప్రత్యేక హోదా, రాజధాని నిర్మాణం, పోలవరం వంటి వాటిపై టీడీపీ కేంద్రం నుంచి స్పష్టమైన హామీ తెచ్చు కుంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాష్ట్రానికి అవసరమైన వాటి కోసం పట్టుపట్టడం తప్ప రాజకీయంగా టీడీపీ కేంద్రం నుంచి స్పష్టమైన హామీ తెచ్చుకుంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. టీడీపీ బెదిరింపులకు దిగ బోదని, మిత్రపక్షంగా ఉంటుందని భావిస్తున్నారు

# తిరుమల సమాచారం

## 11న అయోధ్యకాండ అఖండపారాయణం



**తిరుమల, జూన్ 8ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం సాక్షాత్తు కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై 11వతేదీ ఉదయం మంగళవారం 11వ విడత అయోధ్య అఖండపారాయణం162 శ్లోకాలతో చేపట్టనున్నారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు సాగే ఈ అఖండ పారాయణంలో 40వ సర్గనుండి 44వసర్గ వరకు 162 శ్లోకాలు, యోగవాశిష్టం, ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు ఆద్యంతం భక్తిభావాన్ని చాటనున్నాయి. వేదపండితులు అఖండ పారాయణం చేయనున్నారు.

## వారాంతంతో భక్తజనసంద్రంగా తిరుమల -సర్వదర్శనానికి 20గంటలుపైనే

**తిరుమల, జూన్8 ప్రభాత వార్తప్రతినిధి:** వేసవి సెలవులు ముగింపుకు వస్తుం డటం... వారాంతం , వరుస సెలవులతో ఏడుకొండలు భక్తజన సంద్రంగా మారాయి. రెండవ శనివారం, ఆదివారం రావడంతో శనివారం ఉదయానికే తిరుమలలో అన్ని కంపార్టుమెంట్లు నిండి



పోయి ఆలయం వెలుపల భక్తుల క్యూలైన్లు చేరాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీగా చేరుకుంటున్నారు. టోకెన్‌లేని భక్తులకు వెంకన్న దర్శనానికి 20గంటలపైగానే భక్తులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది. ఈ రద్దీ ఇలాగే మరో వారం రోజులు కొనసాగుతుందని టిటిడి వర్గాల అంచనా. శనివారం సాయంత్రానికి 48వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. మరో 20వేల మంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుం దన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే, ఎంపి

**తిరుమల, జూన్ 8ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నామని తెలంగాణా కాంగ్రెస్ నేతలు ఎంపి గడ్డం వంశీకృష్ణ, ఎంఎల్ఎ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఇటీవల జరిగిన ఎంపి ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అనూహ్య విజయం సాధించిందన్నారు. ఢిల్లీలోని బిజెపి ప్రభుత్వం, మోదీ పాలనపై ప్రజలు విశ్వాసం కోల్పోతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణా అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం తెలంగాణా కాంగ్రెస్ ఎంపి గడ్డం వంశీకృష్ణ, ఎంఎల్ఎ



గడ్డం వివేక్ వెంకటస్వామి కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## స్వామిని దర్శించుకున్న టిడిపి నేత గంటా రవితేజ




**తిరుమల, జూన్ 8ప్రభాతవార్తప్రతినిధి :** తెలుగుదేశం కూటమి పార్టీల విజయంతో ఏర్పాటుకానున్న ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం అన్ని విధాలా ముందుకెళుతుందని గంటా రవితేజ తెలిపారు. రాష్ట్రప్రజలు చంద్రబాబును విశ్వసించారని, ఆయనపై నమ్మకంతోనే భారీ మెజార్టీ ఇచ్చారన్నారు. శనివారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలి

### - సేవాభావంతో వ్యవహరించండి - ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

**తిరుమల, జూన్ 8ప్రభాత వార్త ప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు... కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమలకు నిత్యం లక్షలాదిమంది భక్తులు వస్తున్నారని, వారిపట్ల మర్యాదపూర్వకంగా మెలగాలని తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు హితవు చేశారు.



భగవంతుని సన్నిధిలో విధులు నిర్వహిస్తూ భక్తులకు సేవచేయడం ఆ స్వామివారికి సేవ చేసినట్లేనని భావించాలన్నారు. తిరుమలలో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది భక్తులతో మర్యాదపూర్వకంగా, హుందాగా వ్యవహిరంచాలన్నారు. తిరుపతి జిల్లా పోలీసుల ఖ్యాతిని ప్రపంచస్థాయికి పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందని నిర్దేశం చేశారు. తిరుమలలో భక్తులభద్రతతోబాటు శాంతి భద్రతల పర్యవేక్షణ , క్రౌడ్ కంట్రోల్ అంశాలను గమనించారు. సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో శనివారం ఉదయం తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తిరుమలకు విచ్చేశారు. ఆయన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా తిరుమలలోని పోలీసు కాంప్లెక్స్‌ను, అక్కడ ఉన్న పోలీసు స్టేషన్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తిరుమల దివ్యక్షేత్రమని, ఇక్కడకు వచ్చే భక్తులకు సంయమనంతో, సేవాభావంతో సేవలందించాలన్నారు. భక్తులు అలసిపోయి సేదదీరే సమయాల్లో వారి విలువైన వస్తువుల సంచులను, మొబైల్‌ఫోన్‌లు, నగదు చోరీ చేసి జీవనం సాగించే వారిపై నిఘా ఉంచాలని, కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. భక్తుల భద్రతకు పటిష్టమైన నిఘా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. తిరుమలలో స్థానికులు, వ్యాపారులు నివాసముంటున్న బాలాజీనగర్‌లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేకుండా నిలువరించాలని స్పష్టం చేశారు. ఉపాధి కోసం దేశంలోని పలురాష్ట్రాలనుండి వస్తున్న భవన నిర్మాణ కార్మికులు, తాపీ మేస్త్రీల వివరాలు పోలీసుస్టేషన్‌లో నమోదు చేసి, వారి కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు. ఈ సందర్భంగా తిరుమలలో నేరాల నియంత్రణ, భక్తుల భద్రతపై స్పష్టమైన నిర్ధేశాలు చేశారు. తిరుమల అదనపు ఎస్పీ శివరామిరెడ్డి, తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీలు వెంకటాద్రి, శ్రీనివాస ఆచారి, రవీంద్రారెడ్డి, తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్, 2టౌన్ సిఐ సత్యనారాయణ , ఎస్ఐలు పాల్గొన్నారు.

# రామోజీరావుకు నివాళులర్పించిన శ్రీరాం రాజగోపాల్, తంగిరాల సౌమ్య

**జగ్గయ్యపేట, జూన్ 8, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ నుండి మూడోసారి విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)కు ప్రతినిత్యం వందలాదిగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు, పార్టీ కార్యకర్తలు, జనసేన, బిజెపి కార్యకర్తలు తరలివస్తూ అభినందనలతో తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఈనెల 4వ తేదీన విజయం వరించిన నాటి నుండి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తూ తరలివస్తున్న కార్యకర్తలు, ప్రజలతో రాజగోపాల్ నివాసం కిటకిటలాడుతోంది. అంతే కాకుండా పలు గ్రామాలకు చెందిన అభిమానులు, మహిళలు పుణ్యక్షేత్రాలకు పాదయాత్రలు చేస్తూ రాజగోపాల్ గెలుపుకు మొక్కులు చెల్లిస్తున్నారు. మున్నెన్నడూ లేనివిధంగా ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలకు శ్రీరాం రాజగోపాల్ బ్రదర్స్ తన్మయులవుతున్నారు. మహిళలు కూడా భారీ సంఖ్యలో రాజగోపాల్ నివాసానికి వచ్చి రాజగోపాల్‌తోపాటు ఆయన సతీమణి శ్రీదేవి (అమ్మాజీ)లతో సెల్ఫీలు దిగుతూ ఆనందపారవశ్యులవుతున్నారు. తెలుగు జర్నలిజంలో అద్భుతాలు సృష్టిస్తూ బహుముఖ ప్రజ్ఞతో కీర్తిగడించిన రామోజీరావు ఆకాల మరణానికి చింతిస్తూ శ్రీరాం రాజగోపాల్, నందిగామ విజేత తంగిరాల సౌమ్య శ్రద్ధాంజలి ఘటించారు. శనివారం రాజగోపాల్ నివాసానికి విచ్చేసిన సౌమ్య ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్నో కుటుంబాలకు ఉపాధులు కల్పించి మీడియా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన రామోజీరావు మరణం తమను దిగ్భ్రాంతికి గురిచేసిందని వారు నివాళులర్పించారు. కాగా జగ్గయ్యపేట ప్రెస్‌క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు అలంకరించి తమ ప్రగాఢ సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం రాజగోపాల్ హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీకి వెళ్ళి రామోజీ రావు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల సమర్పించి నివాళు



జగ్గయ్యపేటలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పిస్తున్న జగ్గయ్యపేట అసెంబ్లీ విజేత శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), నందిగామ అసెంబ్లీ విజేత తంగిరాల సౌమ్య

లర్పించారు. కాగా ఎన్‌టిఆర్ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ కూడా జగన్ మో హనరెడ్డి అరాచక పాలనపై చెంప చెళ్ళు మనిపించేలా ప్రజలు తీర్పునిచ్చారు : జగ్గయ్య పేట అసెంబ్లీ విజేత శ్రీరాం రాజగోపాల్ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు విజ్ఞతతో వైఎస్ జగన్‌మోహనరెడ్డి అరాచకపాలనపై చెంప చెళ్ళుమనిపించేలా తీర్పునిచ్చారని, రాబోవు రోజుల్లో చంద్రబాబువంటి ఒక విజనరీ పరిపాలన ఎలా ఉంటుందో చూస్తారని జగ్గయ్యపేట అసెంబ్లీ విజేత శ్రీరాం రాజగోపాల్ అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో తనను అభినందించేందుకు విచ్చేసిన అంగన్‌వాడీలు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది, పలు ప్రభుత్వశాఖల సిబ్బంది, డ్రీమర్ స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ అంగన్‌వాడీ సిబ్బంది అంతా తనకు అక్కచెల్లెమ్మలన్నారు. మీకు ఏ కష్టం, సమస్య వచ్చినా తనకు తెలియజేయాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానన్నారు. అలాగే పిఆర్‌టియు, పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఉపాధ్యాయులు రాజగోపాల్‌ను కలుసుకుని అభినందనలు తెలిపారు. విద్యా వ్యవస్థకు ప్రతిబంధకంగావున్న జిఓ నెం.117 రద్దుచేయించాలని ఉపాధ్యాయులు కోరగా అందకు రాజగోపాల్ స్పందిస్తూ తాను విద్యావ్యవస్థ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఆరు నెలల క్రితమే గెలుపు ఖాయమైందని, ఆధిక్యత ఎంత వస్తుందనే ముందు నుంచి తాము ఆలోచించామన్నారు.

చెడుపై మంచి విజయం సాధిస్తుందని ప్రజలు మరొకసారి నిరూపించారన్నారు. తనకు అపూర్వ విజయాన్ని అందించిన ప్రజలకు రుణపడి ఉంటానన్నారు.

# భారీ ఏర్పాట్లు

>> ప్రద్యుమ్న మాట్లాడుతూ ప్రధానసభ ప్రాంగణంలో ముళ్ళపొదలు తొలగించి, చదును చేసే పనులు వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. వేదిక, బారీకేడింగ్, బ్లాక్‌ల విభజన, పారిశుద్ధ్యపనులు పక్కాగా చేయాలన్నారు. కార్యక్రామానికి వచ్చే ప్రముఖులకు వసతి, పాసులు ఏర్పాటు చేయాలని సూచించారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా చూడటంతోపాటు, విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. సభకు వచ్చే అతిధులు, ప్రజలకు తాగునీరు, మజ్జిగ, పాకెట్లు, ఆహారము ఏర్పాటు చేయాలన్నారు. ప్రముఖులకు, మీడియాకు అవసరమైన సీటింగ్ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. పార్కింగ్ ప్రదేశాల నుండి సభకు వచ్చేందుకు వీలుగా అప్రోచ్‌రోడ్లు నిర్మించాలని ఆదేశించారు. ప్రధానమంత్రి,

ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, విమానాశ్రయం నుండి సభావేదిక వద్దకు రాకపోకలు సాగించేందుకు అంతరాయం లేకుండా పక్కా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గవర్నర్ రాకపోకలకు ఆటంకం లేకుండా చూడాలన్నారు. సభా ప్రాంగణంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచటంతోపాటు, అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈసమావేశంలో ఏలూరు ఎస్పీ మేరీ ప్రశాంతి, జేసిలు గీతాంజలీశర్మ, సంపత్‌కుమార్, డిఐజి గోపీనాథ్‌జెట్టి, విజయవాడ మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్‌పుండార్కర్, విజయవాడ డిసిపి అధిరాజ్ ఎస్.రాణా, గన్నవరం విమానాశ్రయం డైరెక్టర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విపక్ష నేతగా రాహుల్

>> నేతలుప్రశంసించారు. ఎఐసిసి చీఫ్ మల్లిఖార్జున్‌ఖర్గే అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ చీఫ్ సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, మనీష్ తివారి, డికె శివకుమార్, రేవంత్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. సమావేశం తర్వాత కాంగ్రెస్ ఎంపి ప్రమోద్ తివారి మాట్లాడుతూ రాహుల్ గాంధీ లోక్‌సభలోప్రతిపక్ష నేత అవుతారని, వర్కింగ్ కమిటీ విజ్ఞప్తిని ఆయన స్వీకరిస్తారని అన్నారు. భయమెరుగని నాయకుడని, సాహసోపేతమైన నిర్ణయాలతో ముందుకువెళతాడని ఆయన ప్రశంసించారు. సమావేశానికి ముందే అనేక మంది నాయకులు రాహుల్‌ను ఎల్వోపీగా ఉండాలని కోరుతూ నినాదాలుచేసారు. 140 కోట్లమందిప్రజానీకం డిమాండ్‌ను తాము వినిపిస్తున్నామని రాహుల్‌గాంధీ ప్రతిపక్ష నేతగా కొనసాగాలని కోరారు. కాంగ్రెస్ ఎంపి సుఖ్జీందర్‌సింగ్ రణ్‌ధావా మాట్లాడుతూ ప్రధానికి లోక్‌సభలో స్పందించే నేత రాహుల్ సరైన వారని అందుకే ఆయన ప్రతిపక్షనేతగా కొనసాగాలని కోరారు. పార్లమెంటులోపటిష్టమైన ప్రతిపక్షంగా కొనసాగుతామన్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ రెండో అతిపెద్ద పార్టీగా అవతరించింది. గతంలో గెలిచిన 52 సీట్లకంటే ఈసారి 100 స్థానాలకు చేరింది. అందువల్లనే ప్రతిపక్ష హోదాతో కొనసాగుతుందని నేతలు సమావేశంలో రాహుల్‌కు వివరించారు.

# తొలగింపునకు ఆదేశాలు

>> డించింది. అంటే ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుంచే ఈ తొలగింపు ఆదేశాలు అమల్లోకి వచ్చినట్టు తెలిపింది. ఇదిలా ఉండగా బుధవారం సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు 20 మంది సలహాదారులు తమ పెదవులకు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. చేయని వారిగా తాజాగా ప్రభుత్వం తొలగించింది. మరోవైపు మంత్రుల పేషీల్లోని సిబ్బందిని జీఏడీ మాతృ శాఖల్లో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ఈ మేరకు జీఏడీ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఉత్తర్వులిచ్చారు. మంత్రుల పేషీల్లోని ఫైళ్లు, రికార్డులను, డాక్యుమెంట్లను సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు అందచేయాలని ఆదేశించారు.

# వైఎస్సార్సీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను చూస్తూ ఊరుకోం

## మాజీ మంత్రులు పేర్నినాని, కొడాలి నాని

**విజయవాడ, జూన్8, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పోలీసులు విధి నిర్వహణ బాధ్యతలను విస్మరించి వ్యవహరిస్తున్నారని వైకాంగ్రెస్‌పార్టీ నాయకులు, మాజీ మంత్రులు పేర్ని వెంకట్రామయ్య(నాని), కొడాలి వెంకటేశ్వర రావు(నాని) ఆరోపించారు. తమ ఇళ్ళలోకి దొమ్మిగా చొచ్చుకుని వస్తున్నారన్నారు. కార్లు, ఇళ్ళు ధ్వంసం చేస్తున్నారన్నారు. హత్యలు చేస్తామంటూ బెదిరిస్తున్నారన్నారు. శనివారం వారు మచిలీపట్టణంలో మీడియాతో మాట్లాడుతూ ఇంత అరాచకం జరుగుతున్నా పక్కనే ఉండి పోలీసులు చోద్యం చేస్తున్నారన్నారు.. చంద్రబాబు ఇంకా అధికారంలోకి అధికారికంగా రాకుండానే ఆయన ఆదేశాలతో తమ ఇళ్ళపై ఈ దాడులు జరుగుతున్నాయన్నారు. విజయవాడలో వల్లభనేని వంశీ ఇంటిపైన దాడి చేసారన్నారు. ఇంటికి, కారుకు డ్యామేజీ చేసారన్నారు. తూర్పు వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి ఇంటిపై దాడికి యత్నించారన్నారు. వీటిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదన్నారు. గత నాలుగు రోజులు నుంచి జిల్లాలో టీడీపీ దాడులకు పాల్పడతోందన్నారు. స్వయంగా ఈ దాడులు పోలీసుల సమక్షంలోనే టీడీపీ వాళ్ళు దాడులకు తెగబడుతున్నారు. వీటిని పోలీసులు ప్రత్యక్షంగా చూసినా స్పందన లేదన్నారు.

# ఎన్ కౌంటర్

>> యణ పూర్ దంతెవాడ కొండగావ్, ఉమ్మడి ఐటిబిటి కంపెనీ సీఆర్‌పిఎఫ్ బలగాలు సంయుక్తంగా పాల్గొన్నారని డిఐజి తెలిపారు. మృతిచెందిన వారిలో మాసియా మాండవి సుక్మా జిల్లా పిఎల్‌జిఏ 6 కంపెనీ సభ్యుడు, స్నైపర్ టీమ్ కమాండర్ ప్లాటున్ నెంబర్ 2 ఏ సభ్యుడిగా పనిచేస్తున్నాడని, ఇతనిపై ఎనిమిది లక్షల రివార్డు ఉందన్నారు. కోరం రమేష్ డిప్యూటీ కమాండర్ ఇతని పై ఎనిమిది లక్షల రివార్డు ఉందని, సన్నీ అలియాస్ సుందరి(8 లక్షల రివార్డు), పోయం సజంతి(8 లక్షల రివార్డు) జయలాల్‌పై ఐదు లక్షల రివార్డు, జనినిపై లక్ష రివార్డు ఉన్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

# వాసుదేవరెడ్డిపై సిఐడి కేసు

>> ఆ దోపిడీ, కుంభకోణానికి సంబంధించిన కీలక ఆధారాల్ని, పత్రాల్ని, హార్‌డిస్క్‌లను మాయం చేసేందుకు వాసుదేవరెడ్డి ప్రయత్నాలు చేసినట్లు సీఐడీ గుర్తించింది. గత ప్రభుత్వంలో కీలక నేతలు, లిక్కరు వ్యాపారంలో అరితెరిన వారితో కీలక సంబంధాలున్నాయన్నారు.

# దాయాది పోరుకు సిద్ధం



## నేడు చిరకాల ప్రత్యర్థుల ఢీ

### అమీతుమీ తేల్చుకోనున్న భారత్, పాక్

### నేటి హైవోల్టేజ్ మ్యాచ్‌కు వరుణుడు అడ్డంకి!

**న్యూఢిల్లీ:** ఐసిసి టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9తో హై వోల్టేజ్ క్రికెట్ మ్యాచ్‌రు రంగం సిద్ధమైంది. ప్రపంచ వ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్న దాయాది పోరు మరి కొద్ది గంటల్లో ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో భారత్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతుంటే, పాకిస్థాన్ ఒత్తిడిలో కనిపిస్తోంది. ఇండియా, పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్ అంటేనే అందరి కళ్లు దానిమీదే నిలుస్తాయి. న్యూయార్క్‌లోని నసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా ఆదివారం జరగనున్న ఈ మ్యాచ్‌లో భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ఉత్కంఠ భరింత పోరుకు రెండు టీమ్‌లు సంసిద్ధులయ్యాయి. ఈ మైదానంలో ఇప్పటికే ఐర్లాండ్‌తో టీమిండియా తమ ఫస్ట్ మ్యాచ్ ఆడి తొలి విజయాన్ని నమోదుచేసింది. ఇప్పుడు భారత్ తన రెండో మ్యాచ్‌ను పాకిస్థాన్‌తో తలపడనుంది. అయితే ఈ బ్లాక్ బస్టర్ క్లాష్‌కు ముందు నెట్ ప్రాక్టీస్‌లో కెప్టెన్ రోహిత్‌శర్మ బొటన వేలికి గాయమైంది. త్రోడౌన్ స్పెషలిస్ట్ నువాన్ వేసిన బంతి అనూహ్యంగా బౌన్స్ అయి రోహిత్ చేతి వేలికి తాకింది. వెంటనే వైద్య సిబ్బంది గ్రౌండ్‌లోకి పరిగెత్తుకుంటూ వచ్చి హిట్ మ్యాన్‌కు చికిత్స చేశారు. కానీ నొప్పి తగ్గు ముఖం పట్టకపోవడతో రోహిత్ ప్రాక్టీస్ మధ్యలోనే వెనుదిరిగాడు. ఈ పరిస్థితుల్లో పాక్‌తో మధ్య జరిగే మ్యాచ్‌పై రోహిత్ గాయం ఏ మేరకు ప్రభావితం చూపుతుందనేది సందిగ్ధమవుతోంది. ఈ వరల్డ్ కప్-2024 ఛాంపియన్‌పై కన్నేసిన టీమిండియా ఈ సారి ఎలాగైన సాధించి తీరానే పట్టుదలతో ఉంది. ఇందుకు టీమిండియా సారథి రోహిత్ శర్మ పగడ్బందీ ప్లాన్‌తో ముందుకు వెళుతున్నాడు.


ఇందుకు అనుగుణంగా టీమిండియా సారథి రోహిత్ శర్మ, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ 11 మంది ఆటగాళ్లను జాగ్రత్తగా ఎంపిక చేయడం జరిగింది. భారత్ ప్లేయింగ్ లెవన్ ఆల్ రౌండర్లతో నిండినట్లు జాగ్రత్తలు తీసుకున్నారు. కఠిన సమయాల్లో నూ బౌలింగ్, బ్యాటింగ్ చేయగల సామర్థ్యం ఈ ఆటగాళ్లకు ఉంది. బ్యాటింగ్ భారం మొత్తం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, సూర్యకుమార్ భుజాలపై ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక శివమ్ దూబే, హార్థిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ ఆల్ రౌండర్ల పాత్రలో విధ్వంశాలను సృష్టించి, ప్రత్యర్థులకు చెమటలు పట్టించే వ్యూహంతో ముందుకు వెళుతున్నారు. ఇక బౌలింగ్ విషయానికి వస్తే జస్ప్రిత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్ కీలకం కానున్నారు. మరోవైపు ఈ హై వోల్టేజ్ మ్యాచ్‌కు వరుణి అడ్డంకిపై క్రికెట్ అభిమానుల్లో ఒకింత ఆందోళన నెలకొంది. భారత కాలమాన ప్రకారం ఈ నెల 9వ తేదీ రాత్రి 8 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. అయితే వాతావరణశాఖ వెల్లడించిన తాజా హెచ్చరిక నేపథ్యంలో టాస్‌సమయంలో వర్షం పడే అవకాశం 40 నుండి 50 శాతం వరకూ ఉంటుంది. ఈ నేపథ్యంలో భారత్, పాక్ జట్ల మధ్య జరగనున్న మ్యాచ్‌పై సర్వత్రా అభిమానుల్లో టెన్షన్ ప్రారంభమైంది..



## శ్రీలంకపై బంగ్లా సూపర్ విక్టరీ

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టీ 20 వరల్డ్ కప్-2024లో జరిగిన ఉత్కంఠ పోరులో శ్రీలంకపై బంగ్లాదేశ్ సూపర్ విక్టరీ కొట్టింది. డల్లాస్‌లోని గ్రాండ్ ప్రైరీ స్టేడియంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో మొదట టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్ జట్టు బ్యాటింగ్ ప్రారంభించిన శ్రీలంకను 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 124 పరుగులకు కట్టడి చేసింది. శ్రీలంక బ్యాటర్లలో ఓపెనర్ నిషాంకా 28 బంతుల్లో 47 పరుగులు, 7 ఫోర్లు, 1 సిక్స్ కొట్టి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే ధనంజయ్ డి సిల్వా 26 బంతుల్లో 21 పరుగులు, 1 ఫోర్ చేయగా, అసలంక 21 బంతుల్లో 19 పరుగులు, ఒక సిక్స్‌తో రాణించారు. లంక జట్టులోని కుశాల్ మెన్‌డిస్ 8 బంతుల్లోన 10 పరుగులు, కామిండ్ మెన్‌డిస్ 5 బంతుల్లో 4 పరుగులు, దసున్ షహనక 7 బంతుల్లో 3 పరుగులు చేసి విఫలమయ్యారు. బంగ్లాదేశ్ బౌలర్లలో రిషద్ హుస్సేన్, ముస్తఫజుర్ రెహ్మాన్ తలా మూడు వికెట్లు పడగొట్టగా, టాస్కిన్ అహ్మద్, టాంజిమ్ హసన్ షకీబ్ ఒక్కో వికెట్ సాధించారు. అనంతరం 125 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ అతి కష్టం మీద 19 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి శ్రీలంకపై విజయం సాధించింది. ఇంకా 6 బంతులు మిగిలి ఉండగానే టార్గెట్‌ను అందుకుంది.

బంగ్లాదేశ్ బ్యాటర్లలో ఛేజింగ్ తౌహిద్ హృదయ్ 20 బంతుల్లో 40 పరుగులు, ఒక ఫోరు, నాలుగు సిక్సర్లతో జట్టులో అత్యధిక రన్స్ సాధించిన ప్లేయర్‌గా నిలిచాడు. అలాగే లింటన్ దాస్ 38 బంతుల్లో 36 పరుగులు, 2 ఫోర్లు, 1 సిక్స్ కొట్టగా, ఈ ఇద్దరూ 4 వికెట్లకు 63 పరుగులు జోడించారు. అతనికి తోడుగా మహ్మదుల్లా 13 బంతుల్లో 16 పరుగులు చేసి నాటౌట్ నిలిచి జట్టును విజయ తీరాలకు నడిపించాడు. లంక బౌలర్లలో తుషారా 4 వికెట్లు తీసుకున్నాడు. కాగా ఇది శ్రీలంకకు రెండో ఓటమి. బాంగ్లాదేశ్ రెండేసి పాయింట్లు కలిగి ఉండగా, నేపాల్, శ్రీలంక జట్టు మాత్రం ఇంకా ఖాతా తెరవ లేదు.



## వరల్డ్ కప్ రైఫిల్ టోర్నీలో భారత్‌కు రెండు పతకాలు

**న్యూఢిల్లీ:** వరల్డ్ కప్ రైఫిల్, పిస్టల్ టోర్నీలో భారత్ రెండు పతకాలను సాధించింది. అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) అధ్వర్యంలో జర్మనీ వేదికగా ముగిసిన వరల్డ్ కప్ రైఫిల్, పిస్టల్ టోర్నీలో మహిళల 50 మీటర్ల విభాగంలో కాంస్యం లభించింది. ఈ 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ (3పీ)లో భారత్ షూటర్ సిఫ్ట్‌కౌర్ సమ్రా కాంస్యం సాధించింది. ఇదే టోర్నీలో భాగంగా పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో భారత్ షూటర్ సరబ్‌జ్యోత్ సింగ్ స్వర్ణాన్ని దక్కించుకున్నాడు.

## టి20లో అఫ్ఘాన్ సంచలన విజయం



### 75 పరుగులకే కుప్పకూలిన కివీస్

**న్యూఢిల్లీ:** టీ 20 ప్రపంచకప్ టోర్నీలో న్యూజిలాండ్‌కు పసికూన అఫ్ఘాన్ బిగ్ షాక్ ఇచ్చింది. బ్యాలింగ్, బౌలింగ్ అన్ని విభాగాల్లోనూ విఫలమైన న్యూజిలాండ్ అఫ్ఘాన్ ముందు తలవంచింది. అఫ్ఘాన్ ఆల్ రౌండ్ షోతో ఆకట్టు కుంది. గ్రూప్ సిలో భాగంగా గయానలోని ప్రొవిడెన్స్ స్టేడియంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను 84 పరుగుల తేడాతో ఓడించి అఫ్ఘాన్ సంచలన విజయం నమోదు చేసింది. టీ 20 వరల్డ్ కప్‌లో న్యూజిలాండ్‌ను ఓడించడం ఇదే మొదటిసారి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్ఘాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. రహ్మానుల్లా గుర్బాజ్, ఇబ్రహీంలు తొలి వికెట్‌కు 103 రన్స్ జోడించారు. గుర్బాజ్ కేవలం 56 బంతుల్లో అద్భుతమైన 80 పరుగులు చేశాడు. హాఫ్ సెంచరీతో చెలరేగి, 5 ఫోర్లు, 5సిక్స్‌లు కొట్టాడు. అలాగే ఇబ్రహీం జద్రాన్ 41బంతుల్లో 44 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో జట్టు స్కోరును పెంచాడు. ఈ ఇద్దరూ ఔటైన తర్వాత అఫ్ఘాన్ బ్యాటర్లు పెద్దగా రాణించ లేకపోయారు. అజ్మతుల్లా ఒమర్జాయ్ 13 బంతుల్లో 22 పరుగులు, 1 ఫోర్, 2 సిక్స్‌లతో ఆడగా, రషీద్ ఖాన్, నజీబుల్లా జద్రాన్‌లు ఒక్కో పరుగుతో నాటౌట్‌గా మిగిలడంతో జట్టు 159 పరుగులు చేసింది. అనంతరం 160 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ బరిలోకి దిగిన న్యూజిలాండ్ అనూహ్య రీతిలో చేతులెత్తేసింది. న్యూజిలాండ్ బ్యాటర్లకు ఆఫ్ఘాన్ బౌలర్లు చుక్కలు చూపించారు. అఫ్ఘాన్ బౌలర్ల ధాటికి న్యూజిల్యాండ్ స్వల్ప పరుగులకే కుప్పకూలింది. క్రమ క్రమంగా వికెట్లను కోల్పోవడంతో 15.2 ఓవర్లలో కేవలం 75 పరుగులకే పరిమితం కావాల్సి వచ్చింది. న్యూజిలాండ్‌లో గ్లెన్ ఫిలిప్స్ 18 పరుగులు, మాట్ హెన్రీ 12 మాత్రమే రెండంకెల స్కోరును అధిగమించారు. ఇక ఆఫ్ఘనిస్తాన్ పేసర్ ఫజల్హక్ ఫారూఖీ, కెప్టెన్ రషీద్ ఖాన్ తలా 4 వికెట్లు పడగొట్టి బ్లాక్ క్యాప్స్ పతనాన్ని శాసించారు.

## ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో అల్కరాజ్



**న్యూఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లోకి చేరిన స్పెయిన్ స్టార్ ప్లేయర్ కార్లొస్ అల్కరాజ్ టైటిల్ సాధించే దిశగా దూసుకుపోతున్నాడు. పారిస్‌లో జరిగిన మెన్స్ సింగిల్స సెమీస్‌లో మూడో సీడ్ అల్కరాజ్ 2-6, 6-3, 3-6, 6-4, 6-3తో రెండో సీడ్ ఇటలీకి చెందిన జానిక్ సినర్‌పై గెలిచి ఫైనల్స్ లోకి అడుగు పెట్టాడు. దీంతో మూడు కోర్టుల్లో (క్లే, హార్డ్, గ్రాస్) ఫైనల్లోకి ప్రవేశించిన అతి పిన్న వయస్కుడిగా (21 ఏళ్ల 1 నెల) రికార్డుక్కెడు. ఆండ్రీ అగస్సీ (22 ఏళ్ల 6 నెలలు), జిమ్ కొరియర్ (22 ఏళ్ల 10 నెలలు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇక సినర్‌తో 3 గంటల 9 నిముషాల పాటు జరిగిన మ్యాచ్‌లో అల్కరాజ్ రెండు సార్లు మ్యాచ్ పాయింట్లు చేజార్చుకున్నాడు. కానీ మూడో అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ విజయానిన సొంతం చేసుకున్నాడు. మూడో సెట్‌లో సినర్ కాలి పిక్క కండరాలు పట్టేయడం కూడా అల్కరాజ్‌కు కలిసొచ్చింది. నాలుగో సెట్‌లో లాంగ్ ర్యాలీలు ఆడిన స్పెయిన్ ప్లేయర్ బేస్ లైన్ షాట్స్‌తో చెలరేగాడు. దీంతో సినర్ అనుకున్న స్థాయిలో రిటర్న్స్ చేయలేకపోయాడు. మ్యాచ్ మొత్తంలో అల్కరాజ్ 8 ఎస్‌లు, 7 డబుల్ ఫాల్ట్స్ చేయగా, సినర్ ఖాతాలో కూడా సేమ్ ఉన్నాయి. తన సర్వీస్‌లో ఎక్కువ పాయింట్లు సాధించిన అల్కరాజ్ 14 బ్రేక్ పాయింట్లలో ఆరింటిని మాత్రమే కాచుకున్నాడు.

# వాణిజ్యం

## రూ.30 లక్షల కోట్లు లాస్.. సెబీపై సుప్రీంలో పిటిషన్

**ముంబై, జూన్ 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఎన్నికల వేళ వివాదాస్పదంగా మారుతున్నాయి. మార్కెట్లలో పెద్ద స్కామ్ జరిగిందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపిస్తుండగా, ప్రస్తుతం మ్యాటర్ ఏకంగా దేశంలోని అత్యున్నత ధర్మాసనానికి చేరుకుంది. వివరాల్లోకి వెళితే, లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ రోజు స్టాక్ మార్కెట్ భారీగా పతనమై ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.30 లక్షల కోట్లు ఆవిరైంది. దీనికి సంబంధించి ప్రభుత్వం, స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థసెబి నుంచి నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టులో తాజా పిటిషన్ దాఖలైంది. స్టాక్ మార్కెట్ పతనంపై నివేదిక సమర్పించాల్సిందిగా ప్రభుత్వం, సెబీని ఆదేశించాలని ఈ పిటిషన్ సుప్రీం కోర్టుకు చేరడం పెద్ద చర్చకు దారి తీసింది. ఈ మేరకు న్యాయవాది విశాల్ తివారీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విశాల్ తివారీ మాట్లాడుతూ, లోక్‌సభ ఎన్నికల ఫలితాల రోజున మార్కెట్ భారీ పతనాన్ని చవిచూసింది. మీడియా నివేదికల ప్రకారం పెట్టుబడిదారులు భారీ నష్టాన్ని చవిచూశారని అన్నారు.



ఈ సందర్భంగా ఆయన నియంత్రణ వ్యవస్థపై ప్రశ్నలు సంధించారు. ఎగ్జిట్ పోల్స్ తర్వాత మార్కెట్ ఒక్కసారిగా పైకి ఎగబాకిందని, అయితే ఫలితాలు రాగానే మార్కెట్ కుప్పకూలిందని అన్నారు. వాస్తవానికి జూన్ 4న లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కాగానే, ఎగ్జిట్ పోల్స్‌లో చెప్పినట్లు అధికార పార్టీ బిజెపికి సొంతంగా మెజారిటీ రాదనే ట్రెండ్ స్పష్టంగా కనిపించింది. దీంతో ఫలితాల రోజున బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 6300 పాయింట్లు, నిఫ్టీ 2000పాయింట్లు పడిపోయాయి. ఆ రోజు ఇన్వెస్టర్లు రూ.30 లక్షల కోట్లు నష్టపోవడం చరిత్ర సృష్టించింది. కానీ కనిష్టస్థాయిల నుంచి కోలుకున్న తర్వాత సెన్సెక్స్ సూచి 4389 పాయింట్లు, నిఫ్టీ సూచి 1379 పాయింట్లు నష్టపోవడంతో ఒక్క సెషన్‌లో ఇన్వెస్టర్లు రూ.30 లక్షల కోట్ల నష్టాన్ని చవిచూశాయి. అయితే మార్కెట్‌లో భారీ పతనం తర్వాత పెద్ద స్కామ్ జరిగిందంటూ రాజకీయ ఆరోపణలు మొదలయ్యాయి.


## ఇక నిశ్చింతగా ఎలక్ట్రిక్ వాహనాలు కొనేయొచ్చు!

**న్యూఢిల్లీ, జూన్ 8:** భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్నప్పటికీ, మౌలిక సదుపాయాలైన ఛార్జింగ్ స్టేషన్స్ మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ కారణంగా కొంత మంది ఇప్పటికీ కూడా ఎలక్ట్రిక్ వెహికల్స్ కొనుగోలు చేయడానికి కొంత వెనుకడుగు వేస్తున్నాయి. ఈతరుణంలో ఎంజి మోటార్ ఇండియా హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌తో చేతులు కలిపింది. ఈవీ ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేయడానికి ఎంజీ మోటార్ హెచ్‌పిసిఎల్‌తో భాగస్వామ్యాన్ని ఏర్పరచుకున్నట్లు తెలుస్తోంది. రెండు కంపెనీలు హైవేలపై, ప్రధాన నగరాల్లోని ఎంపిక చేసిన ప్రదేశాలలో 50 కెడబ్ల్యూ, 60 కెడబ్ల్యూ డిసి ఫాస్ట్ ఛార్జర్లను ఇన్‌స్టాల్ చేయనున్నారు. ఫలితంగా ఇకపై ఎలక్ట్రిక్ వాహనం కొనాలనుకునేవారు నిశ్చితంగా కొనేయొచ్చు. 'భారత దేశంలో హెచ్‌పిసిఎల్ భారీగా విస్తరిస్తోంది. ఈ సంస్థతో భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకోవడంతో ఛార్జింగ్ స్టేషన్లు గణనీయంగా పెరుగుతాయి. బ్యాటరీ రీసైక్లింగ్ అండ్ బ్యాటరీల పునర్వినియోగం వంటి అంశాలపై కొత్తగా సమర్థమైన చర్యలు తీసుకోవచ్చు' అని ఎంజి మోటార్స్ ఇండియా చీఫ్ గ్రోత్ ఆఫీసర్ గౌరవ్ గుప్తా తెలిపారు. ఇప్పటికే ఎంజీ మోటార్ కంపెనీ టాటా పవర్ డెల్టా ఎలక్ట్రానిక్స్, ఫోర్టమ్ వంటి సంస్థల భాగస్వా మ్యంతో భారతదేశం అంతటా 15వేల పబ్లిక్, ప్రైవేట్, ఛార్జర్‌లను ఇన్‌స్టాల్ చేసింది. పబ్లిక్ ఈవీ ఛార్జర్‌ల ఇన్‌స్టాలేషన్ కోసం ఈ కార్ల తయారీ సంస్థ భారత్ పెట్రోలియం, జియో-బీపీతో భాగస్వామ్యాన్ని కూడా ప్రకటించింది. హెచ్‌పిసిఎల్ కంపెనీ అనేక కంపెనీలతో భాగస్వామ్యాన్ని కలిగి ఉంది. ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారులు, ఛార్జింగ్ సర్వీస్ ప్రొవైడర్లు దేశవ్యాప్తంగా పెట్రోల్ స్టేషన్లలో ఈవీ ఛార్జీల నెట్‌వర్క్‌ను విస్తరించాయి. హెచ్‌పిసిఎల్ దేశవ్యాప్తంగా 3600కంటే ఎక్కువ ఛార్జింగ్ స్టేషన్స్ కలిగి ఉంది. ఈ సంఖ్యను 2024 చివరినాటికి 5వేలకు పెంచాలని సంస్థ యోచిస్తున్నట్లు తెలిసింది.



## అదానీ నుంచి క్రెడిట్ కార్డు..

**ముంబై, జూన్ 8:** ప్రస్తుతం క్రెడిట్ కార్డు అనేది ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంది. సామాన్య, మధ్య తరగతి ప్రజలు కూడా వీటిని వినియోగిస్తున్నారు. వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తమ ఖాతాదారులకు వీటిని అందచేస్తున్నాయి. దాదాపు అన్ని ప్రముఖ బ్యాంకులు ఈ సేవలను అందచేస్తున్నాయి. ఇప్పుడు అదానీ గ్రూప్ కొత్తగా ఈ రంగంలోకి అడుగుపెట్టింది. ఐసిఐసిఐ బ్యాంకుతో కలిసి కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డును అందుబాటులోకి తీసుకువచ్చింది. అదానీ గ్రూప్ తీసుకువచ్చిన క్రెడిట్ కార్డుతో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. కార్డు హోల్డర్ల జీవనశైలిని మెరుగుపర్చడంతో పాటు వారి ప్రయాణ అనుభవాన్ని మరింత పెంచడం దీని ఉద్దేశం. కార్డు ప్రత్యేకతలు, ఖాతాదారులకు కలిగే ప్రయోజనాలు తెలుసుకుందాం. అదానీ గ్రూప్‌కు చెందిన డిజిటల్ ప్లాట్ ఫాంను అదానీ వన్ అంటారు. ఇది ఐసిఐసిఐ బ్యాంకుతో కలిసి కో-బ్రాండెడ్ క్రెడిట్‌కార్డులను పరిచయం చేసింది. దీని ద్వారా ముఖ్యంగా ఎయిర్‌పోర్ట్ లింక్డ్ ప్రయోజనాలు అందచేస్తుంది. ఇందుకోసం వీసాతో కలిసి ఈ రెండు సంస్థలూ పనిచేశాయి. క్రెడిట్ కార్డు రెండురకాలుగా అందుబాటులో ఉంది. అదానీవన్ ఐసిఐసిఐ బ్యాంకు సిగ్నేచర్ క్రెడిట్ కార్డు, అదానీవన్ ఐసిఐసిఐ బ్యాంకు ప్లాటినం క్రెడిట్ కార్డులుగా వీటిని పిలుస్తారు. ఈ రెండూ అనేక రివార్డులు, ప్రయోజనాలనుఅందచేస్తాయి. అదానీ వన్ తెలిపిన వివరాల ప్రకారం, విమానాశ్రయం, ప్రయాణంలో అనేక ప్రయోజనాలను ఈ కార్డులు అందచేస్తాయి. విమానాలు, హోటళ్లు, రైళ్లు, బస్సులు, టాక్సీలను బుక్ చేసుకోవడానికి అనుమతించే అదానీ వన్ యాప్‌తో సహా అదానీ గ్రూప్‌లోని కొనుగోళ్లపై ఏడు శాతం వరకు రివార్డు పాయింట్లు లభిస్తాయి. అదానీ సంస్థ నిర్వహణలోని విమానాశ్రయాలు, సిఎన్‌జి పంపులు, విద్యుత్ బిల్లులు, ట్రైన్‌మ్యాన్, ఆన్‌లైన్ రైటుల టిక్కెట్లపై బెనిఫిట్లు పొందవచ్చు. ఈ కార్డులతో ఇంకా అనేక ప్రోత్సాహకాలు అందచేస్తారు. ఉచితవిమాన టిక్కెట్లు, విఐపి లాంజ్ యాక్సిస్, ప్రణామ్ మీట్ అండ్ గ్రీట్ సర్వీస్ పోర్టర్, వాలెట్, ప్రీమియం కార్ పార్కింగ్ తదితర స్వాగత బోనస్ కూడా అందుతాయి. డ్యూటీ ఫ్రీ స్టోర్‌లలో షాపింగ్ చేయడం, విమానాశ్రయాలలో ఆహారం,పానీయాల కొనుగోళ్లపై తగ్గింపులు, ఉచిత సినిమా టిక్కెట్లు, కిరాణా, యుటిలిటీలు, విదేశీ కొనుగోళ్లపై అదానీ రివార్డ్ పాయింట్లను కార్డుదారులు అందుకుంటారు.




## స్వల్పంగా తగ్గిన పసిడి ధరలు

**ముంబై, జూన్ 8:** పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్. దాదాపు మూడునెలలుగా భారీగా పెరుగుదలను కలిగి ఉన్న గోల్డ్ అండ్ సిల్వర్ రేట్లు ప్రస్తుతం కాస్త ఉపశమనం కలిగించాయి. 22క్యారెట్ల బంగారంధర క్రితం ముగింపుతో పోలిస్తే 100 గ్రాములకు రూ.19వేలు తగ్గాయి. ఇదే క్రమంలో దేశంలోని వివిధ నగరాల్లో శనివారం రిటైల్ విక్రయధరలను పరిశీలిస్తే గ్రాముకు చెన్నైలో రూ.6,650, ముంబైలోరూ.6,570, ఢిల్లీలో రూ.6,585, కోల్‌కతాలో రూ.6,570, బెంగళూరులో రూ.6,570, కేరళలో రూ.6,570, వడోదరలో రూ.6,575, జైపూర్‌లో రూ.6,585, నాసిక్‌లో రూ.6,573, మంగళూరులో రూ.6,570, అయోధ్యలో రూ.6,585, బళ్లారిలో రూ.6,570, గురుగావ్‌లో రూ.6,585గా నమోదయ్యాయి. 24 క్యారెట్ల బంగారం ధర 100 గ్రాములకు రూ.20,800 తగ్గింది. దీంతో చెన్నైలో రూ.7,255, ముంబైలో రూ.7,167, ఢిల్లీలో రూ.7,182, కోల్‌కతాలో రూ.7,167, బెంగళూరులో రూ.7,167, కేరళలో రూ.7,167, వడోదరలో రూ.7,172, జైపూర్‌లో రూ.7,182, నాసిక్‌లో రూ.7,170, మంగళూరులో రూ.7,167, అయోధ్యలో రూ.7,182, బళ్లారిలో రూ.7,167, గురుగావ్‌లో రూ.7,182 వద్ద ఉన్నాయి. ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.6,570గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.7,167 వద్ద కొనసాగిది. అలాగే వెండి ధరలను పరిశీలిస్తే, కేజీకి శనివారం రూ.4,500 పెరిగి రూ.96వేల వద్ద కొనసాగుతోంది.



## గ్లాండ్ ఫార్మాకు కొత్త ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్

**ముంబై, జూన్ 8:** గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అండ్ సిఇఒగా 'శ్రీనివాస్ సాదు'ను నియమించినట్లు ప్రకటించింది. ఈ నెల 10 నుంచి కొత్త బాధ్యతలు స్వీకరించనున్నారు. లాంగ్ ఐలాండ్ యూనివర్సిటీ, న్యూయార్క్ నుంచి ఇండస్ట్రియల్ ఫార్మసీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన సాదు, యూనివర్శిటీ ఆఫ్ మేరీల్యాండ్, బాల్టిమోర్ నుంచి ఎంబిఎ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ అండ్ ఫైనాన్స్ అండ్ మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికేషన్ వంటి చదువులు చదువుకున్నారు. వ్యాపార అభివృద్ధి, తయారీ కార్యకలాపాలు, సరఫరా గొలుసు నిర్వహణ, వ్యూహాత్మక ప్రణాళి కలలో సాదుకు 23 సంవత్సరాల అనుభవం ఉంది. ఈయన గత 22 సంవత్సరాలుగా గ్లాండ్ ఫార్మా లిమిటెడ్‌లో అనుబంధం కలిగి ఉన్నారు. 2000వ సంవత్సరంలో జనరల్ మేనేజర్‌గా, 2002వ సంవత్సరంలో సీనియర్ జనరల్ మేనేజర్‌గా, 2003లో వైస్ ప్రెసిడెంట్‌గా, 2005 సంవత్సరంలో డైరెక్టర్‌గా, 2011లో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించారు. కాగా ఇప్పుడు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అండ్ సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు.



## విదేశీ కరెన్సీ ఖజానా ఫుల్

**ముంబై, జూన్ 8:** దేశంలోని విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. మానిటరీ పాలసీ కమిటీ సమావేశ ఫలితాలను ప్రకటిస్తూ ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఈ విషయాన్ని తెలిపారు. భారత విదేశీ మారక ద్రవ్యనిల్వలు తొలిసారిగా 650 బిలియన్ డాలర్లు దాటి 651.5 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని శక్తికాంత దాస్ తెలిపారు. మే 31, 2024తో ముగిసిన వారానికి భారతదేశ విదేశీ మారక నిల్వలు 651.5 బిలియన్ డాలర్ల చారిత్రక గరిష్టస్థాయికి చేరుకున్నాయని వివరించారు. అయితే దీనికి ముందు మే 24, 2024తో ముగిసిన వారంలో విదేశీ మారక నిల్వలు 646.67 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ వారం విదేశీ మారకద్రవ్య నిల్వలు 4.83 బిలియన్ డాలర్లు పెరిగాయి. దేశీయ కరెన్సీని నియంత్రించడానికి లేదా డాలర్‌తో కరెన్సీ పత నాన్ని ఆపడానికి ఆర్‌బిఐ జోక్యం చేసుకున్నప్పుడల్లా, విదేశీమారక నిల్వలలో మార్పు కనిపిస్తుంది. మే 17, 2024 తో ముగిసిన వారంలో విదేశీ మారక నిల్వలు 4.549 బిలియన్ డాలర్లు పెరిగి 648.70 బిలియన్ డాలర్ల చరిత్రాత్మక గరిష్టస్థాయికి చేరుకున్నాయి. ఆర్‌బిఐ వద్ద బంగారం నిల్వలు కూడా భారీగా పెరిగినట్లు తెలుస్తోంది. సెంట్రల్ బ్యాంకు గోల్డ్ రిజర్వ్ 1.24 బిలియన్ డాలర్లు పెరిగి 57.19 బిలియన్‌లకు చేరుకుంది. ఎస్‌టిఆర్ 113మిలియన్ డాలర్లు పెరిగి 18.16 బిలియన్ డాలర్లు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14